VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

పేజీలు 7 వయాపైనలు రిజిస్టర్డు నెం A 203

700921

విశాలాంధ్ర

సంపుటి 11] విజయవాడ * 6 సెప్టెంబరు 1961 బుధవారం * [సంచిక 253

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

మీకిష్టమైన నూనెలోనాన వేసి పెట్టుడు
కాస్తూరి-కుసుమం
కేశములను పెరిగించును అకాలనెరసును మాన్పును.
చరుమ ఉపద్రవములకు సౌంటలక్స్ మలాము చరుమ అపాయములకు
"కోంద" శ్రేష్ఠమైన కుదువస్తువులు సువాసనలు కిపువదప్ప పొట్లములు
సంజరగూడు వంద్య ఫౌడీ & అపూర్వ ఔషధములు
సోలేపజంట్లు: యునైటెడ్ కెరసరకు, మదరాసు. [హైదరాబాదు-బెజవాడ]
మా స్టాకిస్టులుగా వుండుటకు మీ కిష్టమేనా.

శాంతిరక్షణకై కృశ్చేవ్, కెన్నెడీలకు అగ్రనాయకులద్వారా విజ్ఞప్తి

స్వయంగా అందజేయడానికి తటస్థదేశ శిఖరాగ్రసమావేశ నిర్ణయం

పంజాబులో కమ్యూనిస్టులచే 144 సెక్షన్ ధిక్కరణ

జలంధర్, పాటియాలా పట్టణాల్లో మొత్తం 11 మంది పార్టీ కార్యకర్తల ప్రదర్శనలు: అరెస్టు

జలంధర్, సెప్టెంబరు 4

ప్రభుత్వం జారీచేసిన 144 సెక్షన్‌ను ధిక్కరిస్తూ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు నేడు జలంధర్‌లోను, పాటియాలాలోను ప్రదర్శనలు జరిపారు. ఈ ప్రదర్శకులను పోలీసులు వెంటనే అరెస్టుచేశారు.

ప్రభుత్వం పౌరహక్కులపై ఆంక్షలు విధిస్తూ జారీచేసిన ఉత్తర్వులను ధిక్కరించాలని కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించినదని పార్టీ ప్రతినిధి నేడు పి. టి. ఐ విలేకరితో చెప్పారు.

"పౌర హక్కులను పునరుద్ధరించాలి," "హిందూ సిక్కు ఐక్యత జిందాబాద్," "144 సెక్షన్‌ను ఉపసంహరించాలి" అనే నినాదాలతో 8 గురు కమ్యూనిస్టులు నేడు ప్రదర్శనలు జరిపారు. వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేశారు.

పంజాబును భాషా రాష్ట్రంగా విభజించాలని నినాదాలిస్తూ ఎర్రజెండాలతో పాటియాలాలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు 144 సెక్షన్‌ను ధిక్క-

(మిగతా 6 వ పేజీ 8 కాలంలో)

డా॥ ఆవో హత్యపై దర్యాప్తు

షిల్లాంగ్, సెప్టెంబరు 4

నాగాభూమి తాత్కాలిక పాలన సభ అధ్యక్షుడు డా॥ ఇంకోంగ్లిబా ఆవో హత్యకు దారితీసిన పరిస్థితులపై భారత ప్రభుత్వం దర్యాప్తు జరిపించవచ్చునని నాగ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు.

డా॥ ఆవో స్వస్థలమైన మోకోక్చుంగ్‌కు నాగభూమి కమీషనర్ గతవారం వెళ్ళివచ్చారు. ఆయన త్వరలో తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తారు.

డా॥ ఆవో హత్యానంతరం భద్రతా చర్యలు కట్టిపరచబడ్డాయని నాగ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

నాగభూమి తాత్కాలిక పాలనసభ సెప్టెంబరు 20 న కోహిమాలో సమావేశమై కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకొంటుంది.

లఘుపరిశ్రమలకు ఇతోధిక సహాయం చేయడానికై భారతస్టేట్ బ్యాంకు ఏర్పాట్లు చేస్తున్నదని శ్రీ మొరార్జీ అన్నారు.

* * *

నెహ్రూ, నుక్రుమాలు మాస్కోకి; సోకర్నో, కైటాలు అమెరికాకు వెళ్ళడానికి ఏర్పాటు

బెల్గ్రేడ్, సెప్టెంబరు 5

శాంతిని కాపాడడం గురించి సంప్రతింపులను జరిపేందుకై అత్యవసరంగా సమావేశం కావాలని కృశ్చేవ్, కెన్నెడీలకు విజ్ఞప్తి చేయడానికి, తటస్థదేశాల శిఖరాగ్ర సమావేశం నిర్ణయించిందని సమావేశ అధికారి ఒకరు ఈ విషయాన్ని తెలియజేశారు.

కెన్నెడీ, కృశ్చేవ్‌లకు విజ్ఞప్తి పాఠాన్ని తెత్తు ఇండొనీషియా అధ్యక్షుడు సోకర్నో, మాలి అధ్యక్షుడు మోదిబో కైటాలు వాషింగ్టన్‌కి, భారత ప్రధాని నెహ్రూ, ఘానా అధ్యక్షుడు నక్రుమాలు మాస్కోకు తీసుకువెళ్ళాలని నిర్ణయమయిందన్నారు.

నెహ్రూ మాస్కోకి సోవియట్ ప్రభుత్వ ఆహ్వానంపై వెళ్తున్నారు. నక్రుమా వేరుగా మాస్కోకి వెళ్తారు.

బెల్గ్రేడ్‌లోని సోవియట్, అమెరికా రాయబారులకుకూడా ఈ విజ్ఞప్తి ప్రతులను అందజేస్తారు.

జనాంతిక చర్చలు ముగింపు

తటస్థ రాజ్యాల సమావేశంలో తొలి జనాంతిక చర్చలు భారత కాలమానం ప్రకారం ఈవేళ అర్ధరాత్రి ఒంటిగంటకు పూర్తయాయి. ఆ తరువాత ప్రతినిధివర్గ ఉపనాయకులు చర్చలు కొనసాగించారు. ప్రతినిధివర్గ నాయకులు మధ్యాహ్న భోజనానంతరం తిరిగి చర్చలు జరుపుతారని అనుకొంటున్నారు.

బహిరంగ సమావేశం రేపు జరుగు

(మిగతా 6 వ పేజీ 7 వ కాలంలో)

తూర్పు బెర్లిన్ పోలీసులపై ప. బెర్లిన్‌లోని అమెరికన్లచే బాష్పవాయు ప్రయోగం

పశ్చిమబెర్లిన్, సెప్టెంబరు 5

పడమటి బెర్లిన్‌లోని అమెరికాసైనికులు ఈవేళ తూర్పు బెర్లిన్‌లోని పోలీసుదళంపై బాష్పవాయు ప్రయోగం చేశారని పడమటిబెర్లిన్ పోలీసులు తెలిపారు

సరిహద్దువద్దనున్న ఇద్దరు అమెరికా పోలీసులు నీటిగొట్టాలద్వారా నీరు కావలా పై నిలుల పై తూర్పు బెర్లిన్ చిమ్మారనీ, దానికి జవాబుగా ఆ ఇద్దరు అమెరికన్లు, తూర్పుబెర్లిన్ పోలీసులపై కొన్ని బాష్పవాయువు బాంబులను విసిరారని వీరు తెలిపారు.

తూర్పు బెర్లిన్‌వారు నీరు చిమ్మడానికి తగిన కారణం ఏదీ కనబడలేదని వీరు అన్నారు.

మరొక సోవియట్ అణుబాంబు పరీక్ష

వాషింగ్టన్, సెప్టెంబరు 4

సోవియట్ యూనియన్ ఈవేళ తెల్లవారుజామున ఆకాశంలో మరొక అణుబాంబు పరీక్ష జరిపిందని అమెరికా ప్రభుత్వ అణుశక్తికమిషన్ ప్రకటించింది

ఇది చిన్నరకం అణుబాంబు అని కమిషన్ అధ్యక్షుడు తెలిపారు.

అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించేందుకు నిర్ణయించుకున్న తర్వాత ఇది సోవియట్ జరిపిన రెండో పరీక్ష. శుక్రవారంనాటి తొలిపరీక్ష జరిగిన మండలంలోనే నేటి పరీక్షకూడా జరిగిందని అమెరికా అధికారి తెలిపారు.

"బలాబలాల స్థితి మారింది"

బెల్గ్రేడ్, సెప్టెంబరు 4

"ప్రపంచంలో బలాబలాల పరిస్థితి మారింది" అని యుగోస్లావియా రాజ

(మిగతా 2వ పేజీ 7 వ కాలంలో)

బొంబాయికార్పొరేషన్ సంప్రదాయాలు కాంగ్రెస్‌చే భగ్నం

బొంబాయి, సెప్టెంబరు 5

బొంబాయి పోర్టు ట్రస్టుకు కార్పొరేషన్ నుండి ఇద్దరు ప్రతినిధులను ఎన్నుకొనే విషయంలో పాలకపార్టీ అయిన కాంగ్రెస్ సంప్రదాయాన్ని భగ్నం చేసినందున ఏర్పడిన పరిస్థితికి ఆందోళన వెలిబుచ్చుతూ నేటి సమావేశంలో సంయుక్త మహారాష్ట్ర సమితివారు తీర్మానాన్ని ప్రతిపాదించారు. తీర్మానం సక్రమమైనది కాదంటూ మేయర్ శ్రీ చోక్సీకర్ త్రోసిపుచ్చారు.

సంప్రదాయంప్రకారం బొంబాయి కార్పొరేషన్‌తరఫున ఇద్దరు ప్రతినిధులను, పాలకపార్టీనుండి ఒకరిని, ప్రధాన ప్రతిపక్షంనుండి ఒకరిని పోర్టు ట్రస్టుకు ఎన్నుకొనవలసివున్నది. కానీ కాంగ్రెసుపార్టీ సంఖ్యాబలంతో ప్రధాన ప్రతిపక్షమైన సంయుక్త మహారాష్ట్ర సమితి ప్రతినిధిని కాక ప్రజాసోషలిస్టుపార్టీ ప్రతినిధి ఎన్నుకొబడేటట్లు చేసింది. కార్పొరేషన్‌లో సమితికి 84 సీట్లు పి. యస్. పి.కి 14 సీట్లు ఉన్నాయి.

హాస్య వీర శృంగార రసతరంగిణిలో
ఓలలాడించి మళ్లీమళ్లీ చూడాలనిపించే
మహోజ్వల చిత్రం!
2 వ నెల
విజయా వారి
జగదేకవీరుని కథ
డైరెక్షన్.... కె.వి.రెడ్డి, B.Sc(HONS)

TABAKA;

ప్లవనామ సంవత్సర
శ్రావణ బ॥ ద్వాదశి రాత్రి 12-38
పుష్యమి రాత్రి 4-49

విశాలాంధ్ర

బుధవారం 6-9-1961

మరో వాగ్దానం

బంజరు భూముల పంపకం యీ సంవత్సరాంతంలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి మరొక వాగ్దానం చేశారు ముఖ్యమంత్రి అయిన తర్వాత శ్రీ సంజీవయ్య మొదట చేసిన వాగ్దానం గడువు గత ఉగాదితో గతించింది ఇప్పుడీ వాగ్దానం ఏమవనున్నదో చూడాలి

అసలు యీ బంజరు పంపక వైఖరిలో మార్పురానిదే వాగ్దానాల వల్ల కలిగే ప్రయోజనం లేదు ఆ విధంగా వైఖరి మారినట్లు ముఖ్యమంత్రి పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పినదాన్నిబట్టి ఆశ జనించడం లేదు.

బంజరు పంపకం పూర్తి చేస్తామని చెప్పడమేగాని ఆ పంపకానికి ఆటంకంగా వున్న అనేక ఉత్తరువులనుఉపసంహరించుకుంటామన్న ముక్క ముఖ్యమంత్రి నోటినుండి వెలువడటం లేదు మంత్రివర్గం లక్షలకొలదీ పేదలను ఆందోళన పరుస్తున్న యీసమస్యపై ఎందుకు ఒక ఖచ్చితమైననిర్ణయానికి రాలేక పోతున్నట్లు ?

గైరాన్‌భూముల విషయంలో పంపకానికి ఆటంకంగా వున్న ఉత్తరువును రద్దుచేయలేదు లేబర్‌సొసైటీ భూముల్లో మూడవ వంతు పాటకు పెట్టే తంతు పోలేదు కొత్తప్రాజెక్టుల క్రింద వున్న బంజరును మార్కెటుధరకు అమ్మేవిషయం ఏనాటినుండో పెండింగులో నున్నా, ఇప్పటికీ ఆలోచనలోనే ఉన్నట్లు ముఖ్యమంత్రి చెబుతున్నారు. అలాగే ఫారెస్టుబంజరు బ్యారేజి క్రింద ఇచ్చిన పట్టాలను తిరిగి లాక్కునేందుకు, బంజరుపంపకం ఆగిపోయేందుకూ ఆస్కారమిచ్చిన ఆర్డరు రద్దుకాలేదు. పైగా ఆ బంజరును వేలంవేసినందువల్ల బాగా డబ్బు వస్తుందని తేలితే, ఆ పనేచేసి వచ్చిన ద్రవ్యాన్ని హరిజనోద్ధరణ కుపయోగిస్తారట! ఈ వైఖరే ఇన్నితిప్పలూ తెస్తోంది

భూపంపకానికి గల ప్రాముఖ్యతనే ముఖ్యమంత్రి గమనించడం లేదు. లక్షల కుటుంబాలకు శాశ్వత ఆదాయాన్నివ్వగల వనరును కాస్తా తాత్కాలిక పెట్టుబడికి ఆశించి ఎక్కువపాట పాడిన కలవారికర్పించి ఆ సొమ్మును హరిజనోద్ధరణ కుపయోగిస్తారట! ఆవిధంగా ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపైనా కేటాయింపుల పైనా ఆశలు పెట్టుకొని సాగుచేసుకొంటున్న,చేసుకోగల భూములకు పేదలు తిలోదకాలు వదలాలట!

లేనివారిపై ప్రేమ వలకబోస్తూ చివరకు కలవారికి కట్టబెట్టే పద్ధతులు అనేకం అమల్లో వున్నాయి చినగంజాంవద్ద వున్న బంజరు 575 ఎకరాలనూ పాటపెట్టి భూమి లేనివారికే కౌలుకిస్తానని ప్రకటించింది ప్రభుత్వం కాని ఆ మొత్తం పొలమంతా ఒకరే పాడాలి; పాట కొట్టివేసిన వెంటనే పాట మొత్తంలో నగం కట్టాలి, రానున్న మూడు సంవత్సరాల సెస్సూ కిస్తూ ముందుగానే చెల్లించుకోవాలి. ఈ షరతులు ఇది ఏ పేదవాడికి సాధ్యమవుతుందో "ఆ పెరుమాళ్ళకే ఎరుక."

గన్నవరం విమానాశ్రయంవద్ద ప్రజలందరూ వాడుకుంటున్న భూమి తనదని వాదించి ఒక జమీందారు నష్టపరిహారం పుచ్చుకొని ప్రభుత్వానికి వ్రాసిచ్చాడు. ప్రభుత్వం వాడకుండా వుంచిన ఆ భూమిని పేదలు సాగుచేసుకుంటున్నారు. పేదలకు భూములిస్తామని పదే పదే వాగ్దానాలు చేస్తున్న ప్రభుత్వం, ఆ పేదలగోడు వినిపించుకోకుండానే మళ్ళీ ఆ భూములను జమీందారుకు ఒప్పగించింది. ఈ విధంగా తానుగా పరిష్కరించవలసిన భూసమస్యను కూడా భూస్వాముల చేతికి ఒప్పగించి, వారికి మద్దతుగా భూములనుండి పేదలను వెళ్ళగొట్టించేందుకు 144 సెక్షన్లు జారీచేస్తూపోతే ప్రభుత్వం అసలు యీ భూసమస్యను ఏ దృష్ట్యా చూస్తోంది? ఎలా పరిష్కరిస్తుంది అన్న ప్రశ్నలు పదే పదే ఉదయించక మానవు

అందుకే ముఖ్యమంత్రి బంజరు పంపకంపై చేసిన యీ కొత్త వాగ్దానంకూడా గాలికిపోదనే గ్యారంటీలభించడంలేదు నిజంగా యీ బంజరుపంపక కార్యక్రమమన్నది అక్షరాలా ఆచరణలోకి రావాలంటే, ఉచితంగాభూమిపేదలకు దక్కాలంటేఅందుకుఆటంకంగావున్న ఆర్డర్లన్నింటినీ ముఖ్యమంత్రి ముందుగా రద్దు చేయించాలి అదేవారి వాగ్దానం అమల్లోకి వచ్చేందుకు గీటురాయి.

సోషలిస్టు సమాజ నిర్మాణంలో సమకట్టిన ఉత్తర వియత్నాం విజయాలు

అనతి కాలంలో పారిశ్రామికంగానూ, వ్యావసాయికంగానూ పురోగతి

మొన్న రెండో తేదీకి వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ ఏర్పడి 16 ఏళ్ళయింది అది 1945 సెప్టెంబరు 2 ఆరోజున వియత్నాం చరిత్రలో ఒక నూతనాధ్యాయం ఆరంభమయింది బానిస బంధనాలను ఛేదించి వియత్నాం భవిష్యత్తుకు వియత్నాం ప్రజలే అధినాధులైన రోజది ఆ రోజునుంచీ అడుగడుగునా ఎన్ని అవాంతరా లేర్పడుతున్నా అధిగమిస్తూ స్వాతంత్ర్య దీక్షాబద్ధమైన లావ్‌డాంగ్ పార్టీ నాయకత్వాన, హోచిమిన్ సారథ్యంతో వియత్నాం సాధించిన అభ్యుదయం విశిష్టమైనది.

స్వాతంత్ర్యం సంపాదించుకున్న 15 మాసాలకే - 1946 డిసెంబరు 19వ తేదీన - వలస దురాక్రమణదారులపై వియత్నాం ప్రజలు ప్రతిఘటనోద్యమం ప్రారంభించవలసి వచ్చింది. ప్రజా రిపబ్లిక్ అధ్యక్షుడు హోచిమిన్ పిలుపు నందుకున్నారు. వియత్నాం ప్రజలందరూ ఏకత్రాటిమీద నిలబడ్డారు. తమ దేశచరిత్రలోనే అపూర్వమైనంత పెద్దయెత్తున ప్రజాయుద్ధంసాగించారు. ఆ సమరంలో ఆబాలగోపాలం పోరాడారు. అందిన ఆయుధశల్లా పట్టుకున్నారు చేతనైన పద్ధతుల్లాచేపట్టారు తొమ్మిదేళ్ళ ఏకధాటిగా వీరోచిత పోరాటంసలిపారు సామ్రాజ్యవాదుల్ని తరిమివేశారు. 1954 మే 7వ తేదీన దీన్ బీన్ ఫూవద్ద విజయపతాక నెగరవేశారు. 1954 జూలై 20వ తేదీన జెనీవా ఒడంబడిక మీద సంతకాలు జరిగాయి. ఇండో-చైనా ప్రజల స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమైక్యతనూ గుర్తించటంతో శాంతి పునః స్థాపితమయింది.

ఇది వియత్నాం విప్లవపథంలో ఒక విశిష్ట సంఘటన. శాంతి స్థాపనానంతరం తాత్కాలిక ఏర్పాటు క్రింద వియత్నాం రెండు ప్రాంతాలుగా విభజితమయింది.

ఉత్తర వియత్నాం పూర్తిగా సామ్రాజ్యవాద సంకెళ్ళనుంచి విముక్తి పొందింది. ప్రధానమైన ప్రజాతంత్ర విప్లవకర్తవ్యాలు నిర్వర్తించబడ్డాయి. సోషలిస్టు పరివర్తన దశకు చేరుకున్నది.

దక్షిణ వియత్నాం భూస్వామ్య, సామ్రాజ్యవాద బానిసత్వం క్రింద నేటికీ ఇంకా గ్రస్తమౌతూనే వున్నది.

ఉత్తర వియత్నాంలో గత ఏడేళ్ళలోనూ ఎన్నో విప్లవాత్మక పరిణామాలు జరిగాయి యుద్ధగాయాలు మానిన తర్వాత సోషలిస్టు ఆర్థిక విధానం ప్రవేశపెట్టబడింది. ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో శరవేగాన సోషలిజం నిర్మించడానికి ప్రయత్నాలు జరిగాయి. జాతీయ పరిశ్రమలు పెంపొందాయి. 1955-60 మధ్య పారిశ్రామికోత్పత్తి, చేతి పరిశ్రమల ఉత్పత్తి మూడురెట్లు పెరిగింది. ఇది 1961లో ఇంకో 29 శాతం అధికం కావచ్చుని అంచనా.

గొప్ప మార్పులు

వ్యవసాయంలో ఎన్నో ముఖ్యమైన మార్పులు వచ్చాయి. పూర్వం ఆహార ధాన్యాలకోసం అలమటించే ఉత్తర వియత్నాం ప్రాంతం ఇప్పుడు స్వయం పోషక మవటమే కాకుండా మిగులు కూడా కలిగి ఉంటోంది.

యుద్ధానికి పూర్వం 24 లక్షల టన్నులుండే వరిపంట, ఇప్పుడు 50 లక్షల టన్నులకు పెరిగింది. ఇది వరకు వరిపంట ఒక్కటే పండించే ఉత్తరవియత్నాం ఇప్పుడు అనేక పంటలు పండించుకుంటూ వ్యవసాయకంగా సర్వతోముఖమైన అభివృద్ధి పొందింది.

అలాగే విద్యారంగంలోకూడా ఎన్నో విజయాలు సాధించబడ్డాయి. నిరక్షరాస్యత నిర్మూలనమయింది. పాత విద్యావిధానం మారిపోయింది. బడికి వెళ్ళే విద్యార్థులు 1939లో 8,25,000 మంది కాగా ఈఏడు 28 లక్షలమంది బడికి వెళ్ళుతున్నారు. సెకండరీ విద్యార్థులు 1939లో 5,500 మంది అయితే ఇప్పుడు 85,500 మంది ఉన్నారు. ఉన్నత విద్యాభ్యాసం చేసేవారు 1939లో 582 మంది అయితే ఇప్పుడు 17 వేల మంది ఉన్నారు.

అనుబంధ విద్యాబోధనకు దేశవ్యాపితంగా మహోద్యమ మొకటి ప్రారంభమైపల్లెల్లోనూ, పట్టణాల్లోనూ 20 లక్షలమంది ప్రజలకు పెద్దయెత్తున విద్య బోధింపబడుతోంది.

అలాగే కళారంగంలోనూ సాహిత్య వీధుల్లోనూ జాతీయప్రత్యేకతలు, సంప్రదాయాలు నిలబెట్టుకుంటూ ప్రజాజీవితాన్ని ప్రతిబింబించి సోషలిస్టు సంస్కృతి వికాసానికి దోహదం ఇవ్వబడుతోంది. సంస్కృతి, కళ, సాహిత్యం అనేవి ప్రజలతో పెనవేసుకుపోయి అభిరుచుల్ని నెరవేరుస్తూ జాతీయ పునర్నిర్మాణానికి ప్రజల్ని పురిగొల్పగలుగుతున్నాయి,

ఫ్రెంచి సామ్రాజ్యవాదుల పరిపాలనలో మశూచి, ప్లేగు, కలరా, మలేరియా మున్నగు అనేక అంటువ్యాధులకు ఆకరంగాఉన్న ఉత్తరవియత్నాం ఇప్పుడు వాటినన్నిటినీఅరికట్టి ప్రజారోగ్యాన్ని చక్కగా కాపాడ గల్గుతోంది. ఆ రోజుల్లో ఏడు, మూడు శాతంగా వున్న మరణసంఖ్య ఇప్పుడు 0.5 శాతానికి తగ్గిపోయింది. అలాగే శిశుమరణాలు అప్పటికన్నా అయిదింతలు తగ్గాయి.

వ్యవసాయం, చేతిపరిశ్రమలు, ప్రయివేటు పెట్టుబడిదారీ పరిశ్రమలు, వాణిజ్యం, చిన్నవర్తకం చాలవరకు సోషలిస్టు పద్ధతుల్లోకి మారాయి ఇది వరకు ఎవరికివారే యమునాతీరేగా ఉండే ఉత్తరవియత్నాం రైతాంగంలో 87 శాతం ఇప్పుడు సహకారకృషికి సమకట్టారు. ప్రస్తుతం 24,04,8 0 కుటుంబాలు 41,400 సహకార సంస్థల్లో సంఘటితమై ఉన్నాయి.

సోషలిజం విజయం

సహకారవ్యవసాయోద్యమం సాధించిన విజయం గ్రామీణ ప్రాంతాల్లో సోషలిస్టు నిర్మాణానికి మార్గాన్ని సుగమం చేసింది ప్రయివేటు పెట్టుబడిదారీ ఆర్థికవిధానం ప్రభుత్వ ప్రయివేటు ఆర్థిక విధానంగా రూపొందింది చిన్న ఉత్పత్తిదారుల ఆర్థిక విధానం చాలవరకు సహకార ఆర్థిక విధానంగా పరివర్తన చెందింది.

సోషలిస్టు పరివర్తనలోకి పురోగమిస్తున్నకొద్దీ ప్రభుత్వ ఆర్థిక విధానం కూడా బలవత్తరమవుతూ పైచేయి సంపాదించుకొని కుటుంబాలన్నిటికీ సహాయపడుతూ నానాటికీ తన శక్తిని ద్విగుణీకృతం చేసుకుంటున్నది.

సోషలిస్టు - పెట్టుబడిదారీమార్గాల మధ్య జరిగే సంఘర్షణలో సోషలిస్టు మార్గం సమగ్రమైన విజయం సాధించింది. మనిషిని మనిషి దోచుకునే విధానం అంతమయింది.

ఈ సోషలిస్టు పరివర్తన పూర్తయితే ఉత్తర వియత్నామ్‌కీ, అక్కడి సమాజానికీ అపురూపమైన ఆర్థిక సౌభాగ్యం సమకూరడం తథ్యం. కాయకష్టంచేసేవారు, మేధావంతులూ సిద్ధాంత, నైతిక ఐక్యతతో నానాటికీ సన్నిహితులై సోషలిజంవైపు పురోగమిస్తే ఈ పరివర్తన సుసాధ్యం.

కోస్తా ప్రాంతాల్లోనూ, సమతలంలోనూ, ఉపరితలంలోనూ పరంపరగా కొత్త ఆర్థికమండలాలూ, పారిశ్రామిక కేంద్రాలూ, ప్రభుత్వ వ్యవసాయ ప్రాంతాలూ, పట్టణాలూ రూపొంది పారిశ్రామికంగానూ, వ్యావసాయకంగానూ సమతూకే అభివృద్ధి, ఉత్తర వియత్నాం స్వరూపాన్నే క్రమేపీ మార్చివేస్తుంది.

పాతపరిపాలనలో డెల్టాప్రాంతంలో క్రిక్కిరిసివున్న జనమూ, మారుమూలలోని కొండలమీదదుఃఖపరిస్థితులలో సతమతమవుతున్న జనమూ కనపడుతూండేవారు.

వలసాధిపత్యాన్నీ, భూస్వామ్య శక్తుల ప్రాబల్యాన్నీ నిర్మూలించిన ఇప్పుడు దేశమంతటా ఎక్కడపడితే అక్కడ ప్రకృతి సంపద సదుపయోగంలోకి తెచ్చుకొని సుభిక్షం తాండవమాడుతోంది. వెనకబడ్డ వ్యవసాయదేశంగా వున్న ఉత్తర వియత్నాంను ఇప్పుడు ఆధునిక పరిశ్రమలతోనూ, వ్యవసాయంతోనూ, శాస్త్రవిజ్ఞానంతోనూ అభివృద్ధికర దేశంగా రూపొందించుకోడానికి ప్రజానీకం శరవేగాన పురోగమిస్తున్నది.

వ్యాఖ్యలు విమర్శలు

స్వతంత్రపార్టీలో చేరమని ముస్లింలీగ్ కు ఆహ్వానం

కాంగ్రెసుకు వ్యతిరేకంగా అన్ని అభివృద్ధి నిరోధక మతవాదపార్టీలను ఏకం చేయటమే స్వతంత్రపార్టీ విధానం. ఇందుకుగాను కులమత శక్తులతో చేతులు కలపడానికి కూడా ఆ పార్టీ నాయకులు వెనుకాడటం లేదు.

ముస్లింలీగ్ సభ్యులందరూ ఆ పార్టీలో తమ సభ్యత్వానికి భంగం లేకుండానే, స్వతంత్రపార్టీలో కూడా సభ్యులుగా చేరవలెనని రాజాజీ రామనాథపురం సభలో చేసిన విజ్ఞప్తి ఇందుకొక తార్కాణం.

కుల, మత శక్తులు రాజకీయాలలో ప్రవేశించినందున కలుగుతున్న దుష్ఫలితాలను మనం నిత్యం అనుభవిస్తున్నాము. అధికార కాంక్షతో, కమ్యూనిస్టు వ్యతిరేకతతో, కేరళలో కాంగ్రెస్‌పార్టీ ముస్లింలీగుతో చేతులు కలిపినందున ఈ మతశక్తుల ప్రమాదం మరింత విస్తరించిన విషయమూ గుర్తిస్తున్నాము.

గుడ్డి కమ్యూనిస్టు వ్యతిరేకతతో కాంగ్రెసుపార్టీ, గుడ్డి కాంగ్రెసు వ్యతిరేకతతో స్వతంత్రపార్టీ జాతీయ వ్యతిరేక చర్యలకు పూనుకుంటున్నాయి.

వివిధసమస్యలపై స్వతంత్ర పార్టీ ఇటీవల అవలంబించిన విధానాలూ ఇందుకు అనుగుణంగానే వున్నాయి.

ఒరిస్సా మధ్యంతర ఎన్నికల్లో గణతంత్ర పరిషత్తుతో ఒప్పందానికై స్వతంత్రపార్టీ ప్రయత్నించింది ఆపేరుతో ఒరిస్సారాష్ట్ర రాజకీయాలలో ఒక శక్తిగా రూపొందాలని స్వతంత్రపార్టీ ఆశించింది. కాని అలా నెరవేరలేదు.

భాషాప్రయుక్త రాష్ట్ర విధానానికి రాజాజీ మొదటినుండి వ్యతిరేకి. కాని అకాలీనాయకుడు తారాసింగ్ ఆమరణదీక్షను పంజాబీరాష్ట్ర స్వతంత్రపార్టీ బలపరుస్తున్నది. 'ఇస్తే పంజాబీ భాషా రాష్ట్రంకూడాఇవ్వండి, లేకపోతే మొత్తం ఈ సూత్రాన్నే పునరాలోచించండి' అంటూ రాజాజీ ఒక ప్రకటన చేశారు.

హిందూ మహాసభ, రామరాజ్య పరిషత్, జనసంఘం మొదలైన మతవాదపార్టీలతో ఎన్నికల ఒప్పందాన్ని కుదుర్చుకొనేందుకై స్వతంత్ర పార్టీ వారణాసిలో ఒక సభ జరిపింది.

ముస్లింలీగ్ సభ్యులందరినీ సరాసరి స్వతంత్రపార్టీ సభ్యులుగా చేరమని రాజాజీ నేడు ఆహ్వానిస్తున్నారు.

అభివృద్ధి నిరోధక, మతవాద శక్తులన్నిటినీ ఏదో విధంగా, కాంగ్రెసుకు వ్యతిరేకంగా సమీకరించాలనే ఒకేఒక తాపత్రయం ఈ చర్యలన్నిటి వెనుక ఇమిడి ఉంది.

ఈ ప్రయత్నాలు సాగితే, సాగక పోయినా - ఈ ధోరణులను బలపరచే శక్తులు కాంగ్రెసు సంస్థలోపలనే బలంగా ఉన్న దృష్ట్యా - ఈ ధోరణి మాత్రం ప్రమాదకరం. కాంగ్రెసు అనుసరించే ఊగిసలాట విధానాలను చక్కదిద్ది, ప్రజావ్యతిరేక విధానాలను ఓడించి, దేశాన్ని ముందుకు తీసుకుపోగలిగిన ప్రజాతంత్ర ప్రతిపక్షాలు, బలపడటం ఒక్కటే ఈ ప్రమాదానికి విరుగుడు.

◆ ◆ ◆

ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఆంధ్ర కాంగ్రెసు మంత్రివర్గంలోని ఐక్యత ఎంతప్రయత్నించినా నిలవక, చీలికలు పేలికలౌతున్నది.

అమాత్య శ్రీ ప్రగడ కోటయ్య, లక్ష్మణ్‌లు బహిరంగంగా శాసనసభ వేదికపై ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవటంతో ఇది ప్రారంభమైంది.

ఒక మంత్రిమీద అంతటి తీవ్ర ఆరోపణలు వచ్చిన మీదట అతడు రాజీనామా ఇవ్వటం ధర్మం. అలా జరగకపోగా, ప్రభుత్వం తెలంగాణా దేశీయ సంఘాన్ని వదలివేసి ఒక్కఆంధ్ర దేశీయ సహకార సంఘం వ్యవహారాల పైననే విచారణ సంఘాన్ని నియమించింది

ఈ చర్యను ఖండిస్తూ సహకార మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి బహిరంగంగా విమర్శ చేయడంతో మంత్రివర్గ వ్యవహారాలు తిరిగి రచ్చకెక్కాయి.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ముఖ్య అతిథిగా హాజరైన సభలో, అదే సభకు అధ్యక్షత వహించిన శ్రీ పి. వి. జి. రాజు ప్రసంగిస్తూ, మెడికల్ కళాశాలల్లో కుల ప్రాతిపదికపై సీట్లు రిజర్వుచేసే పద్ధతినివ్యతిరేకిస్తూ మాట్లాడారు. ఆ పద్ధతిని సమర్థిస్తూ ముఖ్యమంత్రి ప్రసంగించారు.

మంత్రివర్గనిర్ణయాలకు వ్యతిరేకంగా మంత్రులిలా మాట్లాడటం చాల తీవ్రమైనవిషయమని శ్రీ సంజీవయ్యపత్రికాగోష్ఠిలో వ్యాఖ్యానించా రనుకోండి.

కాని ఈ మంత్రివర్గం కనీసం తన అంతరంగిక క్రమశిక్షణను కాపాడుకోగలదనే నమ్మకంకూడా నశిస్తున్నది.

రవాణామంత్రిపై హైకోర్టు విమర్శ చేసినా, ఆ మంత్రి ఎలాగో తంటాలు పడి రాజీనామా చేయవలసిన అవసరం రాకుండానే తప్పించుకోగలిగాడు.

తెలంగాణా దేశీయసంఘంపై శాసనసభా వేదికపై వచ్చిన విమర్శలన్నీ కొట్టుకుపోయి, ఒక్క ఆంధ్ర సంఘంపైననే విచారణ సాగుతున్నది మంత్రి లక్ష్మణ్ రాజీనామా సంగతలా ఉంచి కనీసం బాధ్యతా స్పృహ లేదు.

అసలుమంత్రివర్గీయులనీ, యూనిటీ ఫ్రంటువారనీ రెండు ముఠాలుగా చీలిపోయి, నాయకులు బహిరంగంగా పరస్పర దూషణలు చేసుకున్న రోజులివి నిన్న మొన్నటివేకదా.

ఎలాగో ఈ అతుకుబొంత మంత్రివర్గాన్ని ఎన్నికలదాకా నెట్టండి అని మాత్రమే కేంద్రనాయకత్వం ఇవ్వగలసలహా ఆ తర్వాత సంగతా.... సందోరాజా భవిష్యతి!

'విశాలాంధ్ర' వారోత్సవం

పెనుగొండబ్లాక్ లో కార్యకర్తల కృషి

22 సం॥ చందాలు, 29 అర్థ సం॥ చందాలు, ఏజంటు ద్వారా మరో 40 పత్రికలకు రు 1071 ల వసూలు

మార్టేరు, సెప్టెంబరు 5

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపునందుకొని పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా పెనుగొండ బ్లాకులో జిల్లా కమ్యూనిస్టు నాయకులు, తదితర కార్యకర్తలు పర్యటించి 'విశాలాంధ్ర' పత్రికకు 22 మంది సంవత్సర చందాదార్లను, మరో 29 మందిని అర్ధసంవత్సర చందాదార్లను చేర్పించారు

మార్టేరు ఏజంటుద్వారా మరో 40 పత్రికలు అదనంగా తెప్పించే ఏర్పాటు చేశారు

మొత్తం 1071 రూపాయలు వసూలు చేశారు.

జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ, పెనుగొండ బ్లాకు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ భూపతిరాజు సుబ్బరాజు, పార్టీసభ్యులు, సానుభూతిపరులు అయిన శ్రీయుతులు గుడాల కృష్ణ, లింగంశెట్టి పట్టాభి, వీరవల్లి సూర్యనారాయణ, అరిటకట్ల సోమేశ్వరరావు, ఇవ్వల వెంకటేశ్వరరావు, రాజారావు, ఈడేపల్లి సూర్యారావు, కాద సుబ్బిరెడ్డి, వేంద్ర అర్జునుడు, పిల్లి కృష్ణగారలు ఒకదళంగా ఏర్పడి పెనుగొండ పట్టణంలో తమ కార్యక్రమాన్ని దీక్షతో కొనసాగిస్తున్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ, భూపతిరాజు సుబ్బరాజు, సత్తి కృష్ణారెడ్డి, షేక్ ఖాశిం, బైరెడ్డి అప్పారావు, దండు రామరాజు, వద్రి సత్యనారాయణరెడ్డి, వద్రి విష్ణుమూర్తి, సబ్బెళ్ళ సుబ్బిరెడ్డి, మేడపాటి సత్తిరెడ్డిగారలు మరొక దళంగా ఏర్పడి బ్లాకు అంతటా పత్రికకు చందాదారులను చేర్పించేందుకు తిరుగుతున్నారు.

ఇతరచోట్ల చందాదార్లు

వివిధ జిల్లాల్లోని పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు కదిలి దిగువవిధంగా చందాదార్లను చేర్పించారు.

అత్తులూరివారి పాలెంనుండి అర్థ సంవత్సర చందా ఒకటి; గుంటూరు జిల్లా కొల్లిపరనుండి ఒక అర్థసంవత్సర చందా, ఈమనినుండి ఒక సంవత్సర చందా, మరో అర్థ సంవత్సర చందా, కలికిరినుండి రెండు అర్థ సంవత్సర చందాలు, నెల్లూరుజిల్లా కనిగిరినుండి ఐదు సంవత్సర చందాలు, ఆరు అర్థ సంవత్సర చందాలు. (వి. వి.)

న్యూస్ప్రింటుకోసం కొన్ని వార్తా పత్రికల దొంగ లెక్కలు

ఈ పత్రికల పేర్లు బయట పెట్టక పోవడానికి మంత్రి సాకులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

వాస్తవంగా వున్నదానికన్నా ఎక్కువ కాపీలు అమ్మకమవుతున్నట్లు వార్తా పత్రికలు దొంగలెక్కలువ్రాసి అదనంగా న్యూస్ప్రింట్‌ను కాజేస్తున్నాయని 74 ఫిర్యాదులు వచ్చినవనీ, వాటిలో 39 సందర్భాలలో వార్తా పత్రికల లెక్కలు తప్పులతడకలుగా వున్నవని విచారణలో తేలిందనీ సమాచారమంత్రి డాక్టర్ బి వి కేస్కర్ నేడు రాజ్యసభలో చెప్పారు

డా. కేస్కర్ ఇంకా ఇలాఅన్నారు. "ఈ పత్రికలపేర్లు బయట పెడితే వాటిపై విచారణ కొనసాగించడం చాలా కష్టమవుతుంది. ఉద్దేశ పూర్వకంగా తప్పుడులెక్కలు వ్రాశారని రుజువైనటువంటి పత్రికలపై కోర్టులో కేసులు పెట్టాలనేది నిశ్చయం మయినప్పుడు ఆ పత్రికలపేర్లు ప్రకటించవచ్చు."

అయితే ఈ పత్రికలపై ఏమిచర్యలు తీసుకొన్నారని ప్రశ్నించగా డా. కేస్కర్ ఇలా అన్నారు:

"ప్రెస్ రిజిస్ట్రారు తనకు వచ్చిన ఈ 74 ఫిర్యాదులను విచారించారు. వాస్తవంగా వున్నదానికన్న ఎక్కువ ప్రతులు ఖర్చవుతున్నట్లు లెక్కలు చూపారనేది రుజువయిన సందర్భాలలో ఆయన అసలు సర్క్యులేషన్‌ను బట్టి ఆయా పత్రికల న్యూస్‌ప్రింట్ కోటా తగ్గించారు. ముందు సరఫరా చేసిన అదనపు న్యూస్ ప్రింట్ ను భవిష్యత్తులో వాటికోటాకు జమకట్టుకొన్నారు. న్యూస్‌ప్రింట్ దుర్వినియోగం చేసిన సందర్భంలో ఆ పత్రికలవిషయం వాణిజ్యపరిశ్రమల శాఖకు తెలియజేయబడింది. దిగుమతి నిబంధనలక్రింద ఆ శాఖ తగుచర్యతీసుకొంటుంది.

ఒక కలకత్తాపత్రికపై పోలీసునివేదిక అందిందా ? అని ప్రశ్నించగా "నివేదికలో ఒకభాగం అందింది అది ప్రభుత్వ పరిశీలనలో వుంది". అని మంత్రి సమాధానమిచ్చారు.

దానిపై భూపేష్‌గుప్త (కమ్యూ) లేచి ఇలా అన్నారు:

"కలకత్తా పత్రికకు సంబంధించినంతవరకు అటువంటి విచారణ ఏదీ లేదని లోగడ వాణిజ్యశాఖమంత్రి శ్రీ కనుంగో అన్నారు దానిపై,అధ్యక్షా! మీకు కేసు వివరాలు తెలియజేస్తూ ఒక లేఖ వ్రాశాను. శ్రీ షా ఇప్పుడు విచారణ జరిగినట్లు అంగీకరిస్తున్నారు. విచారణ జరగడమేకాక, కేంద్రప్రభుత్వాధికారి కూడా ఇందులోపాల్గొన్నారు"

శ్రీ కనుంగో: ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ గుప్త కలిగిస్తున్న ఈ గందరగోళానికి నేను సమాధానం చెప్పలేను. ఆయన పంపించిన లేఖను గూర్చి సమయంవచ్చినప్పుడు చెప్పతాను.

శ్రీ గుప్త: పశ్చిమబెంగాలు ప్రభుత్వంనుండి ఈ విషయమై ప్రత్యేక నివేదిక ఏదైనా అందిందా?

శ్రీ కనుంగో: పశ్చిమబెంగాల్ ప్రభుత్వంతాముసాగించినవిచారణనూ, న్యాయశాస్త్రరీత్యా ఈ కేసు గురించి తమ అభిప్రాయాన్ని వివరిస్తూ నివేదిక పంపించారు. న్యాయశాఖాధికారులతో దీన్ని గురించి సంప్రతిస్తున్నాము

శ్రీ గుప్త: ఈ పత్రికపై తగు చర్య తీసుకొనేలోపల దీనికి న్యూస్‌ప్రింట్ సరఫరా చేసే విషయమై తాత్కాలిక చర్యలేమైనా ప్రభుత్వం తీసుకొన్నదా?

శ్రీ షా: ఇదంతా ఇంకా విచారణలో వుండగా అటువంటి పని ఎలా చేయను! తాత్కాలిక చర్య తీసుకోవడం సాధ్యం కాదనే విషయం సభవారు గుర్తిస్తారనుకొంటాను.

శ్రీ ఎ.టి. మణి: సర్క్యులేషన్‌కు సంబంధించిన ఈ లెక్కలను సరిచేయడానికి ప్రెస్ రిజిస్ట్రారు ఏమి చర్యలు తీసుకొన్నారు? ఈ లెక్కల్ని వచ్చే తన వార్షిక నివేదికలో దిద్దుకోవడానికి ముందు సరియైన లెక్కలు ప్రకటిస్తూ ప్రెస్ రిజిస్ట్రారు ఒక పత్రికాప్రకటన చేయరాదా?"

అలా చేయడం సాధ్యంకాదని శ్రీ కేస్కర్ అన్నారు.

విభేదాలు

(8వ పేజీ 8వ కాలం తరువాయి)

వ్యతిరేకించాయి ఈ ప్రతిపాదనను బర్మా, సింహళం, సైప్రస్‌లు బలపరచాయి కాని ఇతర ప్రతినిధివర్గాలు- చివరకు ఆతిథ్యమిస్తున్న యుగోస్లావియాతోసహా, అలా ఆ విజ్ఞప్తిని విడిగా ఒకప్రత్యేక పత్రంగా ప్రకటిస్తే అందువల్ల ఈ మహాసభలోచేసే ఇతర తీర్మానాలప్రాధాన్యం తగ్గిపోతుందనిభావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సభలో అంతిమంగా చేసే ప్రకటనలో యీ విజ్ఞప్తి కూడా ఒక భాగంగానే వుండాలని వీరందరూ భావిస్తున్నారు.

ఈవిభేదాలన్నీ ముసాయిదారచనా సంఘంలో తలెత్తాయి. వీటిన్నిటినీ నేడు మధ్యాహ్నం జనాంతికంగా జరిగే సభల రాజ్యాధినేతల సమావేశంలో తిరిగి చర్చిస్తారు.

* * *

మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు సమస్యపై శ్రీ పటాస్కర్‌తో తాను సంప్రదింపులు జరుపుతానని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారు.

అణుపరీక్ష

(1వ పేజీ 7వ కాలం తరువాయి)

ధాని బెల్గ్రేడ్‌లోని సోవియట్ అధికారి ఒకరు, నేటి సోవియట్ అణుబాంబు పరీక్షను గురించి వ్యాఖ్యానిస్తూ అన్నారు.

"బలప్రయోగ విధానాన్ని అనుసరిస్తున్నామనే ఆరోపణ మామీద రాగలదనే భయం మాకులేదు. బలప్రయోగ విధానాన్ని అనుసరించాలనుకుంటున్న వారికి, ఆ విధానంలోనే జవాబు చెబుతున్నాము" అని ఆయన అన్నారు.

జెనీవా సమావేశం శనివారం జరగాలని బ్రిటన్, అమెరికాలు

జెనీవా, సెప్టెంబరు 4

అణ్వస్త్ర పరీక్షల నిషేధం గురించి సోవియట్, అమెరికా, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం శనివారం జరగాలని బ్రిటన్, అమెరికా ప్రతినిధులు నేడు ప్రతిపాదించారు. సుమారు మూడేళ్లుగా సాగుతూన్న ఈ సమావేశంలో ఇప్పటికి కొన్ని మాసాలుగా, అమెరికా ధోరణి వల్ల ప్రతిష్టంభన ఏర్పడింది.

ఆకాశంలో అణ్వస్త్ర పరీక్షలను నిషేధించాలని, అమెరికా, బ్రిటనులు మొన్న సోవియట్‌కి చేసిన ప్రతిపాదనను గురించి చర్చించేందుకు శనివారం ఈ సమావేశం జరగాలనేది ఇప్పుడు రెండు ప్రభుత్వాలూ ప్రతిపాదించాయి. మూడుదేశాల ప్రతినిధులు నేడు సమావేశమయినప్పుడు సోవియట్‌కి బ్రిటన్ అమెరికా ప్రతిపాదన పాఠాన్ని అమెరికా ప్రతినిధి ఛార్లెస్ స్టెల్లి చదివి వినిపించారు. ఆకాశంలో అణ్వస్త్ర పరీక్షలను నిషేధిస్తూ బ్రిటన్, అమెరికా సోవియట్ ప్రభుత్వాలు ఈ వారాంతంలోగా ఒప్పందం కుదుర్చుకోవాలన్నది ఈ ప్రతిపాదన.

ఈ ప్రతిపాదన ప్రకారం ఈ నెల 9వ తేదీ శనివారంనాడు సమావేశం జరగాలని బ్రిటిష్, అమెరికా ప్రతినిధులు నేడు ప్రతిపాదించారు.

సోవియట్ ప్రతినిధి గనుక తన ప్రభుత్వపు జవాబును ఈలోగా తెలియజేయగలిగితే, అంతకన్నా ముందుగానే సమావేశం కావడానికి తమ సమ్మతిని కూడా తెలిపారు.

సోవియట్ తిరిగి అణ్వస్త్రపరీక్షలను ప్రారంభించడం "కర్కశచర్య" అని అమెరికా ప్రతినిధి అన్నాడు.

వీరి ప్రతిపాదనను గురించి సోవియట్ ప్రతినిధి జారాప్కిన్ ఈ వేళ ఏమీ అనలేదు. అణ్వస్త్రపరీక్షలను తిరిగి ప్రారంభించేందుకు నిర్ణయిస్తూ సోవియట్ చేసినప్రకటన పాఠాన్ని ఆయన సమావేశంలో రికార్డు చేయడంకోసం చదివి వినిపించారు.

పశ్చిమదేశాలవారి ప్రశ్నలన్నిటికీ జవాబు ఇదే అని ఆయన అన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ, కెన్నడీ, మాక్మిలన్‌లు మొన్న చేసిన ప్రతిపాదనకు ఇది తుది జవాబు కాదని జరాప్కిన్ అన్నారు.

తొలివార్తలు :

జనాంతిక చర్చలు

బెల్గ్రేడ్, సెప్టెంబరు 4

శాంతికోసం సంప్రతింపులు సాగించమని కోరుతూ అమెరికా అధ్యక్షునికీ, సోవియట్ ప్రధానికీ ఎలాంటి నిర్దిష్టమైన విజ్ఞప్తిని పంపాలన్న విషయంమీద నేటి సాయంత్రం జనాంతికంగా జరిగిన తటస్థదేశాల నాయకుల సమావేశంలో చర్చించారని సమావేశ వర్గాలవారు చెప్పారు.

ఈ రెండు అగ్రరాజ్యాల నాయకుల పట్ల అనుసరించే వైఖరిమీద అనేక ప్రతిపాదనలు వచ్చాయి. అందులో ఇవి కొన్ని :

(1) అధ్యక్షుడు కెన్నడీకి, ప్రధాని కృశ్చేవ్‌కూ ఒక విజ్ఞప్తిని పంపడం; అమెరికా, సోవియట్ దేశాల నాయకులు త్వరగా సమావేశం కావాలని అభ్యర్థించడమేగాక ఈ విజ్ఞప్తిలో వారివురూకూడా ప్రపంచఉద్రిక్తతను పెంచే సైనిక చర్యలను ఇంకేమీ తీసుకోనరాదని అభ్యర్థించగలరని అంటున్నారు.

(2) ఇంకొక ప్రతిపాదన ఏమిటంటే యీ తటస్థదేశాల మహాసభలో పాల్గొన్న ఒకప్రముఖవ్యక్తి మాస్కో, వాషింగ్టన్ నగరాలకు పోయి వ్యక్తిగతంగా యీ సభవారి విజ్ఞప్తిని అందజేయాలన్నది.

వచ్చే బుధవారంనాడు ప్రధాని నెహ్రూ ఎలాగూ మాస్కో వెళుతున్నారు.

అయితే ఇప్పుడు అందరినీ ఎదుర్కొంటున్న ప్రశ్న ఏమిటంటే ఇక వాషింగ్టన్ వెళ్లేది ఎవరూ? అని. ఘానా అధ్యక్షుడు నక్రుమా ఇందుకు అందుబాటులోలేరు; కారణమేమంటే ఆయన తిరిగి సోవియట్ దేశం వెళ్లి అక్కడ తన భార్యను కలుసుకొని అక్కడనుండి సముద్రమార్గాన స్వదేశానికి వెళ్ళాలని ఇదివరకే కార్యక్రమం వేసుకొన్నారు

అధ్యక్షుడు సుకర్నోకూడా తన దేశంలో తిరుగుబాటు నాయకులు లొంగిపోయిన తర్వాత పరిస్థితిని సంఘటిత పర్చుకొనడంకోసం వెంటనే ఇండొనీషియాకు తిరిగిపోవాలని తొందరపడుతున్నారు.

కాబట్టి యీ ప్రతిపాదన చేసిన వారి ఉద్దేశంలో ఇక మిగిలినది ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్, యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోలు మాత్రమే.

(3) మరొక ప్రతిపాదన ఏమంటే ఎవరో ప్రముఖవ్యక్తి అంటూగాక యీ మహాసభ తరపున అనేకదేశాల రాయబారుల ప్రతినిధి వర్గాన్ని వాషింగ్టన్, మాస్కోలకు పంపి ఈ సభవారి విజ్ఞప్తిని అందచేయాలని.

ఇకపోతే యీ చేసే విజ్ఞప్తిని విడిగా తయారు చేయాలా, లేక సుదీర్ఘంగా వుండే అంతిమ ప్రకటనలో ప్రథమ భాగంగా వుండాలా అన్న విషయం చర్చనీయాంశంగా వుంది.

మొదటి పద్ధతిని ప్రధాని నెహ్రూ వాంఛిస్తున్నారు రెండవ పద్ధతిని ఇండొనీషియా, యుగోస్లావియాలు కోరుతున్నాయి.

నేటి సమావేశంలో కాంగో ప్రతినిధి వర్గానికి ప్రత్యేకించి కుర్చీలు వేయించారు. వీరితో యీసభలో 25 దేశాలు పాల్గొన్నట్లు అయింది. నేటి సమావేశానికి కాంగో ప్రధాని అదౌలా, ఉపప్రధాని గిజెంగా రాలేదు. సభకు అధ్యక్షతవహించిన నక్రుమా మాట్లాడుతూ, వారు చాలా అలసి వున్నందువల్లవిశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పారు.

"ఈ మహాసభలో అత్యంత ప్రముఖ విషయం ఏమిటంటే ఇందులో అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాధికారులు పాల్గొనడం. దీని అర్థం మనమందరం అల్జీరియాను స్వతంత్ర సార్వభౌమాధికార దేశంగా గుర్తిస్తున్నామన్నమాట. కాబట్టి నా దృష్టిలో ఆ దేశాన్ని ఐరాసలో సభ్యదేశంగా ఆమోదించవచ్చు" అని అధ్యక్షుడు నక్రుమా తన ప్రసంగంలో చెప్పారు.

ప్రధాని నెహ్రూ, అధ్యక్షుడు నక్రుమాలు కలిసి మాస్కో వెళ్ళి యీ సభవారి విజ్ఞప్తిని సోవియట్ ప్రధానికి అందచేస్తారని అంటున్నారు.

శాంతిసమస్యకు ప్రాధాన్యమివ్వాలా లేక వలస విధానానికి వ్యతిరేకంగా సాగే పోరాటానికి ప్రాధాన్యమివ్వాలా అన్న విషయంమీద ఒకవైపున భారతదేశానికి, ఇంకొకవైపున ఇండొనీషియా నాయకత్వాన అనేక దేశాలకూ మధ్య విభేదం వుండనే వున్నది. అందుచేతనే జనాంతికంగా చర్చలు సాగిస్తున్నారని తెలుస్తున్నది.

ప్రజాప్రాతినిధ్య చట్ట సవరణబిల్లు ఆమోదం

ఎన్నికలలో కుల, మత, భాషా ప్రచారం శిక్షార్హంగాచేసే నిబంధనలకు లోక్‌సభ సమ్మతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

ప్రజాప్రాతినిధ్య చట్టం సవరణ బిల్లును సిఫార్సుల సంఘం నివేదించిన విధంగా నేడు లోక్‌సభ ఆమోదించింది. దీనికిముందు న్యాయశాఖామంత్రి శ్రీ అశోక్ సేన్ మాట్లాడుతూ, ఒక ప్రత్యేక తరగతి లేదా వర్గంవలన ఏర్పడుతున్న యిబ్బందులను తొలగించాలని ప్రతిపక్షాలుచేసే ప్రచారాన్ని అరికట్టే నిమిత్తం ఈ బిల్లును దుర్వినియోగం జరగకుండా చూస్తామని హామీ యిచ్చారు. ఒకరు ప్రియంగా ఎంచుకునే విషయాలపై దుష్కృత్తి పోకుండా తమ తమ భాష, మతాల ప్రాశస్త్యం గురించి చర్చించుకోవడంలో ఎంతమాత్రం ఆక్షేపణ లేదని ఆయన అన్నారు. అయితే తన మతం, జాతి, కులం, వర్గం, భాష ప్రాతిపదికపై వోటర్లలో ప్రచారం చేసుకోవడం మాత్రం అనర్హతగా పరిగణించే నిబంధన ఉండితీరాలని అన్నారు.

భారత శిక్షాస్మృతి సవరణ బిల్లు వలెనే ఇదికూడా జాతీయసమైక్యతకు దారితీస్తుందన్నారు. ప్రతిపక్షాలవారు నాల్గు సవరణలపై వోటింగ్ కోరారు. నాల్గుసవరణలూ నిరాకరించబడినాయి.

దేవాలయాలను, మతసంబంధ కేంద్రాలను ఎన్నికలప్రచారానికి అభ్యర్థులు వినియోగించకుండా నిషేధించాలన్న సవరణను కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణూచక్రవర్తి ప్రతిపాదించారు. 81-158 వోట్లతో ఈ సవరణను సభవారు త్రోసివేశారు. ఈ విధమైన మతకేంద్రాలను ఎన్నికల ప్రచారానికి వినియోగించేవారు ఈ చట్టంక్రిందకు వస్తారని శ్రీ అశోక్ సేన్ హామీ యిచ్చిన తరువాత సభవారు సవరణను పైవిధంగా త్రోసివేశారు. మతకేంద్రాలను ఎన్నికల ప్రచారానికి వినియోగించడాన్ని నిషేధించవలసిందేనని కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, స్వతంత్ర సభ్యులు బలపరిచారు.

భాషా సమస్య

తన భాషపేరుతో ఎన్నికల ప్రచారంచేస్తే అది అపరాధంగా పరిగణించి అభ్యర్థిత్వాన్ని రద్దుపరచరాదని మరొక ప్రధాన సవరణలో ప్రతిపక్ష సభ్యులు కోరారు. వివిధ పార్టీలు కూడా దీనిని బలపరచాయి. కాని దీనినికూడా సభవారు త్రోసివేశారు. సవరణను బలపరచేవారు భాషా సమస్య చాలా ముఖ్యమైనదనీ, వచ్చే ఎన్నికలలో అది తప్పక వస్తుందనీ వాదించారు. శ్రీ అశోక్ సేన్ మాట్లాడుతూ, "తమిళ భాషను కాపాడే పేరుతో సంస్కృత గ్రంథాలను, హిందీ గ్రంథాలను తగులబెడుతూంటే మనం ఒప్పుకోవాలా? ఎవరిభాషను వారు కాపాడుకోటానికి గల హక్కును గుర్తించవలసిందే గాని ఎన్నికల ప్రచారానికి దీనిని ఉపయోగించనివ్వడం కాని, ఇతర భాషలు మాట్లాడేవారిని నొప్పించడానికిగాని అవకాశం యివ్వరాదు" అన్నారు. ఈ సవరణను 81-158 వోట్లతో సభవారు త్రోసివేశారు.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా మాట్లాడుతూ, అభ్యర్థులు ఆరునెలలు ఒక చోట నివసించి ఉండాలనే సూత్రాన్ని అమలు జరపాలనీ, అప్పుడే న్యాయమైన ఎన్నికలకు అవకాశం ఉందనీ అన్నారు. కంపెనీల నిధుల నుండి రాజకీయ పార్టీలకు విరాళాలు యిచ్చే పద్ధతి నిషేధించాలన్నారు.

శ్రీ రంగా వాదనలకు, ఈ బిల్లుకు పెద్దగా సంబంధంలేదనీ, కంపెనీలనుండి విరాళాలు పుచ్చుకోటానికి స్వతంత్ర పార్టీకికూడా అభ్యంతరం ఉండదనీ అన్నారు.

స్కాలర్‌షిప్‌ల మంజూరుకు "స్తోమతు పరీక్ష"

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలంటే "స్తోమతు పరీక్ష" జరుపుతామని కేంద్ర హోం మంత్రిత్వశాఖకు సలహా యిచ్చే పార్లమెంటు సభ్యుల సంఘానికి తెలియజేశారు.

ఈ స్తోమతు పరీక్ష ఆశయం నెలకు రూ 500 ఆదాయం వచ్చేవారి బిడ్డలను యీ స్కాలర్‌షిప్‌లనుండి మినహాయించడం. అయితే ఇది షెడ్యూల్డ్ తెగలవిద్యార్థులకు వర్తించదు.

క్వెమోయ్ దీవిపై చైనా ఫిరంగి కాల్పులు

తైపే, సెప్టెంబరు 4

అమెరికా తొత్తు చాంగ్ కై షేక్ అధీనంలో వున్న క్వెమోయ్ దీవిమీద నిన్న జనచైనా తీరస్థసైనిక కేంద్రాల నుండి 121 ఫిరంగి గుండ్లను ప్రేల్చారని విద్రోహి చాంగ్ కై షేక్ ప్రభుత్వంలో రక్షణ మంత్రిత్వ శాఖ నేడిక్కడ ప్రకటించింది.

భారతదేశానికి సోవియట్ ఇంజనీర్లు

మాస్కో, సెప్టెంబరు 4

భిలాయ్ మెటలర్జికల్ కర్మాగార విస్తరణకు సంబంధించిన పథకాన్ని భారతీయ ప్రవీణులతో కలిసి పరిశీలించడంకోసం సోవియట్ ఇంజనీర్ల బృందం ఒకటి నేడు విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరింది.

సోవియట్ ఆర్థిక సాంకేతిక సహాయంతో పదిలక్షల టన్నుల ఉత్పత్తిశక్తిగల ఉక్కు మిల్లును భిలాయిలో కట్టిన సంగతి పాఠకులకు విదితమే. 1960 ఫిబ్రవరి 12వ తేదీన భారత, సోవియట్ ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందంలో యీ ఉక్కుకర్మాగార ఉత్పత్తిశక్తిని ఏటా 25,00,000 టన్నులకు పెంచడానికి సోవియట్ సహాయపడాలన్న అంశాన్నికూడా పొందుపరచారు.

ఇప్పుడు మాస్కోలో తయారైన పథకాల ప్రకారం భిలాయిలో ఇంకో రెండు బ్లాస్ట్ ఫర్నేసులను కడతారు. వీటికి శక్తి 1719 ఘనపుటడుగులు.

ఇవిగాక ఇంకా నాలుగు ఓపెన్ హెర్త్ ఫర్నేసులను నిర్మించాలనీ, రోలింగు మిల్లులు, ఇనుపరాయి గనులను విస్తరించాలనీ కూడా ఒప్పందంలో అనుకొన్నారు. కొత్త కోక్ ఓవెన్లను కడతారు.

ఈ విధంగా విస్తరణ జరిగినప్పుడు అవసరమయ్యే ప్రధాన యంత్రాలను సోవియట్ దేశమే సప్లయి చేస్తుంది. ఆసియాలో అతిపెద్ద ఉక్కు కర్మాగారాలలో భిలాయి కర్మాగారంకూడా ఒకటి అవుతుంది.

గత ఒకటిన్నర మాసాలుగా బీహార్ రాష్ట్రంలోని షాహాబాద్‌లో కలరావల్ల 100 మంది చనిపోయారు.

వోటర్ల నమోదుకు రుసుముతీసుకోరాదు

ప్రజాప్రాతినిధ్యచట్ట సవరణబిల్లుపై లోక్‌సభ చర్చలో శ్రీమతి రేణూచక్రవర్తి సవరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

వోటర్ల జాబితాలను ప్రకటించిన పిమ్మట వోటర్లుగా చేరగోరేవారినుండి ప్రస్తుతం ఒక రూపాయి వసూలు చేస్తున్నారనీ, ఈ రుసుము తీసుకోకుండానే వోటర్లను నమోదు చేయాలనీ కమ్యూనిస్టుసభ్యురాలు శ్రీమతి రేణూచక్రవర్తి నేడు లోక్‌సభలో ప్రజాప్రాతినిధ్య చట్టం సవరణబిల్లుపై క్లాజువారీచర్చ సందర్భంలో ఒక సవరణ ప్రతిపాదించారు.

అనేకమంది వోటర్లు ముఖ్యంగా వ్యవసాయ కార్మికులను వోటర్లుగా నమోదు చేయకుండా వదిలివేయడం మామూలనీ వీరు తిరిగి వోటర్లుగా చేరడంలో అడ్డంకులు కల్గించరాదనీ శ్రీమతి రేణూ అన్నారు.

న్యాయశాఖా ఉపమంత్రి శ్రీ హజర్నవీస్ మాట్లాడుతూ శ్రీమతి రేణూ ప్రతిపాదనతో ఏకీభవించడంలేదన్నారు. అంతకు క్రితమే మహిళా సభ్యురాలు పట్టుపట్టిన ప్రకారం ఒక రూపాయి రుసుమును అర్ధరూపాయకు తగ్గించడమయినదన్నారు.

శ్రీమతి రేణూచక్రవర్తి మరో సవరణ కూడా ప్రతిపాదిస్తూ, రెండు సంవత్సరాలు శిక్ష విధించబడిన వారు ఎవ్వరూ అభ్యర్థిగా నిలబడటానికి వీల్లేదన్న నిబంధన ప్రతిపక్షాల ప్రయోజనాలను భంగపరుస్తుందన్నారు. మనకు స్వాతంత్ర్యంవచ్చిన తరువాత రాజకీయ కార్యకర్తలను శిక్షాస్మృతి క్రింద శిక్షలు విధించడం పరిపాటి అయిందనీ, అటువంటి సందర్భంలో యీ నిబంధన వీరందరికీ అన్యాయం చేస్తుందనీ అన్నారు. అవినీతి, లంచగొండితనం మొదలైన నేరాలకు శిక్ష విధించబడినవారికి మాత్రమే ఈ నిబంధన వర్తించేటట్లు చూడాలన్నారు.

న్యాయశాఖా ఉపమంత్రి ఈ సవరణకు కూడా తాము అంగీకరించడంలేదన్నారు అవినీతి, లంచగొండితనాలను నిర్వచించడం కష్టమన్నారు.

రాయలసీమ క్షామ నివారణ యత్నాల పరిశీలనలు

హైదరాబాద్, సెప్టెంబరు 4

రాయలసీమలో అన్నికాలాలలోనూ తాండవించే క్షామాన్ని తొలగించడానికి తీసుకోవలసిన శాశ్వత చర్యలను గురించిసమాలోచించడానికి త్వరలోనే ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వాల ప్రతినిధులుసమావేశంకాబోతున్నారు.

ఈ విషయాన్ని నేడిక్కడ జరిగిన పత్రికాగోష్ఠిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చెప్పారు. ఈసందర్భంలో భారత ప్రభుత్వం రూపొందించిన కొన్ని పథకాలను గురించి చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం పంపిందని చెప్పారు. ఈ చర్చలు ఒక నెల రోజులలో జరుగవచ్చునన్నారు.

కృష్ణాజిల్లా బంజరు సాగుదార్లమహాసభ

6 వ తేదీన నూజివీడులో

నూజివీడు, సెప్టెంబరు 4

కృష్ణాజిల్లా బంజరుసాగుదార్ల మహాసభ సెప్టెంబరు ఈనెల 6వ తేదీన నూజివీడులో జరుగుతుంది. శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు మహాసభను ప్రారంభిస్తారు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక నాయకులు, శాసనమండలి సభ్యులు శ్రీ గుంటూరు బాపనయ్య, శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు తదితర రైతు, వ్యవసాయ కార్మిక నాయకులు మహాసభకు హాజరవుతున్నారు. బంజరు సాగుదార్ల ప్రతినిధుల సమావేశం 6వ తేదీపగలు 12 గంటలకు జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు వూరేగింపు, బహిరంగసభ జరుగుతాయి.

వెనిస్ చలనచిత్ర ఉత్సవం బహుమతులు

వెనిస్, సెప్టెంబరు 4

వెనిస్ చలనచిత్రోత్సవంలో ఉత్తమ చిత్ర బహుమతి "లాఏనీ డెర్నియార ఎ మారియన్‌బాద్" అనే ఫ్రెంచి చిత్రానికి లభించింది.

ఉత్తమనటనకు సుజాన్ ఫ్లోన్ అనే ఫ్రెంచి నటికి బహుమతి లభించింది.

అలెగ్జాండర్ అలోవ్, వ్లాదిమిర్ నౌమోవ్ అనే ఇద్దరు యువదర్శకులకు అంతర్జాతీయ జూరీ బహుమతి లభించింది. వీరు ప్రథమంగా నిర్మించిన "ప్రపంచంలో ప్రవేశించినవానికి శాంతియగుగాక" అనే చిత్రం జూరీ ప్రశంసకు పాత్రమైంది.

గ్వాలియర్, సెప్టెంబరు 4

భింద్ జిల్లాలోని సారాగ్రామంలో గతరాత్రి మధ్యప్రదేశ్ పోలీసులు భగవాన్‌సింగ్ అనే బందిపోటును కాల్చివేశారు. భగవాన్‌సింగ్ పేరు మోసిన లచ్చి బందిపోటు ముఠాకు చెందినవాడు.

జనాభానుబట్టి నగరాల తరగతి

కేంద్ర ఉద్యోగులకు ఎలవెన్సు విచ్చే విషయంలో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు గ్రాంట్లు, ఎలవెన్సులుయిచ్చేవిషయంలో వారు నివసించే నగరాల తరగతి విభజన, జనాభానుబట్టి నిర్ణయించాలని వేతనాల కమిషన్ సిఫారసు చేసింది ఈ సిఫారసును కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. లోక్‌సభ ప్రశ్నోత్తరాలసమయంలో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తంగమణి ప్రశ్నకు పైసమాధానం యిచ్చారు.

ఇజ్రాయిల్‌కు చెందిన "బ్రిటానియా" విమానం ఇంజన్లలోనిప్పంటుకొన్నా, వైమానికుడు అందులోని 64 మంది ప్రయాణీకులను సురక్షితంగా క్రిందికి దించాడు.

పంజాబు అరెస్టులు

అధికార దుర్వినియోగానికి తార్కాణమని రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

కమ్యూనిస్టులు మతతత్వాన్ని బలపరచుతున్నారనడంకంటె పచ్చిఅబద్ధం మరొకటి ఉండబోదనీ, పంజాబులో నేడు విచ్చలవిడిగా కమ్యూనిస్టు ప్రముఖ నాయకులను అరెస్టు చేస్తూండటంబట్టి అధికారాన్ని ఏవిధంగా దుర్వినియోగపరుస్తారో ప్రత్యక్షంగా చూడవచ్చునని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త నేడు రాజ్యసభలో విమర్శించారు.

భారతీయ శిక్షాస్మృతి కొత్త సవరణ బిల్లుపై నేడు ప్రారంభమైన చర్చ సందర్భంలో శ్రీ భూపేష్‌గుప్త పైవిధంగా అన్నారు.

ప్రజలలో వివిధ గ్రూపులవారిమధ్య శత్రుత్వం రెచ్చగొట్టే వారిని శిక్షించడానికై భారత శిక్షాస్మృతికి ప్రతిపాదించిన కొత్తసవరణను మైనారిటీ భాషలవారి న్యాయమైన హక్కులను అణచివేయడానికి దుర్వినియోగ పరుస్తారేమోనని తమ పార్టీ భయపడుతున్నట్లు శ్రీ భూపేష్‌గుప్త తెలియజేశారు.

వివిధ తరగతుల ప్రజలలో శత్రుత్వం రెచ్చగొట్టినందుకు శిక్ష విధించే విషయంలో మతం, జాతి, కులం, వర్గంతోబాటు భాషను కూడా చేర్చరాదని శ్రీ భూపేష్‌గుప్త ఆక్షేపణ తెలియజేశారు

జాతీయ సమైక్యతా సమస్యను అఖిలపక్ష స్థాయిలో పరిష్కరించాలని తమ పార్టీ కోరుతూంటే ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం ఏకపక్ష దృష్టితో వ్యవహరించుతూందని అన్నారు.

ప్రభుత్వ పరిపాలనా నిర్వహణలోనూ, వర్తక, వ్యాపారరంగాలలోనూ ముస్లిములపట్ల వివక్షణచూపబడుతోందని శ్రీ భూపేష్‌గుప్త విమర్శించారు. మైనారిటీ భాషలవారు, వెనుకబడినతరగతులు యితర మైనారిటీల విషయాన్ని ఉమ్మడి దృష్టితో పరిష్కరించాలన్నారు. మైనారిటీల హక్కుల రక్షణకు ప్రభుత్వం మైనారిటీల కమిషన్ నియమించిఉండవలసిందన్నారు

ప్రభుత్వం ప్రతిష్ఠకోసం పాకులాడుతోందని తారాసింగ్

అమృతసర్, సెప్టెంబరు 4

మధ్యవర్తిత్వం ద్వారా పంజాబీ సుబా సమస్యను పరిష్కరించడానికి తాను ప్రభుత్వానికి మరో అవకాశం యిచ్చాననీ, కాని ప్రభుత్వం ప్రతిష్ఠకోసం పాకులాడుతూ ఈ కోర్కెను నిరాకరిస్తుందనీ మాస్టర్ తారాసింగ్ నేడిక్కడ అన్నారు.

"నాకు సంబంధించినంతవరకూ నా వర్గాన్ని ఎన్నటికీ అధైర్యంపాలు చేయను" అని ఆయన అన్నారు.

"ప్రభుత్వం మీ సూచనకు సుముఖంగాలేదని తొలివార్తలు" అనిపత్రికా విలేకరులు మాస్టర్ తారాసింగ్‌తో చెప్పినమీదట ఆయన పైవిధంగా అన్నారు. ఇంకా ఇలా అన్నారు: "ఈ వార్త నిజమైతే ప్రభుత్వం చాలా అహంకార ధోరణిలో ఉన్నట్లు తేలుతోంది. ఈ వైఖరిని వారు మార్చుకోక తప్పదు.

"పంజాబీసుబా మా హక్కు, సిక్కుల జీవన్మరణసమస్య."

పంజాబీసుబా సమస్యకంటే, మీ ప్రాణం సురక్షితంగా ఉండాలన్న సమస్యే ఇప్పుడు ప్రజలను ఎక్కువగా వేధిస్తూంది అని ఒక విలేఖరి తెలిపాడు.

అందుమీదట శ్రీ తారాసింగ్ "సిక్కులందరికీ ఎంతోప్రాణప్రదమైన సమస్యగా తయారైన ఒక లక్ష్యం కోసం నేను పోరాడుతున్నాను. ఒకవేళ నేను మరణించినా, నా సిక్కు ప్రజ మరణించదు. వారు సగౌరవమైన జీవితం గడపాలని నేను కోరుతుంటున్నాను" అన్నారు.

నిరాహారదీక్ష విరమించడానికి షరతులు ఎందుకు పెడుతున్నారు? అని అడుగగా, "నేను హేతుబద్ధంగా లేనని భావితరాలవారు అనడానికి ఎంతమాత్రం అవకాశం యివ్వరాదనే నేను ఆ విధంగా చేస్తున్నాను" అన్నారు.

ప్రధాని నెహ్రూ నియంతవలె వ్యవహరిస్తున్నారు. అంత బాధ్యతాయుతస్థానంలో ఉండి అంత అహేతుకంగా ఉన్నవారిని నేను ఎప్పుడూచూడలేదు" అన్నారు.

ఐరాస కార్యదర్శి పదవి

తటస్థ దేశానికి యివ్వాలని ఇండొనేషియా

బెల్గ్రేడ్, సెప్టెంబరు 8

దక్షిణాఫ్రికా శ్వేత ప్రభుత్వం దేశంలో వర్ణవివక్ష విధానాలను విడనాడగొట్టేందుకై ఆ దేశానికి వ్యతిరేకంగా రాజకీయ, ఆర్థిక దిగ్బంధనాలు విధించాలని కోరుతూ ఇండొనేషియా తటస్థ దేశాల ప్రణాళిక పేరుతో ఒకముసాయిదాను ప్రతిపాదించింది.

ఐరాస ప్రధాన కార్యదర్శి పదవిని, ఉపకార్యదర్శుల, సలహాదార్ల పదవులకూ ప్రత్యేకంగా తటస్థ దేశాలకు చెందిన వారికే యివ్వాలని కూడా ఇండొనేషియా ముసాయిదా ప్రణాళిక కోరింది.

సహారాపై అల్జీరియా సార్వభౌమాధికారం

తటస్థదేశాల సభలో ప్రధాని ఖెడ్డా ప్రకటన

బెల్గ్రేడ్, సెప్టెంబరు 4

"మా ప్రజలు తమ దేశ ప్రాదేశిక సమైక్యతను, సహారాపై తమ సార్వభౌమాధికారాన్ని ఎన్నడూ త్యజించరు" అని ఇక్కడ జరుగుతున్న తటస్థదేశాల సభలో ప్రసంగిస్తూ, అల్జీరియా ప్రధాని బెన్ యూసుఫ్ ఖెడ్డా నేడు ప్రకటించారు.

ఫ్రెంచిప్రభుత్వంతో సంప్రతింపులు తిరిగి సాగించడానికి అల్జీరియా ప్రభుత్వం సిద్ధంగా వున్నదనీ, అయితే ఇందుకు అవసరమైన వలసపాలన విసర్జనకు తగు ప్రతిపాదనలను చేయడానికి ఫ్రెంచి ప్రభుత్వం తయారు కావాలనీ అన్నారు.

"అల్జీరియా ప్రజలతోసహా వలసపాలనక్రింద క్రుంగుతున్న ప్రజలందరూ స్వాతంత్ర్యం పొందగలగడానికి వారికి సహాయపడేందుకు యీ బెల్గ్రేడ్ మహాసభ నిశ్చితమైన పద్ధతులను చేపట్టాలి.

"ఈ విషయంమీద మేము కూడా కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలు చేస్తాం.

"ఈ వలస పెత్తనాన్ని అల్జీరియా వదిలించుకొన్న తర్వాత అల్జీరియా దేశం తటస్థ వైదేశికవిధానాన్ని అనుసరిస్తుంది తన యీపోరాటంలో సహాయపడిన అందరి ప్రజలతోనూ - ఫ్రెంచి ప్రజలతో సహా — అందరితోనూ తన సంబంధాలను పెంపొందించుకుంటుంది. ఎందుచేతనంటే యీనాడు విదేశీనిర్బంధపాలనకు వ్యతిరేకంగా మేము సాగిస్తున్న పోరాటంలోలాగానే రేపు స్వాతంత్ర్యానంతరం మా దేశాభివృద్ధికి సాగించే కృషిలోకూడా మా ప్రధాన ఆశయం శాంతి, మానవ విముక్తి మాత్రమే కాగలవు" అని చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షల వాయిదా సూచన

రష్యాకు పశ్చిమరాజ్యాల బెదరింపు

లండన్, సెప్టెంబరు 4

వాతావరణంలో అణ్వస్త్రపాటవ పరీక్షలను నిశ్చితంగా వాయిదా వేయాలని నిన్న అమెరికా, బ్రిటన్ దేశాలు సంయుక్తంగాచేసిన ప్రతిపాదనను సోవియట్ దేశం ఒక వారంరోజులలోగా అంగీకరించకపోతే ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకొంటామని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడొక బెదరింపు చేశాడు.

అయితే సోవియట్ యూనియన్ అంగీకరిస్తుందని బ్రిటన్ ఆశిస్తున్నదని కూడా అన్నాడు.

రాయిటర్ విలేకరి ఇంకా ఇలా తెలియజేశారు:

నిత్యంజరిగే పత్రికాగోష్ఠిలోఈప్రతినిధి మాట్లాడుతూ "రష్యాకూడాఆమోదిస్తే వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరగకుండా ఎల్లకాలం వుండడానికి, అలాంటి పరీక్షలను కనిపెట్టే యంత్రాంగం కోసం వేచియుండకుండా ఆ పరీక్షలను నిలిపివేయడానికి" అమెరికా, బ్రిటన్లు అంగీకరించాయని అన్నారు.

ఇలాంటి ప్రతిపాదన చేసినప్పుడు అలా జరిగే పరీక్షలను కనిపెట్టడానికి అవసరమైన తమ వద్దనున్న సాధనాల మీదనే ఆధారపడ్డామని తెలియజేశాడు.

తమ ప్రతిపాదన వచ్చే శనివారం వరకూ అమలులో వుంటుందన్నాడు.

సమగ్ర నిరాయుధీకరణకు అగ్రరాజ్యాల సంభాషణలు

ప్రధాని నెహ్రూచేసిన విజ్ఞప్తిని బలపరచాలని ఆసియా - ఆఫ్రికా సంఘీభావ సంఘంపిలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించేందుకు, నిరాయుధీకరణకు అగ్రరాజ్యాలు వెంటనే సమావేశం కావాలని బెల్‌గ్రేడ్ నుండి ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తిని బలపరుస్తూ ఆసియా - ఆఫ్రికాదేశాల సంఘీభావసంఘం నేడు ఒక ప్రకటన చేసింది

ప్రకటన ఈ విధంగా ఉంది :

"అగ్రరాజ్యాలు వెంటనే సమావేశం కావాలన్న శ్రీ నెహ్రూ విజ్ఞప్తిని మేము బలపరుస్తున్నాము. అణ్వాయుధ ప్రయోగాలను తిరిగి ప్రారంభించాలని సోవియట్ నిర్ణయించినందుకు ఈ సంఘం తన గాఢ విచారాన్ని వ్యక్తంచేస్తున్నది. అయితే అదే సమయంలో అన్నిరకాల అణు ప్రయోగాలను తక్షణం నిషేధించాలనే తన కోర్కెను పునరుద్ఘాటించుతోంది.

ఆఫ్రికా ప్రజాభిప్రాయాన్ని ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఉల్లంఘించి ఫ్రాన్సు అణు ప్రయోగాలను సహారాలో కొనసాగించింది. అమెరికా కొత్త ప్రయోగాలకు సంసిద్ధం అవుతుంది. ఈవిధంగా అణుప్రయోగాలను కొనసాగించడం ఈ తరం ప్రజల ఆరోగ్యానికి, జీవితానికేగాక వచ్చేతరాల వారికి కూడా చాలా హానికరం.

ఈనాడు అంతర్జాతీయ పరిస్థితి ఎంతో విషమంగా ఉందని బెల్గ్రేడ్ మహాసభలో పాల్గొన్న ప్రతిఒక్కరూ నొక్కి చెబుతూ ఉన్నారు.

ఆయుధాలఉత్పత్తి, రోజురోజుకూ మరింత భయంకర మారణాస్త్రాల తయారీ, అట్లాంటిక్ కూటమి రాజ్యాలు అవలంబించుతున్న పద్ధతులు, ఎన్నడూ కనీవినీ ఎరుగనంతగా ఆయుధీకరణ, అంగోలా తదితర చోట్లవలె వలస తత్వాన్ని కొనసాగించడానికి జరుగుతున్న యత్నం, యుద్ధస్థావరాల నిర్మాణం, బిజెర్టాలోవలె అట్టి స్థావరాలను ఎత్తివేయడానికి నిరాకరణ, యితర దేశాల అంతరంగిక విషయాల్లో సామ్రాజ్యవాదుల జోక్యం మొదలైన సమస్యల ఫలితంగా నేడు అంతర్జాతీయ పరిస్థితి ఎంత విషమంగా తయారైందో ప్రతిఒక్కరూ నొక్కిచెబుతున్నారు.

అందుచేత భారతదేశంలో ప్రజలందరూ పార్టీ విభేదాలు లేకుండా సమగ్ర నిరాయుధీకరణ జరగాలనీ, అత్యున్నత స్థాయిలో సంభాషణలు ప్రారంభించాలనీ, దేశవ్యాపితఆందోళన చేయాలనీ ఈ సంఘంవారు విజ్ఞప్తి చేస్తున్నారు. (వి. వి.)

పంజాబీ సుబా:

మధ్యవర్తిత్వానికి కేంద్రం నిరాకరణ

కాంగ్రెస్‌పార్లమెంటరీపార్టీ సమావేశంలో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

పంజాబీ సుబా సమస్యపై మధ్యవర్తిత్వ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించే సమస్యే లేదని ఆర్థికమంత్రి శ్రీమొరార్జీ దేశాయి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

"ఈ సమస్యను గతవారం పార్లమెంటు ఉభయసభలూ చర్చించాయి. ప్రధాని నెహ్రూ వివరించిన విధంగా ప్రభుత్వవిధానం స్థిరంగా నేవుంటుంది" అన్నారు. పూర్తిగా అంతరంగిక సమస్య అయిన ఈ విషయంలో ఐరాసకు వెళ్ళాలనడం ఎంతమాత్రం ఉచితంకాదు" అని అన్నారు.

సంప్రతింపులపై తటస్థ దేశాల మధ్య విభేదాలు?

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 4

ప్రపంచంలో ఉద్రిక్తతలను తగ్గించే విషయమై అగ్రరాజ్యాలకు విజ్ఞప్తిచేయడంమీద, మహాసభ తరఫున మాస్కో, వాషింగ్టన్ నగరాలకు రాయబారం నడిపే విషయంమీద యిక్కడ జరుగుతున్న 25 తటస్థదేశాల సభలో విభేదాలు ఉత్పన్నమైనాయి.

బుధవారంనాడు మాస్కో వెళుతున్న ప్రధాని నెహ్రూ కార్యక్రమాన్ని అవకాశంగా తీసుకొని యీ మహాసభతరఫున సోవియట్ ప్రధానికి విజ్ఞప్తిని అందజేసే బాధ్యతను ఆయనకు అప్పగించాలని బర్మా ప్రధాని యూనూ సూచించారు. ఈ సమస్యను చర్చించడానికి నిన్న ఉదయం ఆరుగురు నాయకుల (శ్రీ నెహ్రూ, డాక్టర్ సోకర్నో, డాక్టర్ నుక్రుమా, మార్షల్ టిటో, అధ్యక్షుడు నాజర్, ఊనూ కలిసిన) సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఆ తర్వాత కొంతసేపటికి మొట్టమొదట యీ అభిప్రాయం వ్యక్తమైనప్పుడు గతసంవత్సరంలో జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న రాజ్యాల అధిపతులందరితోనూ కూడిన ఇంకొక సమావేశాన్ని అధ్యక్షుడు నాజర్, డా॥ సోకర్నోలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాస్కో, వాషింగ్టన్ నగరాలు రెంటికీ రెండు ప్రతినిధివర్గాలను పంపాలనీ, ఆ ప్రతినిధివర్గాలలో ఒకరికంటే హెచ్చుమంది వుండాలనీ కూడా సూచించారు.

ఈ సమావేశానికికూడా ప్రధాని నెహ్రూ హాజరైనారు. కాని ప్రధాని యూనూనుమాత్రం ఆహ్వానించలేదు.

ఘనా అధ్యక్షుడు డా॥ న్క్రుమా రష్యాలో విశ్రాంతి తీసుకుంటున్న తన కుటుంబంవారిని స్వదేశానికి తీసుకుపోవడానికి సోవియట్ దేశం ఎటూ వెళుతున్నారు గనుక ఆయన కూడా ప్రధాని నెహ్రూతో కలిసి మాస్కోకు వెళ్ళి యీ రాయబారంలోచేరాలనీ, అలాగే వాషింగ్టన్ నగరానికి అధ్యక్షుడు సోకర్నో, మాలి అధ్యక్షుడు మోడిబో కీటాలు కలిసి ఒక ప్రతినిధివర్గంగా వెళ్ళాలనీ నాజర్-సోకర్నో గ్రూపువారు సూచిస్తున్నారు.

ఈపరిణామాలు ప్రధాని నెహ్రూ, ప్రధాని యూనూలు ఇద్దరికి ఇబ్బంది కలిగిస్తున్నాయి.

ఇక అగ్రరాజ్యాలకు పంపే విజ్ఞప్తిని యీ మహాసభలో ఒక ప్రత్యేక ప్రకటనగా వుంచాలని భారతదేశం చేసిన ప్రతిపాదనను కూడా యీ సభలో పాల్గొంటున్న అనేక ప్రతినిధివర్గాలు

(మిగతా 6వ పేజీ 6వ కాలంలో)

రష్యాలో అమెరికా గూఢచారి అరెస్టు

లండన్, సెప్టెంబరు 4

అమెరికా పౌరుడొకడు గూఢచారి పనిచేస్తున్నందుకు అరెస్టయ్యాడని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

ఇతడు సైనికప్రాధాన్యంగల స్థలాల ఫొటోలు తీస్తుండగా సోవియట్ రక్షణ భటులు అరెస్టు చేశారని ఆ ప్రకటన తెలిపింది.

ఈ అమెరికా వాని పేరు మాకినాన్. సోవియట్ దేశానికి పశ్చిమ బెర్లిన్ నుండి వచ్చాడు; యుక్రేనియన్ రాష్ట్రంలో కారులోపర్యటిస్తున్నాడు

ఇతడిని పట్టుకున్న తర్వాత అతడి నడుముకు ఒక బెల్టువున్నదనీ, దానిలో చాలా ఫిల్ములూ, గూఢచారిత్వాన్ని తెలిపే వివరాలు వ్రాసుకున్న ఒక నోటుబుక్కు దొరికాయనీ మాస్కో రేడియో తెలిపింది.

ఇప్పు డితడిని యుక్రేనియన్ శిక్షాస్మృతి ప్రకారం విచారిస్తారని ఆ రేడియో ప్రకటించింది. ఇతని పూర్తి పేరు మార్విన్ విలియం మాకినాన్.

ఇతడు పశ్చిమ బెర్లిన్ విశ్వవిద్యాలయంలో ఒక విద్యార్థి, ఇతనిని అమెరికా గూఢచారి శాఖలో చేర్చుకొని సోవియట్ దేశాలకు ప్రత్యేకంగా పనిచేయించడానికి పంపారు. ఇతనిని ప్రశ్నిస్తున్న అధికారులతో తాను సోవియట్ రక్షణ స్థావరాలకు సంబంధించిన సమాచారం సేకరించి సోవియట్ చట్టాలను ఉల్లంఘించానని ఒప్పుకొన్నాడు.

బెల్గ్రేడ్ సభలో ముసాయిదా ప్రకటన

బెల్గ్రేడ్, సెప్టెంబరు 4

తటస్థరాజ్యాలవారు నేటి సమావేశంలో ఆరేడు పేజీలున్న ముసాయిదా పత్రాన్ని తయారుచేశారనీ, ఇందులో మహాసభ తీర్మానాలను పొందుపరచారనీ తెలుస్తున్నది.

ఈ పత్రాన్ని యుగోస్లావియా తయారుచేసినముసాయిదామీద ఆధారపడి తయారుచేశారు. ఇప్పుడు దీనిని మహాసభలో ఉపయోగిస్తున్న ఇంగ్లీషు, ఫ్రెంచి, అరబిక్, స్పానిష్ భాషలలోకి తర్జుమా చేస్తున్నారు.

మహాసభపత్రంలో యీ క్రింది తీర్మానాలు వుంటాయని అంటున్నారు:

1. వలస విధానం, జాత్యహంకారం.
2. సంపూర్ణ సమగ్ర నిరాయుధీకరణ; అణ్వస్త్రాల నిషేధం.
3. ఐరాస వ్యవస్థలో సంస్కరణలు; భద్రతా సంఘంలోనూ, ఇతర ఐరాస విభాగాలలోనూ తటస్థదేశాలకు హెచ్చు ప్రాతినిధ్యం.
4. ఐరాసలో చైనాకు సభ్యత్వమివ్వడం; ఇక్కడకు వచ్చిన ప్రతినిధులందరూ దీనిని అంగీకరిస్తున్నారు.
5. శాంతియుత సహజీవనం.

చెవిటివాళ్ళకు శ్రవణ యంత్రాలు

హైదరాబాద్, సెప్టెంబరు 4

చెవిటివాళ్ళకు వినిపించేలా చేసే యంత్రాలనుఅమ్మకంపన్ను నుండిమినహాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీచేసింది.

అమెరికాచర్యకు జపాన్ రైతుల ప్రతిఘటన

టోకియో, సెప్టెంబరు 8

అమెరికా నౌకాసేనలు ఉత్తర పూజీప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికపై ప్రయోగార్థంజరిపే కాల్పులను నిరోధించే నిమిత్తం కొంతమంది జపాన్ రైతుల సత్యాగ్రహదళం రేపు పైనిర్ణీతప్రాంతానికి వెళ్ళనున్నది.

Phone { Office 2379
{ Factory : 34061 ESTD. 1949 Grams SCIENHO

SCIENTIFIC
ENGINEERING HOUSE PRIVATE LTD.,
BASHEER BAGH, HYDERABAD - A P
Factory — Industrial Estate, Sanatnagar, Hyd-18.
Manufacturers of
Drawing, Surveying & Mathematical Instruments



8" Internal focussing tilting level
14" External focussing level
12" Internal focussing level
Reversible level, Cushion level
Y level, Prismatic Compass Pentagraphs
Planimeter, Drafting Machines
Brass parallel rulers, etc etc
On rate contract of —
**Andhra Pradesh & Maharashtra
Governments & Suppliers All Over India**

కారంచేడు

కారంచేడు నవ్యకళా సమితి సమావేశమై క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు. శ్రీ కె. రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు. శ్రీ డి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి: శ్రీ జి రామేశ్వరరావు, ఆర్గనైజరు. శ్రీ ఎస్. ఖాశింసాహెబ్, కోశాధికారి. శ్రీ వై. లక్ష్మీనారాయణగార్లు. అక్టోబరు ఆఖరువారంలో సమితి ద్వితీయ వార్షికోత్సవం జరుపుటకు తీర్మానించారు.

రేడియో

గురువారం, సెప్టెంబరు 7

శక 1883 భాద్రపద 16

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 భక్తిరంజని · ఆరాధన (రవీంద్రుని గీతావళి); 6-55 ప్రసార విశేషాలు; 7-0 తె. వా; 7-15 నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 11-30 లలిత సంగీతం; 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 వీణ; 12-30 కార్మికుల కార్యక్రమం (హై. వి); 1-0 నాదస్వరం, 1-30 రేడియో [illegible]; 1-50 తె. వా; 2-0 ప్రసారసమాప్తి.

సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా, 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 హై ఎ వలె; 7-45 మ. బి. వలె; 8-30 ఢిల్లీనుండిరిలే; 8-40 లలిత సంగీతం; 9-0 ఆం. వా, 9-15 ఫిల్మ్‌సంగీతం; 9-30 రవీంద్రుని 'లెట్ మై కంట్రీ అవేక్'కు (తెలుగు రూపకం), 10-0 సంగీత నాటికా గీతాలు; 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ.

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 భక్తిరంజని; 6-55 కార్యక్రమ వివరణ; 7-0 తె. వా; 7-15 విజయవాడవలె; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా, 8-30 సంగీత పరిచయం; 8-45 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (వి వి); 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ); 12-30 కార్మికుల కార్యక్రమం, 1.0 శ్రీ సంసార్ (ఉర్దూ); 1-30 విజయవాడ వలె; 1-50 తె వా; 2-0 హై. బి వలె; 2-10 ఉ. వా; 2-20 హై. బి. వలె; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయవార్తలు; 6-15 మరాటీ శ్రోతలకు, 7-0 తె. వా, 7-15 కలం - ఏ - షేర్, 7-30 టాగూర్ కవిత్వ ప్రశస్తి: పి. నారాయణరెడ్డి ప్రసంగం; 7-40 విరామ సంగీతం; 7-45 కవ్వాలీస్ (మ. బి వి); 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతం; 8-45 ఖయాల్; 9-0 ఆం. వా, 9-15 ఉ. వా; 9-30 జాతీయ రూపక కార్యక్రమం (వి. వి); 10-0 ఖయాల్; 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

49.02 మీ (6120 కిలో సై)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 8-45 ప్రసార సమాప్తి.

40.02 మీ (7140 కిలో సై)

మధ్యాహ్నం: 11-40 హై. ఎ. వలె, 12-10 కవ్వాలిస్, 12-10 హై. ఎ. వలె; 1-0 వీణ, 1-30 హై. ఎ. వలె; 2-0 తేరనామా, తిరుప్పావై; 2-30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలో సై)

సాయంత్రం: 6-0 హై. ఎ. వలె; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హై. ఎ వలె; 9-0 ఆం వా, 9-15 లలిత్ సంగీత్; 9-30 హైద్రాబాద్ ఎ. వలె, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలో సై)

ఉదయం: 6-45 మంగళగానం; 7-0 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 మ. ఎ, వలె, 8-0 ఆం. వా; 8-15 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలో సై)

మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం (తమిళం); 12-30 మ. ఎ. వలె, 1-0 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గానమంజరి; 1-50 తె. వా; 2-0 మధురగీతం; 2-10 మ. ఎ వలె, 2-40 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలో సై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-0 ఆం. వా; 6-15 కార్యక్రమ వివరణ (తమిళం); 6-20 ఎస్. జ్ఞానాంబాల్; 7-0 తె. వా; 7-15 వీణ, వేణువు, 7-45 రాగం, తానం, పల్లవి; 8-30 శ్రోతలు కోరిన పాటలు; 9-0 ఆం. వా; 9-15 బుక్ రివ్యూ; 9-25 వాద్యసంగీతం, 9-30 విజయవాడవలె, 10-0 మ. ఎ. వలె, 10-30 ప్రసార సమాప్తి.

కాంగ్రెసు బురఖా కప్పుకొన్న రాజుల, దేశముఖుల ఎత్తులు

భగ్నంచేయాలని ప్రజాతంత్రవాదులకు మహబూబ్‌నగర్ జిల్లాకమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

పెద్దకొత్తపల్లి, సెప్టెంబరు 3

కాంగ్రెసు బురఖా కప్పుకొని అనేక అక్రమాలు చేస్తూన్న రాజులను, దేశముఖులను వచ్చే జనరల్ ఎన్నికల్లో ఓడించవలసిందిగా ప్రజాతంత్ర వాదులకు మహబూబ్‌నగర్‌జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఇటీవల విజ్ఞప్తి చేసింది

తీర్మానంలో యిలా వుంది:

"మూడవ జనరల్ ఎన్నికలు 1962 ఫిబ్రవరిలో జరగనున్నాయి. ఎన్నికల తేదీలు సమీపించేకొద్దీ జిల్లాలోని రాజకీయవాదుల్లో కలకలం బయలుదేరింది. ప్రత్యేకంగా రాజులు, దేశముఖుల్లో కల్లోలం ఎక్కువైంది.

కాంగ్రెసు బురఖా కప్పుకున్న రాజులు, దేశముఖులు కాంగ్రెసు టిక్కెట్టు సంపాదించినంత మాత్రం చేతనే దేశభక్తులమైపోతామని తలంచుతున్నారు. ఆ కాంగ్రెసు బురఖా వెనకాల ఎన్ని అఘాయిత్యాలు చేసినా చెల్లిపోతాయని వారి నమ్మకం. దేశముఖుల ముఠా జిల్లా పరిషత్తు, కాంగ్రెసు నాయకత్వాలను చేపట్టి జిల్లాలో చేయని ప్రజావ్యతిరేక కార్యక్రమమంటూ లేదు. బ్రతికి ఉన్నవాణ్ణి అడవిలో దాచిపెట్టి, చచ్చినట్టుగా చిత్రించి పోలీసు అధికారులను తప్పుద్రోవలో పెట్టి, అబద్ధాల సాక్ష్యాన్ని సృష్టించి ఆరుగురి అమాయకులను ఉరికంబానికి ఎక్కించేందుకు వీరు ఘోరమైన కుట్ర పన్నారు.

తమపై, తమ అనుచరులపైనున్న లక్షల కొలది బకాయీలను, [illegible] మాఫీచేయించుకొని ప్రభుత్వానికి ఎగనామంపెట్టారు. బావుల త్రవ్వకం పేరుచెప్పి లోన్లు వేయించటానికని, న్యూక్లియస్ కట్టడాలకని మిష చూపెట్టి లక్షలకొలది డబ్బు కాజేశారు. కార్మికుల, ఉపాధ్యాయుల, నాన్‌గజిటెడ్ ఉద్యోగుల, విద్యార్థుల హక్కులను, కోర్కెలను కాలరాశారు. వినోబాజీని మెప్పించటానికి భూదానంలో దానం చేసిన భూమిని రైతుల కివ్వటానికి నిరాకరించారు. సాహుకార్ భూములను దున్నే బీద రైతులకు పట్టాలు కాకుండా అడ్డుపడేశారు. భూమిని సేద్యం చేసుకొనే కౌలుదార్లను వెళ్ళగొట్టి రైతులను భిక్ష మెత్తుకొమ్మన్నారు. తమకు దాసోహమనని ప్రజలను, వారి ఆస్తిని కొల్లగొట్టి దౌర్జన్యంగా పైబడికొట్టి పోలీసులతో పట్టించి తన్నించారు.

పోలీసుచర్య తర్వాత చాలాకాలం వరకు వీరికి ప్రజలఎదుట పడటానికి ధైర్యంలేకుండేది. ఎక్కడనో నాల్గు గోడల లోపల దాగియున్న వీరు విచక్షణా రహితంగా చేస్తున్న కాంగ్రెస్ సభ్యత్వాన్ని వినియోగించుకొని, రాజ్యాంగం యిచ్చిన ప్రజాస్వామిక ఎన్నికలను ఉపయోగించుకొని, డబ్బు, దౌర్జన్యం రెంటినీ ఉపయోగించుకొని కాంగ్రెసు నాయకత్వాన్ని చేపట్టారు. పంచాయతీ బోర్డులను, సమితులను, పరిషత్తులను స్వాధీనం చేసుకుంటున్నారు.

ఈ దొరల గోత్రానికి చెందినట్టి ముఠాయే రాష్ట్రాన్ని గందరగోళ పరుస్తున్నది. కేంద్రాన్ని గగ్గోలు పరుస్తున్నది. రాష్ట్రాభివృద్ధికి కావాల్సిన ప్రణాళికకు తూట్లు పొడుస్తున్నది. కేంద్రంలో ప్రజాస్వామిక ముసుగు అపాయము కల్గించి నియంతృత్వానికి దారితీసే ప్రయత్నం చేస్తున్నది. స్వతంత్ర పార్టీకి చేయూతనిస్తున్నది. మతతత్వ పార్టీలను రెచ్చగొడుతున్నది. అందువలన దేశభ్రష్టాకరమైన యీ పరిస్థితికి కారకులైన యీ దొరల ముఠాను జనరల్ ఎన్నికల్లో రానివ్వకుండాచేయటం ప్రజాతంత్రవాదుల, ప్రజల ప్రధమ కర్తవ్యం. దీర్ఘకాలంగా పోరాడి సంపాదించి స్థాపించుకున్న ప్రజాస్వామికవ్యవస్థను నాశనంచేయటానికి తలపెట్టి కాంగ్రెసు పేరులో వస్తున్న యీ ముఠాను ఓడించటానికి పార్టీ విభేదాలు లేకుండా ప్రజాస్వామికవాదులంతా ఏకంకావాలి చైతన్యవంతులైన ప్రజలు రాబోయే ఈ భయంకర పరిణామాన్ని అరికట్టటానికి బద్ధకంకణులు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం."

బజారు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 5

(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం	
[illegible]	145 0 0
[illegible]	144 0 0
సవరను	93 4 0
వెండి: 100 తులములు	235 0 0
1 తులము	2 6 0
ధాన్యం (కొత్తవి)	
24 నెంబరు	33 0 0
సంకరసన్నాలు	31 0 0
అక్కుళ్లు	28 8 0
మసూరు	,,
బియ్యం (కొత్తవి)	
24 నెంబరు	78 0 0
సంకరసన్నాలు	71 0 0
అక్కుళ్ళు	65/- 66 0 0
మసూరు	,,
అపరాలు	
మినుములు (100 కి)	58 0 0
కందులు (100 కి) 88/-	85 0 0
నల్లపెసలు[మాగాణి]	45 0 0
పచ్చపెసలు 280	42 0 0
సెనగలు(పంజాబ్)928.	89 0 0
[illegible](408) 80/-	82/-
ఉలవలు (100 కి) 88/-	40 0 0
అనుములు (75 కి)	58 0 0
పంచదార(ఉయ్యూరు)	116 4 0
కొబ్బరినూనెడబ్బా1½ మ.	40 8 0
బెల్లం 10 కి.	8 0 0
బెల్లం 11.20 కి. 8 0 0	6 0 0
మిర్చి 10 కి(కొత్త) 15/-	18 0 0
నీరుల్లి ,, 2 15 0	3 15 0
చింతపండు(10కి) 5 8 0	9 0 0
[illegible] ,, మ.	24 0 0
జగ్గయ్యపేట	86 0 0
కోదాడు	76 0 0
వేరుశనగపప్పు[illegible]	24 4 0
[illegible] 160 తులములు	26 12 0
కొబ్బరికాయలు 1000	228 0 0
సంచులు 100	189 0 0
డిటో [illegible]	123 0 0
కట్టలు 2 వ కట్టు	14 0 0
కట్టలు 3 కట్టు	16 0 0

చెరకు రైతులకిచ్చే అడ్వాన్సులపై స్టాంపుడ్యూటీ

రద్దుచేయాలని బోధన్ రైతుసభ విజ్ఞప్తి

హైద్రాబాద్, సెప్టెంబరు 3

చెరకుపండించే రైతులపై ఫ్యాక్టరీ మేనేజిమెంటు యిచ్చే అడ్వాన్సులపై విధించిన అదనపు స్టాంపుడ్యూటీని రద్దు చేయాలని ఫ్యాక్టరీ మేనేజిమెంటును కోరుతూ, నిజామాబాద్‌జిల్లా బోధన్ తాలూకా రైతుల సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం ఆగస్టు 30 వ తేదీన బోధన్ [illegible] హాలులో శ్రీ మేకా పట్టాభిరామయ్యగారిఅధ్యక్షతను జరిగింది. సమావేశానికి తాలూకాలోని వివిధ గ్రామాలనుండి 300 మంది రైతు పెద్దలు, కార్యకర్తలు హాజరైనారు.

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారు సభను ప్రారంభిస్తూ, చెరకు పండించే రైతులపై అనేక పన్నులు విధించి రైతాంగాన్ని ఏవిధంగా క్రుంగదీస్తున్నదీ వివరించారు. ముఖ్యంగా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటు ఈ సంవత్సరం రైతులకిచ్చే అడ్వాన్సులపై విధించిన అదనపు స్టాంపు డ్యూటీ ఎంత అనవసరమైనదో తెలిపి, ఇది రద్దుఅయ్యేవరకూ రైతాంగం తీవ్రమైన ఆందోళన చేయవలెనని వుద్బోధించారు

చెరకు పండించే రైతులవద్ద వసూలు చేస్తున్న సెస్సునిధి రైతాంగపు కనీస సౌకర్యాలకుగూడావుపయోగించటంలేదన్నారు.

నీటి సప్లయిలో జరుగుతున్న అవకతవకలను గురించి, చెరకు ధరను తగ్గించాలని మిల్లు యజమానులుచేసే ఆందోళనను ప్రతిఘటించాల్సిన అవసరాన్ని గురించికూడా మాట్లాడారు.

తదుపరి సమావేశంలో యీ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా అంగీకరించారు.

శాసనసభ ముందున్న భూముల కొనుగోలు హక్కులకు సంబంధించిన బిల్లు ది14-5-57వరకుగాక బిల్లుచట్టమై అమలులోకి వచ్చే దాకా జరిగిన కొనుగోళ్ళన్నింటినీ క్రమబద్ధంచేస్తూ వచ్చే శాసనసభ సమావేశంలో బిల్లును ప్యాస్‌చేయాలి.

ఎరువుల ధరలు, యితరఖర్చులు పెరగటంవల్ల చెరకు పండించే రైతులు ఇప్పటికే అనేక కష్టనష్టాలకు గురిఅవుతున్నారు. కాబట్టి ఏ పరిస్థితులలోనూ చెరకు ధర తగ్గించకుండా వుండేటట్లు ప్రభుత్వం విస్పష్టమైన ప్రకటన చెయ్యాలి

గత చాలా సంవత్సరాలనుండిసాగు చేస్తూ వరి, చెరకు పండిస్తున్న భూములు యిప్పటివరకూ చాలా భాగము ఖుష్కీగానే సర్కారు రెఖల్లో నమోదు అయివున్నవి. అందువల్ల రైతాంగం చాలా చిక్కులను ఎదుర్కొనవలసి వస్తున్నది కాబట్టి మాగాణి సాగుచేసిన భూములన్నీ తరీగా నమోదు చెయ్యాలి.

రైతాంగానికి సంబంధించిన మరికొన్ని తీర్మానాలుకూడా చేయబడ్డవి.

తర్వాత సభాధ్యక్షులు శ్రీ మేకా పట్టాభిరామయ్య, శ్రీ వై. వి. కృష్ణారావు, జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ నర్సారెడ్డిగార్ల ఆధ్వర్యాన 200 మంది రైతాంగం వూరేగింపుగా ఫ్యాక్టరీవద్దకు వెళ్ళి రైతులకు యిచ్చే అడ్వాన్సులపై అదనపు స్టాంపు డ్యూటీ రద్దు చెయ్యాలన్న మెమొరాండం యిచ్చారు. జనరల్ మేనేజరు గ్రామములో లేనందున డిప్యూటీ జనరల్ మేనేజరుకు యిచ్చి, యీ సమస్య ప్రాముఖ్యతను వివరించారు

డైరెక్టర్ల బోర్డుకు వ్రాసి అదనపు స్టాంపు డ్యూటీ రద్దు అయ్యేటట్లు చూస్తానని డిప్యూటీ జనరల్ మేనేజరు వాగ్దానం చేశారు.

వినుకొండ నాగార్జున కెనాల్స్ హెల్త్ఆఫీసరు చర్యలు

వినుకొండ, సెప్టెంబరు 3

గుంటూరుజిల్లా వినుకొండవద్దనున్న నాగార్జునసాగర్ కెనాల్స్ హెల్త్ ఆఫీసరు చర్యలు ఆక్షేపణీయంగా వున్నాయి.

అన్నిస్కీముల్లోనూ ఫీల్డ్ అసిస్టెంట్సును, ఇన్‌స్పెక్టింగ్ కలెక్టర్లకు బేసిక్ వేతనం 30 రూపాయలైతే ఈ స్కీములో 25 రూపాయలే రెండేళ్ళనుండి ఇస్తున్నారు.

పదిరోజులు ముందుగానే సెలవుకు దరఖాస్తు పెట్టుకోవాలని హెల్త్ ఆఫీసరు ఒక నిబంధన పెట్టారు. దరఖాస్తు పెట్టుకొన్నప్పటికి సకాలంలో సెలవు మంజూరుచేసి పంపించడం లేదు. ఏదైనా అత్యవసరమైనపనిమీద ఉద్యోగులు వెళ్ళితే వారిని ఉద్యోగం నుండి తొలగిస్తున్నారు

ప్రమోషన్లు, ఉద్యోగాలివ్వడంలో కులతత్వంతో వ్యవహరిస్తున్నారు

క్రింది ఉద్యోగులకు గృహవసతి చూపించడం తనకేమీ పట్టనట్లు పి. డబ్ల్యు. డి అధికారుల [illegible] వ్యవహరిస్తున్నారు.

ట్రావెలింగు అలవెన్సు బిల్లులను సకాలంలో శాంక్షన్ చేసి పంపించడం లేదు. వీటన్నింటివల్ల అక్కడ పని చేసే ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఇబ్బందులన్నింటిని తొలగించ వలసిందిగా ప్రభుత్వాన్ని ఉద్యోగులు కోరుతున్నారు (వి. వి)

రాయలసీమ గ్రామోద్యోగుల అధ్యక్షవర్గ సమావేశం 9-9-61 తేదీన పగలు 10-30 గంటల నుండి గుంతకల్లు గ్రాండ్ టాకీసులో జరుగుతుంది.

గుంటూరు జిల్లాలో రాజకీయ పాఠశాలలు

గుంటూరు, సెప్టెంబరు 4

తెనాలిలో ఆగస్టు 27, 28, 29 తేదీలలో కమ్యూనిస్టుపార్టీ రాజకీయ పాఠశాల జరిగింది. ఈ పాఠశాలలో కూచిపూడి, చుండూరుబ్లాకులలోని17 గ్రామాలనుండి, తెనాలి పట్టణంనుండి 140 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అధ్యాపకులుగా శ్రీ కొల్లా వెంకయ్య, శ్రీ లావు బాలగంగాధరరావు, శ్రీ బెల్లంకొండ వీరయ్య గార్లు పాల్గొన్నారు.

* * *

వేటపాలెం బ్లాక్ కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు ఆగస్టు 27, 28, 29 తేదీలలో చీరాలలో రాజకీయ పాఠశాల జరిగింది అంతర్జాతీయరాజకీయతీర్మానం, భారత కమ్యూనిస్టుపార్టీ రాజకీయ తీర్మానం, పార్టీ నిర్మాణం మీద క్లాసులు జరిగినవి.

* * *

గుంటూరుజిల్లా పసుమూరులో ఇటీవల బ్లాకు కమ్యూనిస్టు కమిటీ అధ్వర్యాన రాజకీయ పాఠశాల నిర్వహించబడింది. మొదటిరోజు 81 దేశాల కమ్యూనిస్టుపార్టీల ప్రకటనపై జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాదల నారాయణస్వామిగారు, రెండవరోజు ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీమహాసభ తీర్మానాన్ని శ్రీ కొరటాల సత్యనారాయణగారు, ఎన్నికల విభాగానికి సంబంధించి [illegible] శ్రీ కొల్లా వెంకయ్యగారు, మూడవరోజు "పార్టీ నిర్మాణం" పై శ్రీ పమిడిముక్కల లక్ష్మణరావుగారు మాట్లాడారు. 90 మంది నుండి 180 మంది వరకూ విద్యార్థులు హాజరయ్యారు.

* * *

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు పార్టీ తరఫున కొల్లిపరబ్లాకు కమ్యూనిస్టు పార్టీ రాజకీయ పాఠశాల కొల్లిపరలో ఆగస్టు 28, 29, 30 తేదీలలో జరిగింది. అనంతవరం, కొత్తమూడి, వావులూరు, తూములూరు, చివలూరు, కొల్లిపర గ్రామములనుంచి 66 గురు పార్టీ సభ్యులు, 37 గురు సానుభూతిపరులు మొత్తం 103 గురు హాజరయ్యారు. శ్రీయుతులు పెదవల్లి శ్రీరాములు, ఎల్. వి. గంగాధరరావు. బెల్లంకొండ వీరయ్య, పి లక్ష్మణరావు, గార్లు ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు.

కొల్లిపర గ్రామశాఖ [illegible] కాఫీ, భోజనములు ఉచితంగా ఏర్పరచింది. హరిజనవాడ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరులు ఒకరోజు భోజనమేర్పాటు చేశారు.

నూతక్కిలో జిల్లా యువజన మహాసభ

ఆహ్వానసంఘం ఎన్నిక

నూతక్కి, సెప్టెంబరు 4

గుంటూరు తాలూకా నూతక్కి గ్రామంలో ఆగష్టు 30వ తేదీన పంచాయతీ బోర్డు అధ్యక్షుని అధ్యక్షతన గ్రామ యువజన సంఘసమావేశం జరిగినది. సమావేశానికి 80 మంది సభ్యులు హాజరైనారు సమావేశములో నూతక్కి గ్రామంలో నవంబరులో జరుపబోవు గుంటూరు జిల్లా యువజనోత్సవాలను విజయవంతం మొనర్చుటకుగాను సన్నాహాలను, ఆర్థిక పరిస్థితులను చర్చించి ఈ క్రిందివారితో ఒక ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొనటమైనది.

శ్రీ భీమిరెడ్డి రామిరెడ్డి(అధ్యక్షులు), శ్రీయుతులు భీమిరెడ్డి వెంకటరెడ్డి, భీమిరెడ్డి సాంబిరెడ్డి, సాంబిరెడ్డి, అప్పిరెడ్డి శివరామిరెడ్డి (ఉపాధ్యక్షులు), కార్యదర్శి శ్రీ కల్లం లక్ష్మారెడ్డి, సహాయకార్యదర్శులుగా శ్రీయుతులు కల్లూరు కోటేశ్వరరావు, శ్యామల అంజిరెడ్డి, భీమిరెడ్డి కోటిరెడ్డి, కోశాధికారిగా శ్రీ భీమిరెడ్డి సూరారెడ్డిగారలు ఎన్నికైనారు.

సభ్యులు: శ్రీయుతులు ఆళ్ళ రంగారెడ్డి, రావుల శివారెడ్డి, అనుముల బ్రహ్మారెడ్డి, రావుల కృష్ణారెడ్డి, బోళ్ళ సాంబిరెడ్డి, పోదుగుల సాంబిరెడ్డి, బండి రామిరెడ్డి, తాడికొండ రామారావు, కల్లూరి సత్యనారాయణ, భీమిరెడ్డి అచ్చిరెడ్డి, గుదిబండి సుబ్బారెడ్డి, షేక్ బాజీ, భీమిరెడ్డి లక్ష్మారెడ్డి, భీమిరెడ్డి నాగిరెడ్డి, గోవిందు కోటేశ్వరరావు, యేలువోలు గోపయ్య.

తాలూకా గ్రంథాలయ సంఘాధ్యక్షుడుగా కమ్యూనిస్టు ఎన్నిక

మిర్యాలగూడెం, సెప్టెంబరు 3

నల్లగొండజిల్లా మిర్యాలగూడెం తాలూకా పెదవూర బ్లాకు సమితి ఉపాధ్యక్షులు, పెదవూర బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి అయిన శ్రీ ఎం. ఆదిరెడ్డిగారు తాలూకా గ్రంథాలయ సంఘం అధ్యక్షులుగా ఆగస్టు 31 న ఎన్నుకోబడ్డారు.

తాలూకాలో మొత్తం అధ్యక్షులు 75 మందిలోనూ 40 మంది ఎన్నికలకు హాజరయ్యారు.

శ్రీ ఆదిరెడ్డి రజాకారు వ్యతిరేకోద్యమంలో పోరాడారు. ఆరేండ్లు శిక్ష ననుభవించారు. ఆ ప్రాంత ప్రజల అభిమానం చూరగొన్నారు.

* * *

పల్లపట్ల బ్లాకు కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల రాజకీయ పాఠశాలఆగస్టు 27, 28, 29 తారీఖులలో సజ్జావారిపాలెంలో జరిగింది. పాఠశాలకు శ్రీ మాదాలనారాయణస్వామి, శ్రీ కొల్లా వెంకయ్య, శ్రీ పమిడిముక్కల లక్ష్మణరావుగారలు ఉపాధ్యాయులుగా హాజరయ్యారు. పదమూడు గ్రామాలనుంచి 40 మంది సభ్యులు, 30 మంది సానుభూతిపరులు హాజరయ్యారు.

బ్లాకు కమిటీ సభ్యుడు శ్రీ నర్రా వెంకటేశ్వర్రావుగారి నాయకత్వాన సజ్జావారిపాలెంలోను, పమిడిపర్రులోను రు 100 లు, 30 మానికలు బియ్యం వసూలు చేశారు.

బంజరు పంపకంలో ప్రణాళిక అలసత్వం

వ్యవసాయ కార్మికులకు ఆశాభంగం కల్గిస్తున్నదని ఏలూరు మహాసభ తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, సెప్టెంబరు 3

బంజరు భూముల పంపకం విషయంలో భారత మూడవ ప్రణాళికలో పొందుపరచిన పథకం వ్యవసాయ కార్మికులకు, పేదరైతాంగానికి తీరని ఆశాభంగం కలిగిస్తున్నదని ఏలూరులో ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహసభ తీర్మానించింది.

తీర్మానంలో ఇలా ఉన్నది:

బంజరుభూముల పంపకం విషయంలో తృతీయ పంచవర్ష ప్రణాళికలో పొందుపర్చిన పథకం వ్యవసాయ కార్మికులకు, పేదరైతాంగానికి తీరని ఆశాభంగం కలిగిస్తున్నది. మేత బీళ్ళ క్రింద 3 కోట్ల 20 లక్షలు, వనములు, తోపుల క్రింద వున్న కోటీ 40 లక్షలూ, పడావులుగా వున్న 5 కోట్ల 60 లక్షల ఎకరాల భూమిగాక సాగుకు లాయకీగా వున్న భూమి 4 కోట్ల 70 లక్షల ఎకరాలని ప్రణాళికే తెలిపింది. కాని ఈ భూమిలో తృతీయ ప్రణాళికాకాలంలో 50 లక్షల ఎకరాలను మాత్రమే సేద్యంలోకి తేవాలనీ, అది 7 లక్షలమంది వ్యవసాయ కార్మిక కుటుంబాలకు మాత్రమే పంచాలనీ సిఫార్సుచేయడం వ్యవసాయాభివృద్ధి అవసరాలను గాని, వ్యవసాయ కార్మికుల, పేదరైతుల ప్రయోజనాలను గాని విస్మరించటమే. ఈ అలసత్వ వైఖరిని, నిష్క్రియాత్మక పంథాను విడనాడి కనీసం తృతీయ పంచవర్ష ప్రణాళిక అఖరునాటికైనా సాగు లాయకీ బంజరుభూమినంతా పంచవలసిందిగా ప్లానింగుకమిషన్‌నూ, కేంద్ర ప్రభుత్వాన్నీ మహాసభ కోరుచున్నది."

స్థానిక సెస్సు పెంపకం అక్రమం

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెంచిన స్థానిక సెస్సును ఖండిస్తూ మహాసభ ఇలా తీర్మానించింది.

"ప్రతిపక్షాలూ, ప్రజాసంఘాలూ అన్నీ వ్యతిరేకిస్తూ వున్నప్పటికీ లోకల్ సెస్సును రు 1కి 12 నయాపైసలనుండి 31 నయాపైసలకు పెంచిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ప్రజావ్యతిరేక చర్యను ఈమహాసభ తీవ్రంగా ఖండిస్తున్నది స్వల్పభూవసతిగల వ్యవసాయ కార్మికులు, పేదరైతులపై ఈ పన్ను పెనుగుదల విపరీతమైన భారంగా వుండగలదు. వృద్ధిక్రమానుగతమగు వ్యవసాయాదాయపు పన్నును విధించుటకు మారుగా, పేదవ్యవసాయదార్లపై శిస్తులను రద్దుచేయటానికి మారుగా ఈ విధంగా పన్నులను, శిస్తులను పెంచడం రైతాంగ వ్యతిరేకమనీ, వ్యవసాయాభివృద్ధి ప్రయోజనాలకు వ్యతిరేకమనీ ఈ మహాసభ భావిస్తున్నది కాబట్టి ఇటువంటి చట్టానికి ఆమోదం ఇవ్వరాదని ఈ మహాసభ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేస్తున్నది.

"రాష్ట్రంలోవున్న అన్నిరైతువ్యవసాయ కార్మిక సంఘాలు, ఇతర సంస్థలూ ఈచట్టాన్ని వ్యతిరేకిస్తూ, దానికి ఆమోదం ఇవ్వరాదని రాష్ట్రపతిని టెలిగ్రాములు, విజ్ఞప్తుల ద్వారా కోరవలసినదిగా మహాసభ విజ్ఞప్తి చేస్తున్నది."

ప్రభుత్వ ఋణం అధికారుల దాడి

గుంటూరు, సెప్టెంబరు 3

ఆంధ్రప్రదేశ్ పదికోట్లు ఋణ సేకరణ విషయంలో ఈ నెల 4 వ తేదీకి ఋణం మొత్తం భర్తీ కావాలని సేల్సుటాక్సు ఉద్యోగులు గుంటూరులో యథేచ్ఛగా దాడి సల్పుతూ, చిన్న చిన్న కొట్లవారిని కూడా బలవంతపెట్టి, నిర్బంధపెట్టి, భయపెట్టి కూడా వసూళ్ళు సాగిస్తున్నారు. (వి. వి.)

కాకినాడ తాలూకా కమ్యూనిస్టు సమావేశం

కరప, సెప్టెంబరు 4

తూర్పుగోదావరిజిల్లా కాకినాడ తాలూకా కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం శ్రీ మేడిశెట్టి రామస్వామి, శ్రీ క. గోపాలస్వామిగార్ల అధ్యక్షతను ఆగస్టు 30, 31 తేదీల్లో జరిగింది.

శ్రీ పసల సాతారావుగారు ఆంధ్ర [illegible] శ్రీ ఇళ్ళ చంద్రన్నగారు రాష్ట్ర మహాసభ రాజకీయ తీర్మానము వివరించారు.

జిల్లాసమితి కార్యదర్శి శ్రీ పెదపాటి వెంకట్రావుగారు పార్టీ నిర్మాణము పైన, ఎన్నికల ఎత్తుగడలపైన రిపోర్టు నిచ్చారు క్రిందివారితో తాలూకా ఆర్గనైజింగు కమిటీని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు మేడిశెట్టి రామస్వామి (కార్యదర్శి)సత్యవాయిలక్ష్మీపతిరాజు, కొడకంటి గోపాలస్వామి, వాసంశెట్టి వీర్రాజు, కేతబోయిన సూర్లు, పసల పాపారావు, పాకపల్లి సూర్యనారాయణ, దడాల మహాలక్ష్మి, శ్రీపాదం నాగభూషణం, శెట్టింశెట్టి సుబ్బారావు, అక్కా కేశవగిరిరావు, సానా సూర్యనారాయణ, నక్కా వెంకన్న, కొవ్వాటి సూర్యనారాయణ, పోతురాజు.

రైస్ మిల్లు కార్మికుని తొలగింపు

నెల్లూరు, సెప్టెంబరు 1

నెల్లూరులో శ్రీ సత్యనారాయణ రైస్‌మిల్లు యజమాని శ్రీ గుళ్ళపల్లి రంగమన్నారుశెట్టి తన మిల్లులో వాచ్‌మన్‌గా పనిచేయు శ్రీ బొమ్మగుల నరసయ్యకు నోటీసు, విచారణ యేమీ లేకుండా అక్రమంగా పనినుండి నిల్పివేశాడు అతడు తనవద్ద పనిచేసినవాడేనని అంగీకరిస్తూకూడా నష్టపరిహారమిచ్చేందుకు యజమాని అంగీకరించనందున లేబరు ఆఫీసరు కృషి విఫలమయింది. (వి. వి.)



లేఖలు

కరీంనగర్ తహసీల్ ఆఫీసు భూస్వామ్య పక్షపాతం

ఆర్యా,

కరీంనగర్ తహసీల్ కార్యాలయములో ఏ సెక్షన్‌లో చూచినా లంచాలు లేనిదే పనులు జరుగుతున్నట్లు లేదు పహాణీనకల్ అవసరముంటే గవర్నమెంటుఫీజుపోగా గుమాస్తాకు మరియు కాపీస్టుకు ముడుపు చెల్లించనిదే దొరకనట్లు తెలుస్తున్నది. భూమిలేని వారికి పట్టాలు ఇచ్చేబదులు భూములు ఉన్నవారికే యిచ్చిన ఘటనలు ఉన్నాయి. చిగురుమామిడిలో భూములున్న రైతులకు లావుని భూములు పట్టాలకొరకు లావుని గిర్దావరుగారు రికమెండు చేసినట్లు తెలిసింది. అదేగాక సుబ్బులాపురం, గారపెల్లి ఇంకా కొన్ని గ్రామాలలో ఉన్నవారికే చేయుచున్నట్లు తెలిసింది. లావుని భూములు పేదవారు కాస్తుచేస్తే వారికి బేదఖల్ నోటీసులు, భూములు కలవారు కాస్తు చేస్తే వారికి పట్టాలు యివ్వడం జరుగుతున్నది దీన్నిబట్టి నేటి ప్రభుత్వ పరిపాలనలో పేదవారికి స్థానములేనట్లు తేలిపోతున్నది. లంచాలులేనిది పేదవారికి పట్టాలు కావని అనుకోవలసివస్తుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే సరియైన విచారణ జరిపి తగుచర్యలు తీసుకొని పేదవారికి తగు న్యాయం కలుగజేసి వెంటనే లావుని భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుచున్నాను.

కరీంనగరం తాలూకాలో ర్యాలపల్లి గ్రామములో కురుమవారు గొర్రెలు మేపుకొనేందుకు బంచరాయిలోకి పోవలెనంటే ఒకరైతు పట్టా భూమిలో నుండిపోవాలి. బంచరాయిదాదాపు 150ఎకరములు కలదు. కురుమవారు తరతరాలనుండి పై పట్టా భూమినుండే బంచరాయిలోకి పోతున్నారు. స్థానిక జమీందారు,భూస్వామియైన యెల్లాపురం లింగారావుగారు పై రైతును చేతిలో పట్టుకొని ఆ భూమినుండి కురుమవారిగొర్రెలను పోనివ్వటం లేదు. లింగారావుగారు యీ విధంగా ఆ 150 ఎకరముల బంచరాయిని తన పశువుల నిమిత్తం కంచెకొరకు కాపాడుకొనుచున్నాడు. దానివలన కురుమవారు గొర్రెలను వేరేగ్రామాలకుతోలుకొనిపోవలసివస్తున్నది. వారు ఈదర్యాలవలన చాలా బాధపడుచున్నారు. కురుమవారు స్థానిక తహసీల్దారు వద్ద త్రోవగురించి దరఖాస్తు పెట్టుకొని దాదాపు ఒక సంవత్సరము అయింది. శ్రీ లింగారావుగారు అధికారులను చేతపట్టుకొని త్రోవగురించి యేమీ కాకుండా చేస్తున్నాడు. ఇంతవరకూ ఏచర్య తీసుకోలేదు.

కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈసమస్యపై తగిన చర్య తీసుకొని బంచరాయిలోకి గొర్రెలు పోవడానికి త్రోవ చూపించి కురుమవారికి దారిచూపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇట్లు,

ఎ. గోపాలరెడ్డి, కార్యదర్శి,
పట్టణ కమ్యూనిస్టు సమితి, కరీంనగర్.

గుంతకల్లుకొళాయిలస్కీము

ఆర్యా,

గుంతకల్లు పట్టణంలో నీటి సరఫరా పాక్షికంగానే అమలు జరిగింది. కొన్ని వార్డులలో ఒక్క కొళాయికూడా లేదు. కొళాయిలు వేసిన వార్డులలో కూడాప్రజలఅవసరాలు తీర్చేటంతగా అవిలేవు అందువలన ఎండాకాలములో కొళాయిలదగ్గర తగవులు మామూలుగా జరుగుతూ వుంటవి. కొన్ని సమయాలలో పోలీసు స్టేషనుకు రిపోర్టులు పోయిన ఘటనలున్నవి. నీటి సప్లయి తృప్తిగా లేదు. వార్డులలోని ప్రజలు పన్నులు, అందరితోపాటు నీటి పన్నును చెల్లించినా, కాలయాపన జరుగుతున్నందుకు, మున్సిపల్ పరిపాలనపై వ్యతిరేకత పెరుగుచున్నది.

ఇటీవల కొందరు కౌన్సిలర్లు, అధికారులు తిమ్మాపురందగ్గర బండ్రే కాలువ దగ్గర పరిశీలన జరిపిన తరువాత పట్టణం మొత్తానికి సరఫరాచేసే అవకాశాలు (ఊటలు) వున్నట్లు కనుగొనబడిది.

కొళాయిల పథకంలో రెండవ దశను అమలుపరచుటకై గుంతకల్లు మున్సిపల్ కౌన్సిల్, 1960 లో ఆంధ్ర ప్రభుత్వం లక్ష రూపాయలను అప్పుగా యివ్వాలని కౌన్సిల్ దరఖాస్తుకూడా పంపుకొన్నది. కాని ఇంతవరకూ ఆమోదము తెలుపలేదు అప్పు మంజూరుచేస్తే వ్యక్తిగతంగా కొళాయీలు కోరువారివద్ద నుండి డిపాజిట్లు మున్సిపల్‌కౌన్సిల్ వసూలుచేస్తూ రెండవదశను రాబోవు ఎండాకాలములో పరిపూర్తిచేయ సాధ్యపడుతుంది. ప్రభుత్వం అప్పు దరఖాస్తుకు త్వరలో ఆమోదాన్ని తెలుపాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
యం. గోవిందులు,
మున్సిపల్ కౌన్సిలర్, గుంతకల్లు.

అనంతపురం జిల్లా కదిరి తాలూకా కటారుపల్లెలో తలుపుల బ్లాక్ పంచాయతీ సమితివారు పశు ప్రథమచికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ప్రభుత్వంచే నిర్బంధంగా ఋణాల వసూళ్ళు

ఆర్యా,

రాష్ట్రంలో పదికోట్ల రూపాయల ఋణం ప్రజలవద్దనుండి సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ డబ్బు ఆవశ్యకతను నచ్చచెప్పి, అంగీకరించినవారి వద్దనుండి సేకరించడం సమంజసం. అలా కాకుండా ప్రభుత్వ యంత్రాంగంలోనున్న కీలక ఉద్యోగులనుపంపి ఋణాన్ని సేకరించడానికి ప్రభుత్వం సిద్ధపడింది. ఉద్యోగులు ఎన్నో నిందలకుగురై ఋణం సేకరించుచున్నారు. ప్రజలుకూడా ప్రభుత్వ యంత్రాంగానికి భయపడుతూ ఇవ్వకపోతే ఏ విషయములో ఏ బాధలకు గురికావలసి వస్తుందోనన్న మితిమీరిన భయంతో వారివద్ద తింటానికి తిండి లేకున్నా తమకు అప్పుతెచ్చిప్రభుత్వానికి ఇచ్చుకొంటున్నారు. అప్పు కావలెనన్న రాష్ట్రపెద్దలు ప్రభుత్వ యంత్రాంగమును యిందుకు ఉపయోగించరాదని నామనవి ఈ ఋణము కడు బీదలు, మధ్యతరగతి ప్రజలవద్ద కూడా బలవంతముతో వసూలు చేస్తున్నారు. ప్రజలు చాలా యిక్కట్లు పడుతున్నారు ఇదిఅరికట్టాలని విజ్ఞప్తి.

ఇట్లు,
వి. వెంకటరామయ్య,
మునిసిపల్ కౌన్సిలర్, అనంతపురం.

గుదిబండవారిపాలెంరోడ్డు

ఆర్యా,

తెనాలి తాలూకా కొల్లిపర గ్రామశివారు గుదిబండవారిపాలెం నుంచి కొల్లిపరకు వచ్చు రోడ్డు చాలా అధ్వాన్నముగానున్నది. దానిని మెటలుచేయుటకు మూడు సంవత్సరముల క్రితము టెండరు పిలిచారు. ఆ టెండరు దారు సంవత్సరమునకు నాలుగు యెడ్లబండ్ల కొండరాయి తోలించి టెండరు నిల్పుకొనుచున్నాడు ఇలా అయితే రోడ్డు ముగిసేదెప్పుడో! ఇట్లు,

గుదిబండసాంబిరెడ్డి,ప్రధానకార్యదర్శి,
కొల్లిపర యువజన సంఘం.

ముంజవరపుకొట్టు వంతెన

ఆర్యా,

ముంగండపాలెం పంచాయతీ అధ్యక్షులు శ్రీ పేరాబత్తుల బుల్లయ్యగారికి ముంజవరపుకొట్టు గ్రామములోవంతెన వేయుటకు ప్రజలురూపాయలు రు 4,000 యిచ్చియున్నారు. దీనికి శ్రీ అప్పన కృష్ణబ్రహ్మంగారి ప్రోద్బలం వుంది. ఇప్పటికి నాల్గుసంవత్సరములు, అయినది వంతెన వేయించలేదు,తిరిగి ఎవరిసొమ్ము వారికి యివ్వనూ యివ్వరు ప్రభుత్వమువారు వెంటనే తగుచర్య తీసుకొని వంతెన వేయించునట్లు చూడగలందులకు కోరుచున్నాను.

ఇట్లు,
పేరాబత్తుల సూర్యనారాయణ,
ముంజవరపుకొట్టు.

శ్రీ ప్రకాశంగారి చరిత్ర

విజయవాడ, సెప్టెంబరు 4

శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులు గారి జీవిత విశేషములు, వ్యక్తిగతంగా వారితో గల పరిచయాలను గూర్చి తమకు వ్రాస్తే వాటిని గ్రంథరూపమివ్వగలమని విజయవాడ(-3) సత్యనారాయణపురం నుండి డా॥ గోళ్ళ వెంకటేశ్వర్లుగారు వ్రాస్తున్నారు

సభలు - సమావేశాలు

యువరచయితలకు ప్రోత్సాహమిచ్చి, వారి రచనల్ని ప్రచురించ నారంభించిన యువ్. హాల్. ప్రచురణలు (శ్రీకాకుళం) వారు మొట్టమొదటి సారిగా ప్రచురించిన శ్రీ యాళ్ళ రామకృష్ణ రచన 'గులాబీతోట' (కథానికల సంపుటి)ను శ్రీకాకుళం పి. యస్. యస్. హైస్కూల్లో ఈనెల 10 న శ్రీ గణపతిరాజు అచ్యుత రామరాజు (సంగీత నాటక ఎకాడమి సభ్యులు) ఆవిష్కరిస్తారు. సభకు విఖ్యాత కథకులు శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి గారు అధ్యక్షత వహిస్తారు.

* * *

గుంతకల్లు టెక్స్‌టైల్ ఎంప్లాయీస్ యూనియన్ ద్వితీయ వార్షిక మహాసభ సెప్టెంబరు 17 వ తేదీన ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు కాలనీలో ఉదయంనుండి జరుగుతుంది.

* * *

సెప్టెంబరు 9 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు వినుకొండ తాలూకా స్వతంత్ర పార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశం వినుకొండ స్వతంత్రపార్టీ భవనములో శ్రీ నల్లబోలు వెంకయ్య (ప్రెసిడెంటు)గారి అధ్యక్షతన జరుగుతుంది.

* * *

సెప్టెంబరు 10 వ తేదీన కొవ్వూరు తాలూకా యువజన సంఘ కార్యవర్గ సమావేశం కొవ్వూరులో ఉ॥ 11 గంటలనుండి జరుగుతుంది.

కేరళ పట్ల కేంద్రం వివక్షకు నిరసనగా ఆందోళన

ప్రారంభించడానికి రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నిర్ణయం

తిరువనంతపురం, సెప్టెంబరు 4

ప్రణాళిక కేటాయింపు విషయంలో కేరళ పట్ల వివక్ష చూపుతూ, కేరళ అభివృద్ధిని గురించి కేంద్రం అశ్రద్ధ వహిస్తున్నందుకు నిరసనగా ఆందోళన సాగించాలని కేరళ కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది. అవసరమయితే ప్రత్యక్ష చర్యకు కూడా పూనుకోవాలని నిశ్చయించింది.

ఈ విషయం ఆగస్టు 31 న కేరళ కమ్యూనిస్టు కార్యదర్శి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

శ్రీ నంబూద్రిపాద్ ఇంకా యిలా అన్నారు:

మా ప్రతిపాదన పట్ల కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు, లీగ్ నాయకుల వైఖరి ఏమైనా మేము తీసుకొన్న నిర్ణయాన్ని ఆ పార్టీలలోని సాధారణ సభ్యులు బలపరుస్తారని మా విశ్వాసముంది. పార్టీ దృష్టితో కాని అందరూ కలిసి ఐక్యంగా ఆందోళన చేసినప్పుడే ప్రణాళిక కేటాయింపుల్లో మనకు న్యాయంగా రావలసిన వంతు సాధించుకోగలమని అనుభవం చెప్పుతున్నది.

కేరళ ప్రజలకు, దేశంలోని నిష్పక్షపాతులైన వారంతా ఈ కోర్కెను బలపరుస్తారనే నమ్మకం మాకున్నది. ఎందుకంటే ఇతరుల కివ్వని ప్రత్యేకమైన సౌకర్యమేదీ మనం కోరడంలేదు. భారతదేశంలో భాగంగా మనకు రావలసిన వాటా మాత్రమే కోరుతున్నాము. కేంద్ర వివక్షకు గురియైన ఇతర రాష్ట్రాల పోరాటాలను కూడ కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తుంది

విద్యా మొదలగు వాటిలో కేరళ ఇతర రాష్ట్రాలకన్నా ముందున్నప్పటికీ, పరిశ్రమలు, రవాణాలాంటి విషయాల్లో చాలా వెనుకబడి వుంది

ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలవల్ల మన వెనుకబడినతనం మరింత ప్రస్ఫుటంగా వ్యక్తమయింది. ఈ ప్రణాళికలు అమలుజరిగిన పదిసంవత్సరాల్లో భారతదేశంలో పరిశ్రమలు, గనులు, రవాణా, తంతితపాలలో పెట్టుబడులు 2982 కోట్లకు పెరిగాయి. కేరళ జనాభానుబట్టి ఇందులో కేరళకు 120 కోట్లు రావలసివుంది. అయితే ప్రథమ ప్రణాళికలో తిరువాన్కూరు, కొచ్చిన్ రాష్ట్రానికి, ద్వితీయ ప్రణాళికలో కేరళ రాష్ట్రానికి వచ్చిన మొత్తం కలిపితే 19 కోట్ల 20 లక్షలు వుంది. తృతీయ ప్రణాళికలో ప్రభుత్వరంగంలో కేటాయించిన 657 కోట్ల 90 లక్షలలో కేరళకు కేటాయించినది వేయింట ఒక పాలు కూడా లేదని కేరళ ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళిక ముసాయిదాలో వెల్లడించింది. ప్రాంతీయ వ్యత్యాసాలను రూపుమాపవలసిన అవసరాన్ని కేరళ ప్రభుత్వం నొక్కి చెప్పింది.

ముసాయిదా ప్రణాళికను రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే తృతీయప్రణాళికలో మనకు న్యాయంగా చెందవలసిన వాటా వస్తుందనే ఆశలన్నీ నేడు భగ్నమయ్యాయి. 800 కోట్ల ప్రణాళికకు మారు 170 కోట్ల ప్రణాళికతోనే రాష్ట్ర ప్రభుత్వం సంతృప్తి చెందినందుకు కమ్యూనిస్టుపార్టీ తీవ్ర అసంతృప్తి వెల్లడించింది.

ఢిల్లీకి వెళ్ళివచ్చిన మంత్రి కేంద్ర ప్రభుత్వ పథకాల్లో మనకు 100 కోట్ల రూపాయలు వస్తాయనీ, ప్రభుత్వరంగంలో రెండవ నౌకా నిర్మాణ కేంద్రం, భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, ఫోటో కెమికల్ ఫ్యాక్టరీ, ఇతర కేంద్ర పరిశ్రమలు కేరళకు కేటాయించనున్నారనీ ఆశ చెప్పారు. కేంద్రం కేరళ పట్ల వివక్షత చూపుతున్నదని మేము ఆందోళన చేస్తుంటే మా ఉద్దేశాలను రాష్ట్ర ప్రభుత్వం శంకించింది కాని మేము చెప్పినదంతా నిజమని తృతీయ ప్రణాళిక రుజువుపరచింది.

విదేశీమారక ద్రవ్య సమస్య పూర్తిగా పరిష్కారమయినప్పటికీ కేంద్ర పథకాల పెట్టుబడిలో కేరళకు 15 కోట్లకు మించిరాదు.

ఈ విధంగా తృతీయ ప్రణాళికలో సైతం కేరళకు న్యాయం జరగలేదు. అభివృద్ధిచెందిన రాష్ట్రాలు, తక్కువ అభివృద్ధిచెందిన రాష్ట్రాలు, వెనుకబడిన రాష్ట్రాలు అనే మూడురకాలైన రాష్ట్రాలలో కేరళ ఆఖరు తరగతికి చెందినదని ప్రణాళికామంత్రి శ్రీ నందా కూడా పార్లమెంటులో చెప్పారు.

కాబట్టి మా ఆందోళన న్యాయమైనది. ఈ ఆందోళనద్వారా కేరళకు జరిగిన అన్యాయానికేగాక, ఈ విషయంలో కేంద్రవివక్షకు గురియైన ఇతర రాష్ట్రాలకు న్యాయం జరగాలని పోరాడుతున్నది.

దేశంలోని ప్రజానీకం పన్నుల ద్వారా చెల్లించే డబ్బు దేశమంతటా న్యాయంగా పంపిణీ కావాలి.

లేకపోతే, దేశ ఐక్యతకు వ్యతిరేకమైన విచ్ఛిన్నకర ధోరణులు తలఎత్తే ప్రమాదముంది.

కాబట్టి మేము చేసే ఈ ఆందోళనోద్యమంలో కాంగ్రెస్, ప్రజా సోషలిస్టు, ముస్లింలీగ్ వారు కూడా చేతులు కలపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

తూర్పు జర్మనీ, రష్యాలచే కాలిజోళ్ల కొనుగోలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

తూర్పుజర్మనీనుండి 2 లక్షల 80 వేల జతల కాలిజోళ్ళకు, రష్యానుండి 1 లక్ష 10 వేల జతల కాలిజోళ్ళకు భారతదేశానికి బేరాలు వచ్చాయని పరిశ్రమలశాఖామంత్రి శ్రీ మనూభాయిషా నేడు రాజ్యసభలో తెలియజేశారు. ఈ కాలిజోళ్ళలో ఎక్కువ భాగం ఆగ్రా నుండి ఎగుమతి చేయబడతాయని శ్రీ షా తెలిపారు. ఆగ్రాలో ఏటా 40 లక్షల నుండి 50 లక్షల జతల జోళ్ళవరకు తయారవుతాయి. అందుచేత అయిదారు లక్షల జతల జోళ్ళకు వచ్చిన బేరం పెద్ద లెక్కలోనిది కాదు. ఇప్పుడు వచ్చిన బేరాన్ని చిన్న ఉత్పత్తిదార్లు అందరికీ పంచుతారు.

ఆర్.టి.సి. ఉద్యోగుల "కోర్కెల దినం"

పాత స్కేళ్లను పునరుద్ధరించాలని పలుచోట్ల సభలు, ఊరేగింపులు

గుంటూరు, సెప్టెంబరు 8

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డురవాణా కార్పొరేషన్ ఉద్యోగుల "కోర్కెల దినం" సందర్భంలో ఆగస్టు 31 వ తేదీన ఇక్కడ గుంటూరు రోడ్డు రవాణా ఉద్యోగుల యూనియన్, సూపర్ వైజర్ల అసోసియేషన్ల సంయుక్త సమావేశం జరిగింది. గుంటూరు డిపో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ కోణితం రామకృష్ణారావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశంలో ఆఫీసు సిబ్బంది, రన్నింగ్ స్టాఫ్, సూపర్ వైజర్లు మొదలైన అన్ని శాఖలవారు పాల్గొన్నారు.

కార్మికులకు, 1957 వ సం॥ రానికి పూర్వం అమలులో వున్న జీతాల స్కేళ్ళను పునరుద్ధరించాలనీ, భారత రాజ్యాంగ చట్టప్రకారం ఒకరకమైన పనికి ఒకేరకమైన వేతనం ఇవ్వాలనీ, అధిక ధరల అలవెన్సను పెంచి, మూలవేతనంతో కలపాలనీ, యిక ముందు అధిక ధరల అలవెన్సును "సిమెంటు వేతన నిర్ణాయక సంఘం" సిఫార్సు చేసిన విధంగా క్రమబద్ధం చేయాలనీ, 8 వ గ్రేడు టి. టి. ఐ. ల, వాల్లకక్లార్కు ఉద్యోగుల, స్టోర్సు వార్డర్ల జీతాలస్కేళ్ళను పెంచాలనీ, క్వార్టర్సు నిర్మించాలనీ మొదలైన విషయాలను గురించి, గుంటూరు జిల్లా మోటారుట్రాన్సుపోర్టు ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు శ్రీ కె. యం. లింగం, డివిజనల్ కంట్రోలర్ ఆఫీసు సీనియర్ గుమాస్తా శ్రీ టి. పి. విశ్వనాథం, మెకానిక్ శ్రీనివాసరావు, శ్రీ ఆర్. నాగేశ్వరరావు గార్లు విపులంగా మాట్లాడారు. పై కోర్కెలపైన సమావేశం ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించింది.

తర్వాత శ్రీ పి. నరసింహారావు గారు కన్వీనరుగా మరి ఆర్గురు సభ్యులతో ఒక డిపో కమిటీని యెన్నుకున్నారు. ఆర్గురుసభ్యుల పేర్లు. శ్రీయుతులు కె. వేదయ్య, పి. వెంకటేశ్వర్లు, టి. పి. విశ్వనాథం, షేక్ సైదా సాహెబ్, గల్లా అప్పారావు, కందికట్టు మారిబాబు గార్లు.

ఆ రోజంతా కార్మికులందరూ తమ కోర్కెల బాడ్జీలను ధరించుకొని పనిచేశారు. (వి. వి.)

వనపర్తిలో

వనపర్తి, సెప్టెంబరు 8

గత ఆగస్టు 31 వ తేదీన వనపర్తి ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ సంఘం "కోర్కెలదినం" జరిపింది

సాయంత్రము 5 గంటలకు కార్మికులు బ్యాడ్జీలు ధరించి క్రొత్త స్కేల్లు రద్దు కావాలని, పాత స్కేల్సు కార్మికులకు వర్తింపజేయాలని, 1959 లో ఒప్పుకొన్న డిమాండులను అమలు పరచాలని, కరవుభత్యం పదిరూపాయలు పాత స్కేలుతో పెంచాలనే నినాదాలతో ఊరేగింపు జరిపారు

ఊరేగింపు అనంతరం, డిపోస్థలములో సమావేశమైనారు. సమావేశములో శ్రీ యిస్మాయిల్ ఖాన్, శ్రీ మజీదుల్లాఖాన్, శ్రీ యల్. యస్. మూర్తి, శ్రీ రామారావుగార్లు ఉపన్యసిస్తూ కార్మిక ప్రతినిధిని కమిటీలోకి తీసుకోనందుకు నిరసన తెలిపారు (వి. వి.)

నిడదవోలులో

నిడదవోలు బస్‌స్టాండ్‌లో ఆర్. టి. సి. వర్కర్సు యూనియన్ ఆధ్వర్యాన ఆగస్టు 31 న బహిరంగసభ జరిగింది. సభకుముందు పనివారు తమ కనీసకోర్కెల నినాదాలతో ఊరేగింపు జరిపారు. సభకు పంచాయితీ అధ్యక్షులు శ్రీ భూపతి వెంకట్రాజు గారు అధ్యక్షత వహించారు. సభలో డిపో అగ్రనేతలు శ్రీ ముప్పనబోయిన సుబ్బారావుగారు కోర్కెలదినం జరపవలసివచ్చిన ఆవశ్యకతను తెలియపర్చారు. డిపో కన్వీనరు శ్రీ యిస్మాయిల్, కార్మికనాయకుడు, పంచాయతీ సభ్యుడు శ్రీ సాధువ ప్రహ్లాద్, ఎన్. వి. ఆర్. ఆంజనేయులుగార్లు మాట్లాడారు.

స్కూళ్ళలో టీచర్ల కొరత

కొల్లాపురం, సెప్టెంబరు 4

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపురం తాలూకా కారుపాముల గ్రామంలో 10 వ తరగతి వరకు ఉన్నత పాఠశాల నడుస్తున్నది. విద్యార్థుల సంఖ్య 215. 8 మంది ఉపాధ్యాయులే వున్నారు. ఉపాధ్యాయుల కొరతవల్ల విద్యార్థుల విద్యాస్థాయి పడిపోయే ప్రమాదము వుంది. ఒక తెలుగు పండితుడు, ఒక హిందీ పండితుడు, ఒక సైన్సు ఉపాధ్యాయుడు, ఒక డ్రిల్లు మాస్టరు, ఒక క్లర్కు చాల అవసరమైయున్నారు

కొల్లాపురం బ్లాకు అయ్యవారుపల్లి, సింగపట్నం గ్రామాలలో మాధ్యమిక పాఠశాలలు ప్రారంభించి ఒక మాసము దాటినను 6 వ తరగతి నడుపుటకు జిల్లా పరిషత్తు ఉపాధ్యాయులను పంపలేదు

నిడదవోలు రాఘవ కళానిలయం వారి సహకారంతో హైస్కూలు ఉపాధ్యాయులు "పునర్జన్మ" అను నాటకమును ప్రదర్శించి హైస్కూలులో పదవీ విరమణచేసిన జనాబ్ మహమ్మద్ లాల్ అహమ్మద్ గారికి రూ. 700 లు సమర్పించారు.

కంకిపాడులో కమ్యూనిస్టుల ఎన్నికల సన్నాహాలు

రెండు వందల కార్యకర్తల సమావేశం

కంకిపాడు, సెప్టెంబరు 2

కృష్ణాజిల్లా కంకిపాడు నియోజకవర్గంలోని 24 గ్రామాల నుండి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు సుమారు రెండువందలమందికి పైగా నిన్న యిక్కడ సమావేశమయ్యారు. నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి తరపున ఎన్నికలలో చేయవలసిన సన్నాహాలను గూర్చి సమావేశం చర్చించింది.

సమావేశం కంకిపాడు విజయలక్ష్మీటాకీసువారి హాలులో ప్రొద్దుటూరు పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ తరపు వెంకటరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ చంద్ర రాజేశ్వరరావు, జిల్లా పార్టీ నాయకులు శ్రీ మైనేని లక్ష్మణస్వామిగార్లు సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు సమావేశాన్ని ప్రారంభించుతూ, ప్రపంచ రాజకీయాలలో సోషలిస్టు దేశాలు యేవిధంగా నిర్ణయాత్మక పాత్రవహించుచున్నదీ, సోషలిస్టు వుద్యమ ప్రభావం ఎంతగా పెరుగుతున్నదీ వివరించారు. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కమ్యూనిస్టు సమాజ నిర్మాణలక్ష్యంతో చేసిన యిరవై సంవత్సరాల ప్రణాళికనుగూర్చి వివరించుతూ ఒకనాడు కలగా భావించబడిన కమ్యూనిజం వాస్తవరూపం ధరించబోయే దగ్గరపడుతున్నదన్నారు.

దేశరాజకీయాల్లో కులతత్వం, మతతత్వాన్ని ఖండించుతూ కాంగ్రెసుపార్టీ వాటిని స్వార్థప్రయోజనాలకొరకు ప్రోత్సహించడం శోచనీయమనీ, ఈ అరిష్టాలను అరికట్టడానికి దేశంలోని మంచిని కోరేవారందరినీ ఐక్యపరచవలసిన అవశ్యకత యెంతయినా వుందన్నారు. ఎన్నికల్లో కుల మతతత్వాలను చిత్తశుద్ధితో వ్యతిరేకించే పార్టీలనే ఎన్నుకోవాలన్నారు

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను గెలిపించడానికి పార్టీ సభ్యులు, సానుభూతిపరులు యిప్పటినుండీ ఏకోన్ముఖంగా కదలి పనిచేయాలని శ్రీ రాజేశ్వరరావుగారు విజ్ఞప్తిచేశారు.

"విశాలాంధ్ర" వార్షికోత్సవ సందర్భంగా పత్రికకు వివిధ గ్రామాలలో ఎక్కువమంది చందాదార్లను చేర్పించడానికి ఈ సమావేశంలో దళాలవారీగా కార్యక్రమం తీసుకున్నారు.

కంకిపాడు నియోజకవర్గంలోని వివిధగ్రామాలలో శ్రీ రాజేశ్వరరావుగారు పర్యటించుచున్నారు. (వి. వి.)

ప్రెస్ కార్మికులకు పే కమిటీని నియమించాలి

రాష్ట్ర కార్యవర్గం డిమాండ్

ఏలూరు, సెప్టెంబరు 5

ప్రెస్ కార్మికుల కనీస వేతనాన్ని నిర్ణయించటానికి వెంటనే వేతన నిర్ణాయక కమిటీని వేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, రాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ బనిసెట్టి అప్పారావుగారి అధ్యక్షతన మొన్న ఇచ్చట జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశానికి ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులైన శ్రీ బూరాడ సీతారామయ్యగారు ప్రత్యేక ఆహ్వానంపై హాజరయ్యారు. సమావేశ ప్రారంభంలో గతనెలలో కొత్తగూడెంలో సమావేశమైన ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కార్యవర్గం సమావేశమై నిర్ణయించిన నిర్ణయాలను శ్రీ సీతారామయ్యగారు వివరించారు.

తర్వాత కార్యవర్గ సభ్యులు తమ తమ బ్రాంచీలలో జరిగిన కార్యక్రమాలను గురించి రిపోర్టు లిచ్చారు. ఆ రిపోర్టులను చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి నిర్ణయాలు తీసుకొన్నారు.

తర్వాత యీ క్రింది తీర్మానాలు ఆమోదించారు.

1. చాలీ చాలని జీతాలతో అనేక యిబ్బందులకు గురి అవుతున్న ప్రెస్ కార్మికులకు కనీస వేతన నిర్ణయ కమిటీని వేయవలసిందిగా ప్రభుత్వాన్ని ఎంతో కాలంగా కోరుతున్నప్పటికీ, శాసన సభలో కార్మికమంత్రి త్వరలో కమిటీని నియమించుతామని ప్రకటన చేశారేగాని, దాన్ని అమలు చేయనందుకు యీ సమావేశంవారు ప్రభుత్వచర్యను నిరసిస్తూ, వెంటనే కనీస వేతన నిర్ణయ కమిటీని వేసి ప్రెస్ కార్మికుల కనీసవేతనాన్ని నిర్ణయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

2. ఆంధ్రరాష్ట్రంలో అనేక ప్రెస్సులలో ప్రస్తుతం అమల్లోవున్న ఫ్యాక్టరీచట్టాన్నిగాని, ఎంప్లాయీస్ స్టేటు ఇన్సూరెన్సు స్కీమునుగాని, ప్రావిడెంటుఫండు చట్టాన్నిగాని అమలు జరుపుటలేదనీ, ప్రభుత్వం వెంటనే అన్ని ప్రెస్సులలో పై చట్టాలను కార్మికులకు వర్తింపజేసేటట్లు తగుచర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

3. ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ 2 వ మహాసభ గుంటూరు పట్టణంలో అక్టోబరు 1, 2 తేదీలలో పెద్ద ఎత్తున జరపటానికి నిర్ణయాలు తీసుకొని, యీ మహాసభకు అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులను ఆహ్వానించాలని కూడా తీర్మానించారు.

4. సోషలిస్టు శిబిరాలపై యుద్ధానికి నాటో సైనిక కూటమి అనేక కుట్రలు పన్ని యుద్ధాన్ని రెచ్చగొట్టుతున్నందుకు యీ సమావేశంవారు నిరసిస్తూ, శాంతికాముక శక్తులన్నీ ఏకమై నాటో సైనిక కూటమి దుష్టపన్నాగాలు ఎదిరించాలనికూడా విజ్ఞప్తిచేశారు.

ఎరువుల పంపకం అక్రమాల నరికట్టాలి

కోదాడ బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ తీర్మానం

కోదాడ, సెప్టెంబరు 2

ఎరువుల పంపకంలో సరియైన విధానం చేపట్టుటకు అన్నిరకాల ఎరువులు సకాలములో రైతులకు అందుటకుగాను ప్రతిబ్లాకులోనూ, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతోకూడిన సమావేశం జరిపి, అక్కడి పరిస్థితుల కనుగుణంగా ఎరువుల పంపకం చేయాలని ఇటీవల ఇచ్చట సమావేశమైన హుజూర్‌నగర్ తాలూకా కోదాడ బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ ప్రభుత్వాన్ని కోరింది

గ్రామాలకు నిర్ణయించిన ఎరువుల కోటా విషయం పంచాయితీలకు తెలియకముందే, బ్లాక్‌మార్కెట్టు వర్తకులకు తెలుస్తోందనీ, ఎరువుల బ్లాక్ మార్కెట్టు జోరుగా సాగుతోందనీ, గ్రామాలలోని రైతుల అవసరాలకు తగినట్లుగా కోటా నిర్ణయించుటలేదనీ విమర్శించారు.

ఎరువులకొరకు వెళ్ళిన రైతులను, పది రూపాయల బహుమతి బాండ్లను కొనమని ఒత్తిడిచేస్తున్నారనీ, పంటలపోటీలకని, "పాడిపంటలు" కని డబ్బు వసూలు చేస్తున్నారనీ, అవసరంలేని పోటాషు సూపర్ కొంటేనేగాని మిగిలిన ఎరువులు ఇవ్వమని పోటీ పెడుతున్నారనీ, పైగా సూపర్ లేకపోతే అందుకు సరిపడా డబ్బు వసూలు చేస్తున్నారనీ వారు విమర్శించారు.

ఇంకా బ్లాకులోని వివిధ సమస్యలను చర్చించారు.

పుటలనుబట్టి పత్రిక ధరనిర్ణయించే చట్టం

పొడిగించే బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

పుటలనుబట్టి పత్రిక ధర నిర్ణయించే చట్టాన్ని కాలపరిమితిలేకుండా పొడిగించే బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది. ఈ బిల్లును లోక్‌సభ ఇదివరకే ఆమోదించింది. ఈ చట్టం కాలపరిమితి ఈ వారంలో ముగుస్తుంది. అందుచేత ఈ బిల్లుద్వారా దీని కాలపరిమితి పెంచారు.

ఈ చట్టాన్ని అమలుచేస్తూ జారీచేసిన ఉత్తర్వు చెల్లనేరదని సుప్రీంకోర్టులో దావా వేయడంవలన ఆ కోర్టు తీర్పు తేలేవరకూ ఎటువంటి చర్యా తీసుకో వీలుకల్గలేదని బిల్లును ప్రవేశపెట్టిన సమాచారశాఖామంత్రి శ్రీ కేస్కర్ అన్నారు. పుటలనుబట్టి ధర అమలు జరిపించడానికి ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటో మంత్రి వివరించలేదు.

మంగళగిరి క్షయ ఆస్పత్రిలో ఔట్ పేషెంట్ వార్డు

అవసరమని బ్లాక్ కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తి

మంగళగిరి, సెప్టెంబరు 8

మంగళగిరి క్షయ ఆస్పత్రిలో ఔట్ పేషెంటువార్డు లేనందున, బీదసాదలకు చాల వ్యయప్రయాసలుగా వుంది కనుక అక్కడ ఔట్ పేషెంట్ వార్డును ఏర్పరచాలని కోరుతూ మంగళగిరి బ్లాక్ కమ్యూనిస్టు సమితి ప్రభుత్వానికి విన్నవించింది

ఈ సమావేశం మంగళగిరిలో ఇటీవల జరిగింది. జిల్లా పార్టీనాయకులు శ్రీ బెల్లంకొండ వీరయ్యగారు పాల్గొన్నారు

బ్లాక్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నాళ్ళ రామకృష్ణయ్యగారు పార్టీ కార్యక్రమాలను గురించి, ఇటీవల జరిగిన మంగళగిరి పంచాయతీసమితి అధ్యక్ష ఎన్నికలలో పార్టీ అవలంబించిన విధానం గురించి వివరించారు.

పంజాబీసుబా నిర్మాణం కోరుతూ నిరశనవ్రతం చేస్తున్న తారాసింగ్ ప్రాణాలు కాపాడాలనీ, పంజాబీసుబా నిర్మాణానికి ప్రభుత్వం అంగీకరించాలనీ భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

మంగళగిరి క్షయ ఆస్పత్రిలో ఔట్ పేషెంట్ వార్డు ఆవశ్యకతను వివరిస్తూ వారుచేసిన తీర్మానంలో యిలావుంది:

"మంగళగిరి క్షయ ఆస్పత్రి (టి. బి. శానిటోరియం)లో అవుట్ పేషెంటు వార్డు లేనందువల్ల రోగులు ముందుగా నెలరోజులు గుంటూరు జనరల్ ఆస్పత్రిలో అవుట్ పేషెంటుగా వుండి మందుతీసుకోవలసి వస్తున్నది ఇందువల్ల దూరప్రాంతంనుంచి వచ్చే రోగులకు, పేదవారికి ఆర్థికంగా చాలా ఇబ్బంది కలుగుచున్నది.

ఆస్పత్రిప్రాంతం ఏడు మైళ్ళలో దాదాపు లక్షమంది జనాభా నివసించుచున్న గ్రామాలున్నవి. ఇక్కడ అవుట్ పేషెంట్ వార్డు ఏర్పాటు చేసినందువల్ల ఈ ఆస్పత్రికి వచ్చే రోగులకు, అనేక వ్యయప్రయాసలు తగ్గి సౌకర్యం ఏర్పడుతుంది." అంతేగాక ఆస్పత్రి సిబ్బందిని పెంచాలనీ, పది సంవత్సరాలనాటి ధరలనుబట్టి నిర్ణయించిన రేషను, రొట్టె, పాలు, గుడ్లు, మొదలగునవి రోగులకు యిస్తున్నారనీ, ఈనాటి ధరలనుబట్టి రోగులకు అవి యేమాత్రము చాలవు కాబట్టి వాటిని నేటి ధరల కనుగుణంగా పెంచాలనీ వారా తీర్మానంలో ఉదహరించారు.

కరువొచ్చి చస్తుంటే ఋణాలకై నిర్బంధం!

అనంతపురంజిల్లాలో జరుగుతున్న ఈదారుణాన్ని అరికట్టాలని శ్రీ ఐదుకల్లు సదాశివన్ విజ్ఞప్తి

అనంతపురం, సెప్టెంబరు 4

అనంతపురం జిల్లాలో ఒక వంక కరువుతో నయాపైస పుట్టక బీద, మధ్య తరగతి ప్రజలు నానాఅగచాట్లు పడుతూంటే మరోవంక నిర్బంధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలవద్ద నుండి ఋణసేకరణ చేయడం చాలా దారుణమని శాసనమండలి సభ్యుడు శ్రీ ఐదుకల్లు సదాశివన్‌గారు ఒక ప్రకటనలో విమర్శించారు.

తన ప్రకటనలో శ్రీ సదాశివన్‌గారు ఇలా తెలియజేశారు:

"ఆంధ్రప్రభుత్వ ఋణసేకరణకు గాను, అనంతపురంజిల్లాకు అరవై లక్షల రూపాయలు కోటా నిర్ణయమైంది. అధికారులకా అప్పుడే గ్రామాలమీద కెగబడ్డారు. సామాన్య రైతులనుండి అధికారులు ప్రభుత్వ ఋణానికిగాను నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా సమితి అధికారులు, బ్లాకు అధికారుల నిర్బంధం ఎక్కువైంది. సమితి నుండి పొందిన సహాయానికిగాను మీరు తప్పక అప్పు లివ్వాలని బలవంతము చేస్తున్నారు. నిజంగా సమితి నుండి బాగా సహాయము పొందిన పెద్దవారి కంటే, మధ్యతరగతి రైతులకు బాధ ఎక్కువైంది. సమితి నుండి వచ్చిన సహాయము వీరికి తక్కువ కూడా.

అంతేగాదు; జిల్లాలో గత మూడేండ్లూ కరువే. ప్రభుత్వమే లక్షలకొలది రూపాయలు బావుల సబ్సిడీ క్రింద, తక్కావీలక్రింద ప్రజలకు యిచ్చింది (ఇందులో పొడవు చేతులవారికి ఎక్కువదక్కుటకూడా) కరువు నివారణ పనులు పెట్టింది. పైగా శిస్తురెమిషన్ యివ్వబడింది కూడా.

ఈసారికూడ కరువే. ఇంతవరకూ వర్షాలు లేవు. వేసినపైర్లు ఎండిపోతున్నాయి. ఇప్పుడు వర్షము వచ్చినా, పశువులకు మేత అవుతుందే కాని, గింజలు పండవు; రైతులు, పేదలు-చిన్న, మధ్యతరగతి వ్యాపారస్తులు భయాందోళన చెందుతున్నారు.

ఒక్క నయాపైసకూడా పుట్టడం లేదు. ఇట్టి సంకటి పరిస్థితిలో, ప్రభుత్వం యీ జిల్లాలో అరవై లక్షల ఋణ సేకరణ చేయడం చాలా దారుణం. ప్రభుత్వ వైఖరికి చాలా ఆశ్చర్యము వేస్తున్నది. ఒక ప్రక్క కరువునివారణ క్రింద ఖర్చు, రెండువప్రక్క ఇక్కడే ఋణసేకరణయా? ఎంత విపరీతం?

ఇప్పటికైనా కరువు పరిస్థితుల దృష్ట్యా వెంటనే ఋణసేకరణను, పైగా యీ నిర్బంధ సేకరణను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. (వి. వి.)

మూడేళ్లలో దేశ వ్యాపితమద్యనిషేధం

మద్యనిషేధకమిటీ సమావేశంలోదేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ దాతార్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

దేశవ్యాపితంగా మద్యనిషేధాన్ని సంపూర్ణంగా ప్రవేశపెట్టడానికి 1964 ఏప్రిల్ 1 వ తేదీని గడువుగా పెట్టుకోవాలని దేశీయ వ్యవహారాలశాఖా మంత్రి శ్రీ దాతార్ నేడు కేంద్ర మద్యనిషేధ కమిటీ రెండవ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

తృతీయ ప్రణాళికాకాలంలో ఈ విధంగా ఒక గడువు పెట్టుకోవలసిన అవసరాన్ని అన్ని రాష్ట్రాలూ ఆలోచించాల్సిందిగా శ్రీ దాతార్ కోరారు. వచ్చే మూడు సంవత్సరాలలోనూ పూర్తిగా మద్యనిషేధం అమలుజరిపితే, ఈనిషేధం ఏవిధంగా పనిచేస్తున్నదో పరిశీలించడానికి తృతీయ ప్రణాళికలో రెండు సంవత్సరాలకాల వ్యవధి వుంటుందన్నారు ఈ విధంగా నిర్ణయించడంలో కొన్ని చిక్కు లున్నప్పటికీ ఒక గడువంటూ పెట్టకపోతే, తృతీయ ప్రణాళికాకాలంలోకూడా పూర్తిప్రయోగం చేయవీలుకాదన్నారు.

ప్రభుత్వోద్యోగులలో త్రాగుడు అభ్యాసాన్ని తగ్గించడానికి వారికి నచ్చచెప్పడమో, లేక ఏదో మార్గం అవలంబించడమో చేయవలసి వుంటుందని శ్రీ దాతార్ అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులచే "త్రాగబోమని" హామీ పత్రాలను తీసుకుంటూం దన్నారు. కేంద్ర ప్రభుత్వంకూడా ఈ విధంగా నచ్చజెప్పేందుకు యత్నించాలనీ, ప్రభుత్వోద్యోగులనియమావళిని అందుకనుగుణ్యంగా సవరించాలనీ అన్నారు. ప్రభుత్వ మద్యనిషేధ కార్యక్రమాన్ని బలపరచడంలో ఉద్యోగులు తమ దేశభక్తిని ప్రదర్శించుతూ రావడంలో ఎట్టి సందేహంలే దన్నారు.

పౌరశాఖల ఉద్యోగులు ఎప్పుడైతే మద్యం సేవించడం విరమించారో సైన్యంలోనివారుకూడా ఆ మార్గాన్ని అనుసరించడానికి సిద్ధమని సైన్యాధిపతులు ముగ్గురు యిదివరకే చెప్పారని శ్రీ దాతార్ అన్నారు.

జగ్గయ్యపేట పంచాయతీ సమితిలోని భీమవరం గ్రామంలో ఆగస్టు25, 26, 27 తేదీల్లో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం జరిగింది.

శ్రమదానంతో ఆరుబయలు రంగస్థలం

మంగళగిరి, సెప్టెంబరు 8

శ్రమదానంతో ఆరుబయలు (నాటక) రంగస్థలాన్ని నిర్మించాలని మంగళగిరి పట్టణ యువజనసంఘం తీర్మానించింది.

మంగళగిరి పట్టణ యువజనసంఘ విస్తృత సమావేశం ఐనవోలు పంచాయతీ అధ్యక్షులు శ్రీ పాలకాయల సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశమైంది. వార్డు యువజన సంఘాలను నిర్మించాలని నిశ్చయించారు.

గ్రామంలో 40 యువజన పత్రికలు అమ్మకం జరిగే ఏర్పాటు చేయుటకూ, 15 సం॥ర చందాలను చేర్పించుటకూ నిర్ణయించుకున్నారు.

బ్లాక్ యువజన మహాసభ

మంగళగిరి బ్లాక్ యువజన సంఘ కార్యవర్గం ఇటీవల సమావేశమై, బ్లాక్ యువజన మహాసభను సెప్టెంబరు 24న జరుపుటకు నిర్ణయించింది.

మహాసభ ఏర్పాట్లు జరుపుటకు ఆర్గనైజింగు కమిటీని నియమించారు. ఈ కమిటీ కన్వీనరుగా ఐనవోలు పంచాయతీ అధ్యక్షులు శ్రీ పాలకాయల సుబ్బారావుగారిని నియమించారు. ఈ సమావేశంలో యువజనపత్రికకు మంగళగిరి బ్లాకులో 70 చందాలను చేర్పించుటకు నిర్ణయించారు. (వి. వి.)

కొత్తపల్లి యువజన సంఘం

కొత్తపల్లి, ఆగస్టు 31

శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం తాలూకా కొత్తపల్లి గ్రామ యువజన సంఘం సర్వసభ్య సమావేశం శ్రీ జాల్. వరద రాజులుగారి అధ్యక్షతను ఇటీవల కొత్తపల్లిలో జరిగింది.

శ్రీ టి. యస్. నీలకంఠంగారు అధ్యక్షులుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

గ్రామంలోని గ్రంథాలయాన్ని పునరుద్ధరించాలనీ, ప్రత్యేకంగా సంఘ ఆఫీసును తెరవాలనీ, సభ్యత్వాన్ని పెంచాలనీ నిర్ణయించారు.

నెల్లూరుకౌన్సిల్ నుండి ప్రతిపక్షం వాకౌట్

కొత్తపన్నులు వసూలుచేయరాదన్న పాతతీర్మానాన్ని అధికారపక్షం ధిక్కరించినందుకు

నెల్లూరు, సెప్టెంబరు 8-

మున్సిపాలిటీలలో ఐదేండ్లకొకసారి జరిగే పన్నుల రివిజనులో రివిజను అధికంగా హెచ్చించినపన్నులు అక్రమమనీ, హెచ్చించిన పన్నులు వసూలు చేయకూడదనీ 1961 మార్చి 30 న నెల్లూరు మునిసిపల్ కౌన్సిలు ఏకగ్రీవంగా తీర్మానించి వుండగా, ఆ తీర్మానానికి విరుద్ధంగా మునిసిపల్ కౌన్సిల్‌లోని అధికారపక్షానికిచెందినసభ్యులు ప్రవర్తించినందుకు నిరసనగా నిన్నసాయంత్రము మునిసిపల్ కౌన్సిల్ సమావేశం నుండి శ్రీ అనంతరామయ్యగారి నాయకత్వాన ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు. వారితోపాటు చర్చలు వింటూండిన జనసమూహం కూడా బయటికి వెళ్ళిపోయారు.

నిన్న సాయంకాలం శ్రీ సౌదాగర్ మహబూబ్‌ఖాన్‌గారి అధ్యక్షతను నెల్లూరు మునిసిపల్ కౌన్సిలుమీటింగు జరిగింది. ఐదు సంవత్సరాల రివిజనులో యిండ్లపన్నులు విపరీతంగా పెంచబడటం, అందుమీదట నెల్లూరు పన్ను చెల్లింపుదార్ల సంఘంవారు హైకోర్టులో రిట్‌పిటీషన్ దాఖలు చేయడం, హెచ్చించిన పన్నులు వసూలు చేయకూడదంటూ హైకోర్టు తాత్కాలిక స్టేఆర్డరు యివ్వడంతో ఏమిచెయ్యాలో నిర్ణయించుకొనుటకు యీ అత్యవసర సమావేశం జరిగింది. దీనికి యెంతోమంది ప్రేక్షకులుకూడా హాజరైనారు.

హైకోర్టునుండి స్టే ఆర్డరు తరువాత వెంటనే నెల్లూరులోని మునిసిపల్ వకీలుతో సంప్రదించి, అటు పిమ్మట హైదరాబాద్ పోయి ప్రభుత్వ వకీలుతో మాట్లాడి వచ్చినాననీ, వెంటనే కౌంటరు అఫిడవిట్ వేసి స్టే వుత్తర్వును రద్దు చేయించుకోవటానికి కృషి చేయాలని ప్రభుత్వవకీలు సలహా యిచ్చారనీ, యీ సలహాకు రు 100/-లు మునిసిపాలిటీ భరించాలనీ మునిసిపల్ కమిషనరు చెప్పారు.

అంతట వైస్‌ఛైర్మన్ శ్రీ లక్ష్మణ గుప్తాగారు లేచి రివిజను అధికారి నిజంగా చాలా అక్రమంగా ప్రవర్తించాడనీ, కొన్ని యిండ్లకు పన్నులు విపరీతంగా హెచ్చించి, మరికొన్ని ఇండ్లకు చాలా తక్కువ విధించాడనీ, కొన్ని ఇండ్లను అసలు తాకనేలేదనీ అన్నారు. కొన్నిచోట్ల ఎనిమిది రూపాయలున్న పన్ను రు. 32 లు వేశాడనీ, ఏ ప్రాతిపదికా లేకుండా యిలా పన్నులు హెచ్చించి మనకు చాలా ద్రోహం చేశాడని విమర్శించారు. అయితే మనకు డైరెక్ట్ కేస్ స్కీము కూడ వచ్చిందనీ, అయినా పన్నులు హెచ్చించాలని యెవ్వరూ చెప్పడంలేదు గనుక మన అందరికీ సమ్మతంగా వుండే విధంగా ఏకగ్రీవ తీర్మానం చేసి పంపితే మంచిదని అన్నారు. కాని ఏ విధంగా ఏకగ్రీవ తీర్మానం చేయమన్నదో మాత్రం చెప్పలేదు.

అంతట ప్రతిపక్షనాయకుడు శ్రీ వి. అనంతరామయ్యగారు లేచి యీ పన్నుల హెచ్చింపు అక్రమమనీ, ఏకగ్రీవ తీర్మానంచేసి పంపాలని వైస్‌ఛైర్మన్‌గారే చెప్పడం ముదావహమన్నారు. ఈ పన్నుల హెచ్చింపు ఘోరమని పట్టణం యావత్తు ఘోషించిందనీ, ఏప్రిల్ 4 వ తేదీన టవునులో యీ విషయమై హర్తాళ్ కూడ జరిగిందనీ జ్ఞాపకం చేశారు. కౌన్సిల్ మార్చి 30 న యీ పన్నుల హెచ్చింపు చాలా అన్యాయంగా జరిగింది గాబట్టి హెచ్చించిన పన్నులు వసూలు చేయకూడదనీ, పాత పన్నులే వసూలు చేయాలనీ, యీ హెచ్చించిన పన్నులు అమలులోనికి రాకుండా ప్రభుత్వం స్టే ఆర్డరు యివ్వాలనీ చేసిన ఏకగ్రీవ తీర్మానం నేటికీ అమలులో వున్నదన్నారు. కాబట్టి ప్రభుత్వం ఆ తీర్మానం మీద యింతవరకు యెట్టి అభిప్రాయము యివ్వలేదు గనుక ఆ తీర్మానానుసారమే యిప్పుడు కౌన్సిలు వ్యవహరించాలనీ, హైకోర్టులో పన్నుచెల్లింపుదార్ల సంఘం వేసిన రిట్ విషయంలో కౌన్సిల్ నియమించే ప్లీడరు మార్చి 30 వ తేదీ తీర్మానం మేరకు వ్యవహరించి ఆ హెచ్చించిన పన్నులు రద్దగునట్లు చూడాలనీ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు.

దీనిపై అధికార పక్షానికి చెందిన కౌన్సిలర్లు శ్రీయుతులు ఆర్. సి. చెంగయ్య, దొంతంశెట్టి కన్నయ్య, ప్రతిపక్షానికి చెందిన శ్రీయుతులు పి. రామకోటయ్య, వేలూరు సుబ్రహ్మణ్యం, ఆర్. శేషదానం, డా. పి. వి. రామచంద్రారెడ్డి గార్లు మాట్లాడారు. సమావేశం సాయంత్రం 4-30 నుండి 8-30 వరకు జరిగింది. కాని అధికార పక్షంవారు ఒక నిర్ణయానికి రాలేక ప్రతిష్టంభనలో పడిపోయ్యారు.

శ్రీ అనంతరామయ్యగారి తీర్మానంపై తియ్యటిమాటలు చెప్పి చివరకు అధికారపక్షంవారు దాన్ని వ్యతిరేకించారు. తీర్మానానికి అనుకూలంగా 9 ఓట్లూ, వ్యతిరేకంగా 12 ఓట్లూ వచ్చాయి. తీర్మానం వీగిపోయింది.

ఈ విధంగా ఏకగ్రీవమైన పాతతీర్మానానికి, ఆ రూపంగా నెల్లూరు పౌరులకు యిచ్చివుండిన హామీకి విరుద్ధంగా అధికార పక్షంవారు వ్యవహరించి ద్రోహం తలపెట్టినందుకు తీవ్రనిరసనను తెలియజేస్తూ ప్రతిపక్షసభ్యులందరు సభ నుండి వాకౌట్ చేశారు.

అంగోలా విప్లవకారులు బ్యాగాసా గ్రామంలో ప్రభుత్వంపై దాడి చేశారు.

మహారాష్ట్రలో వరదలు

గోండియాలో ముగ్గురిమరణం; భండారాజిల్లాలో 200గ్రామాలువరదపాలు; లక్షలకొలదిఆస్తినష్టం

నాగపూర్, సెప్టెంబరు 4

వైన్‌గంగా, కన్హాన్‌నదులు పొంగిన ఫలితంగా మహారాష్ట్రలోని భండార జిల్లాలో లక్షలకొలది ఆస్తి వరదలకు కొట్టుకొనిపోయింది. 200 గ్రామాలు వరదల పాలయ్యాయి. గోండియా పట్టణంలో ఇద్దరుస్త్రీలతోసహా ముగ్గురువ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు.

మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలోను, భండారజిల్లాలోను ఇంకా వర్షాలు పడుతుండడంవలన ఈ ప్రాంతాలంపైన్‌గంగానదిలో వరదమట్టం మరింత పెరిగింది నది దిగువభాగంలోఉన్న చాందాజిల్లాలో కొన్ని గ్రామాలలో వరదనీరు ప్రవేశించింది

నాగపూర్,కలకత్తా,రైలుమార్గంలో రాకపోకలు రేపటి మధ్యాహ్నానికి తిరిగి ప్రారంభంకాగలవని ఆశించబడుతున్నది. రైలుమార్గం మరమ్మత్తు పూర్తిఅయినతర్వాత కూడా కలకత్తా, బొంబాయి మెయిళ్ళను మాత్రమే నడపాలని ఉద్దేశిస్తున్నారు.

భండార పట్టణానికి బయటి ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. గోండియా దగ్గరవున్న షైరుభండా చెరువుకట్ట ఒక భాగం పూర్తిగా కొట్టుకుపోయింది. వచ్చే ఒకటి రెండురోజుల్లో రెండవ భాగాన్ని వున్నకట్ట మరమత్తు, పూర్తికాకపోతే అదికూడా పూర్తిగా కొట్టుకుపోయే ప్రమాదముంది ఈ చెరువుకట్ట తెగినందువలన జాదుతోలా గ్రామంలో 150 ఇళ్ళు కొట్టుకుపోయాయి

గోండియా పట్టణంలో 200 మంది నిరాశ్రయులయ్యారు ఆత్రిగ్రామంలో నూటికి 75 ఇళ్ళు నాశనమయ్యాయి. నాగపూర్‌నుండి జబల్పూరు, అల్హాబాదు,రాయిపూర్, కలకత్తాలకువెళ్ళే రోడ్డు మార్గాలు వరదనీటిలో మునిగిపోయాయి.

భండార జిల్లాలో వార్తా, రవాణా సౌకర్యాలు పూర్తిగా దెబ్బతిన్నందున జరిగిన నష్టాన్ని అంచనా వేయడం ఇప్పుడే సాధ్యంకాదని అంటున్నారు.

జబల్పూరు జిల్లాలో వరద నష్టాలు

గతవారం జబల్పూరుజిల్లాలో వచ్చిన వరదల ఫలితంగా కట్నీ, సిహారాపట్టణాలతోసహా 168 గ్రామాలకు నష్టం వాటిల్లిందని మధ్యప్రదేశ్ రివెన్యూ మంత్రి నేడు శాసనసభలో అన్నారు. నలుగురు వ్యక్తులు చనిపోయారని, మరి ఇద్దరు కనిపించడ లేదని చెప్పారు 234 పశువులు మరణించాయని, 2697 ఇళ్లకు నష్టం జరిగిందని తెలియజేశారు. 1926 తరువాత ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున వరదలు ఎన్నడూ రాలేదని అన్నారు.

శాసనసభ నేడు పునఃప్రారంభమైన సందర్భంలో ప్రతిపక్ష సభ్యులొకరు వరదలపై 5 వాయిదా తీర్మానాలను ప్రతిపాదించారు. మంత్రి ప్రకటన చదివిన అనంతరం స్పీకరు వాయిదా తీర్మానాలను త్రోసివేశారు. సోషలిస్టు పక్షంనాయకుడు తన వాయిదా తీర్మానంలో అధికారుల నిర్లక్ష్యంవలన వేలకొలది ఇళ్ళు నేలమట్ట మయ్యాయని, వందలకొలది ప్రజలు వరదలలోకొట్టుకు పోయారని తెలియజేశారు.

అమ్ముడు పోతూంది
మాయాలోకం
(తెలుగుసినిమా పక్షపత్రిక)
విడి ప్రతి 13 న. పైసలు
ఏజెంట్లు లేనిచోట్ల ఏజెంట్లు కావలెను
"మాయాలోకం" మద్రాసు 5

ఉబ్బసం వ్యాధిగ్రస్తులకు
ప్రసిద్ధిగాంచిన చిత్రకూట ఉబ్బస నివారిణి బూటి

ఉబ్బసం, జలుబు, దగ్గు, తుమ్ములు కష్టముగా గాలి పీల్చుట మరియు ఊపిరి నిలుపకుండుట మొదలగు వాటినుండి విముక్తి పొందుటకు వింటు పౌర్ణమిరోజున ది 24-9-61 కీర్‌తో సేవించండి
వెంటనే ఇంగ్లీషులో వ్రాయండి:
మేనేజరు.
శ్రీమహాత్మానాగబాబా ఆయుర్వేద ఆశ్రమ్
చిత్రకోట పోస్టు (యు పి)

సగంధరకంటె తక్కువకే
15 రోజుల వరకే
వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, స్విస్ నిర్మాణం. 10 సంవత్సరములకు గ్యారంటి
సైజు 10½"



జ్యూయెల్ క్రోమ్ రు. ~~30~~ 38.
15 జ్యూయెల్స్ క్రోమ్ రు. ~~90~~ 48.
17 జ్యూయెల్స్ క్రోమ్ రు. ~~100~~ 58.
21 జ్యూయెల్స్ క్రోమ్ రు ~~120~~ 68.
మెరుగుపరించిన ఏ వాచీకైనా రోల్డుగోల్డు చేను నిమిత్తం రు 5/- అదనం, తపాలా ఖర్చులు రు 3/-. ఏజెంట్లు కావలెను. కేటలాగ్ కొరకు వ్రాయండి
ASHOK WATCH HOUSE,
1/5 Banaji St, BOMBAY-1

టెండరు నోటీసు

తెనాలి తాలూకా మున్నంగి పంచాయితీయొక్క, ఆరు మెటలు రోడ్లు; వచ్చేసంవత్సరపు రోడ్లు పనులకుగాను రూ 3,955=00 లకు ఎస్టిమేట్లు తయారుచేయబడినవి. సదరు రోడ్ల పనులు చేయుటకుగాను యీ క్రింది సంతకము చేసినవారిచే గాని, వారిచే అనుమతింపబడిన వారిచే గాని ది. 11-9-61 సా॥ 3-0 గం వరకు పంచాయితీ ఆఫీసువద్ద సీలువేసిన టెండర్లు తీసికోబడును. ఎస్టిమేట్ల మొత్తములో 5% ధరావతు చెల్లించవలయును. అదేరోజు హాజరయినవారి సమక్షములో సా॥ 3-30 గం. లకు టెండర్లు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొన వచ్చును.

(సం) జి. వేదాంతరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పార్టీలకు ఎన్నికల చిహ్నాల కేటాయింపు

లోక్‌సభలో న్యాయశాఖా మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

గుర్తించబడినపార్టీలకు పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ ఎన్నికల చిహ్నాలను కేటాయించే విషయమై ఎన్నికల కమిషన్ త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదు.

ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ తెలియజేస్తూ ఇంతకుముందే అఖిల భారత పార్టీలుగా నిర్ణయించబడిన వాటి చిహ్నాలను మార్చే సమస్యను ఎన్నికల కమిషన్ ఆలోచించడం లేదన్నారు.

ఇటీవల జరిగిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశంలో కొన్ని సూచనలు వచ్చాయనీ, వాటినుగురించి పార్టీలకు చిహ్నాలను కేటాయించే విషయమై మాత్రమే ఆలోచించబడుతున్నదని శ్రీ సేన్ వివరించారు.

బలవంతంగా మతం మార్పులు

క్రైస్తవమిషనరీల చర్యలపై లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

తమమతంలోకి క్రైస్తవమిషనరీలు వారు గిరిజనులను బలవంతంగా మార్చడం నిరోధించబడుతుందనీ, అయితే సాంఘికకృషికి సంబంధించి వున్నంతవరకూ వాటి కార్యకలాపాలు పరిమితం చేయబడవనీ తాననుకొంటున్నానని నేడు లోక్‌సభలో హోంవ్యవహారాలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

మధ్యప్రదేశ్‌లో క్రైస్తవ మిషనరీల కార్యకలాపాలను గురించి వచ్చిన ప్రశ్నల సందర్భంలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జోక్యం కలిగించుకొని పైవిధంగా చెప్పారు.

ఏదో కొద్ది రకమైన లాభాలను ఆశించి గిరిజనులు తమ మతాన్ని మార్చుకో కుండా చూడవలసిన బాధ్యత సంఘ సంస్కర్తలపైనా, పార్లమెంటుసభ్యులపైనా హెచ్చుగా ఆధారపడి వుండగలదని ఆయన అన్నారు.

కేరళలో ఉక్కు-రీరోలింగు మిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

కేరళలో నెలకొల్పాలనుకొన్న ఉక్కు రీరోలింగ్ మిల్లు నిర్మాణం యింకా ప్రారంభం కాలేదని నేడు లోక్‌సభలో ఉక్కు, గనుల, ఇంధనాల శాఖా మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ శ్రీ నారాయణకుట్టి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈ మిల్లుకు కావలసిన యంత్రాల దిగుమతికి సంబంధించిన ప్రతిపాదనలను అందజేసిందనీ, కానీ అది ప్రభుత్వానికి అంగీకారం కాలేదని ఆయన తెలియజేశారు. అంగీకార యోగ్యమైన ఎగుమతి షరతులకోసం ప్రభుత్వం ఆలోచించుతున్నదన్నారు.

ధిక్కారణ

(1వ పేజీ 2వ కాలం తరువాయి)

రించి ప్రదర్శనలు జరిపారు. వీరినికూడా పోలీసులు అరెస్టు చేశారు.

అమృతసర్ సభ

మాస్టర్ తారాసింగ్, శ్రీ యోగిరాజ్ సూర్యదేవ్ తమ నిరాహార దీక్షలు విరమించవలసిందిగా నేడు అమృతసర్‌లో పట్టణ మున్సిపల్ ఛైర్మన్ శ్రీ దర్బారాసింగ్ అధ్యక్షతన జరిగిన సభలో విజ్ఞప్తి చేశారు.

సభలో చేసిన తీర్మానంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"పంజాబు అభివృద్ధి వివిధమతస్థులు సామరస్యంగావ్యవహరించటంపైనా, శాంతి పరిస్థితులు నెలకొని వుండడం పైనా ఆధారపడివుంది. పంజాబుకే కాక దేశానికి కంతటికీ మాస్టర్ తారాసింగ్ ప్రాణం విలువైనది. ఒడంబడిక ద్వారా సంప్రతింపులద్వారా పంజాబీ సుబా సమస్య పరిష్కారం కావడం సముచితం"

నిరాహారదీక్ష విరమించవలసిందిగా మాస్టర్ తారాసింగ్‌ను కోరేందుకై శ్రీ దర్బారాసింగ్ నాయకత్వాన ఒక రాయబార కమిటీ ఎన్నుకోబడింది.

శ్రీ కైరాన్, శ్రీ శాస్త్రి చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రితో పంజాబు ముఖ్య మంత్రి సర్దార్ ప్రతాప్‌సింగు కైరాన్ నేడు 70 నిముషాలు సంప్రతింపులు జరిపారు.

అకాలీనాయకుని నిరాహార దీక్షపై ఇటీవల వచ్చిన ప్రకటనల దృష్ట్యా పంజాబీసుబా సమస్యను శ్రీ కైరాన్ శ్రీ శాస్త్రితో చర్చించారు.

పంజాబు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి మామూలుగానే వున్నదని శ్రీ కైరాన్ కేంద్ర హోంమంత్రితో చెప్పారట.

చర్చల అనంతరం ఆయన్ను పత్రికా విలేకరులు కలుసుకోగా "అంతా బాగానే వుంది" అని అన్నారు.

నేడే సమస్యపై కేంద్రహోంమంత్రిని కలుసుకొన్నవారు డిప్యూటీ స్పీకరు సర్దార్ హుకుంసింగ్, పార్లమెంటు సభ్యులు అజిత్‌సింగ్ సర్‌హాడీగారలు.

సాయంత్రం 'జాతీయ సిక్కులు' హోం మంత్రిని కలుసుకొని ప్రస్తుత పంజాబీ రాష్ట్రాన్నే పంజాబీ సుబాగా ప్రకటించాలనికోరారు.

ప్రాంతీయ కమిటీల అధికారాలు పెంచాలని కొందరు సూచించారట.

గురుద్వారాల న్యాయ మూర్తుల కమిషన్ ఉత్తర్వు

స్వర్ణదేవాలయం ఆవరణ లోపల మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష కొనసాగించరాదని ఆగస్టు 9న తాత్కాలికంగా గురుద్వారాలన్యాయమూర్తుల కమిషన్ జారీచేసిన ఉత్తర్వును నేడు కమిషన్ ధృవపరచింది.

ఉత్తర్వును మాస్టర్ తారాసింగ్‌పై జారీచేయడానికి స్వర్ణదేవాలయం లోనికి వెళ్ళేందుకు అనుమతి లభించనందువల్ల ఆయన ఇంటిపై జారీచేయాలని కమిషన్ ఉత్తర్వు చేసింది.

తారాసింగ్ గట్టిగా మాటలాడలేని స్థితి

మాస్టర్ తారాసింగ్ చాలా నీరసించినందువల్ల గట్టిగా మాటలాడలేకపోతున్నారు. చెవులుకూడ సరిగా వినపడడంలేదు. మోకాళ్ళవరకు చలువ కమ్మినందువల్ల ఆయన కాళ్ళకు రగ్గులు కప్పారు.

మాస్టర్ తారాసింగ్ నిరాహార దీక్ష ప్రారంభించి నేటికి 21 రోజులయింది. ఆయన నేడు 2 గంటలే నిద్రపోయారు. పరిస్థితి ఆందోళన కలిగిస్తున్నదని వైద్యులు ప్రకటించారు.

యోగిరాజ్ సూర్యదేవ్ స్థితి

పంజాబీసుబా కోర్కెకు వ్యతిరేకంగా నిరాహారదీక్ష ప్రారంభించిన యోగిరాజ్ సూర్యదేవ్ పరిస్థితి కూడా చాలా ఆశాజనకంగానే వుంది.

ఇన్‌కంటాక్సు బిల్లుకు రాజ్యసభ సవరణలు

బిల్లును మళ్ళీ లోక్‌సభ చర్చించవలసిన పరిస్థితి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

లోక్‌సభ ఆమోదించిన ఇన్‌కంటాక్సు బిల్లులో కూడా మార్పులు చేయవలసిందిగా సిఫారసుచేస్తూ రాజ్యసభ నేడా బిల్లును తిరిగి లోక్‌సభకు పంపించింది.

రాజ్యసభ సూచించిన మార్పులివి:

"దేవాలయాల, మసీదుల, గురుద్వారాల, చర్చిల, పురాతత్వ శాస్త్ర దృష్ట్యా ప్రధానమైన కట్టడాల, కళాప్రాధాన్యంకల నిర్మాణాల పునరుద్ధరణకై ఇచ్చే విరాళాలను ఈ పన్నుల నుండి మినహాయించాలి" ఈ సవరణ శ్రీ సంతానం (కాం) ప్రతిపాదించారు.

2. చట్టం అమలుకు వచ్చిన తరువాత ఏర్పడే ధర్మకర్తృత్వ సంస్థ ఆదాయంపైనకూడా పన్ను విధించబడదనే అర్థం స్పష్టంకావడానికై మరొక సవరణను బిల్లులో పొందుపరచాలని రాజ్యసభ అభిప్రాయపడింది.

3. చార్టర్డ్ అకౌంటెంట్లు, న్యాయవాదవృత్తిలో వున్నవారు మాత్రమే ఇన్‌కంటాక్స్ ప్రాక్టీషనర్లుగా వుండడానికి అర్హులని బిల్లులోవుంది. కేంద్ర రెవిన్యూబోర్డు గుర్తించిన అకౌంటెన్సీ టెస్ట్ ప్యాసయినవారు. లేక కేంద్ర రెవిన్యూబోర్డు ఇందుకై నిర్ణయించే విద్యార్హత ఉన్నవారు ఇన్‌కంటాక్స్ ప్రాక్టీషనర్లుగా వుండవచ్చునని రాజ్యసభ సూచించింది. ఈ సవరణ డా. కుంజ్రూ ప్రతిపాదించారు.

బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం చెప్తూ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ఇలా అన్నారు:

"ధర్మాదాయ సంస్థలు, లాభాలార్జించడానికి ఏమిచేసినా, వాటి కార్యకలాపాలెట్లున్నా, వాటి ఆదాయాన్ని దానధర్మాలకు మాత్రమే వినియోగిస్తున్నప్పుడు ఆ ఆదాయంపై పన్ను విధించబోము. అయితే ఈ సంస్థలు పత్రికలను నడపటం ధర్మకార్యంగాపరిగణించడానికి వీలులేదు."

ఆరు రాష్ట్రాల రుణపత్రాలు మొదటిరోజే అమ్మకం పూర్తి

ఆంధ్ర ప్రదేశ్ రుణ పత్రాల అమ్మకం సెప్టెంబరు 9 వరకుసాగుతుందని ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 5

కోరినదానికన్న ఎక్కువడబ్బు జమ వచ్చినందువల్ల అయిదు రాష్ట్రాలు జారీచేసిన ఋణపత్రాల అమ్మకం నిన్న ప్రారంభమయిన నిన్నే పూర్తి అయింది. ఈ ఋణపత్రాల మొత్తం 31 కోట్లు. ఈ రాష్ట్రాలు ఒరిస్సా, మహారాష్ట్ర,బీహారు, పశ్చిమబెంగాలు, ఉత్తరప్రదేశ్‌లు.

రెండవరోజు గుజరాత్ రుణప్రతాల అమ్మకం పూర్తి అయింది.

మొత్తం 13 రాష్ట్రాలు వేరు వేరు మొత్తంకు రుణపత్రాలు జారీచేసిన విషయం పాఠకులకు విదితమే

ఆంధ్రప్రదేశ్ పది కోట్ల రూపాయలకు జారీచేసిన రుణపత్రాల అమ్మకం నిర్ణీతకాలం అంటే సెప్టెంబరు 9వ తేదీవరకు సాగుతుంది.

ఇలాగే క్రింది రాష్ట్రాల రుణ పత్రాలు కూడ, మొత్తం భర్తీ కానందువల్ల సెప్టెంబరు 9 వరకు అమ్ముతూ వుంటారు. కేరళ(4 కోట్లు) మధ్యప్రదేశ్ (5 కోట్లు) మద్రాసు (పదికోట్లు) రాజస్థాన్ (4 కోట్లు), పంజాబు (4 కోట్లు), మైసూరు (7 కోట్లు).

హైజంపులో కొత్తరికార్డు

సోవియట్ ఛాంపియన్ వాలరీబ్రూమెల్ విజయం

సోఫియా, సెప్టెంబరు 2

సోవియట్ ఛాంపియన్ వాలెరీ బ్రూమెల్ బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన ప్రపంచ విద్యార్థి క్రీడల్లో 7 అడుగుల 4¾ అంగుళాలు హైజంపుదూకి కొత్తరికార్డు స్థాపించారు.

ఈ సంవత్సరం జూలై 16వ తేదీన మాస్కోలో జరిగిన సోవియట్-అమెరికా పోటీలోని ప్రపంచ రికార్డు కన్నా ఇది ఒక సెంటిమీటరు హెచ్చు.

రాంచీలోని భారీ యంత్రాల ఫ్యాక్టరీ

1963 నుండి ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

రాంచీలోని భారీయంత్ర పరికరాల ఫ్యాక్టరీ 1963 నుండి చిన్న చిన్న యంత్రాలను తయారుచేయడం ప్రారంభిస్తుందని నేడు లోక్‌సభలోపరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయిషా తెలియజేశారు.

శ్రీయుతులు కె. టి. కె. తంగమణి, రామనాథ్ చెట్టియార్‌ల ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈవిషయాన్ని తెలియజేశారు.

మెరైన్ డీసిల్ ఇంజన్లు

మెరైన్ డీసిల్‌ఇంజన్లు తయారు చేసే ఫ్యాక్టరీ స్థాపనను తృతీయ ప్రణాళికలో చేర్చామని శ్రీ మనూభాయిషా మరో ప్రశ్నకు సమాధానంగా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీని స్థాపించడంలో జర్మన్, డేనిష్ కంపెనీలు శ్రద్ధాసక్తిని చూపెట్టాయనీ, అవి తమ షరతులను తెలియజేశాయనికూడా ఆయన చెప్పారు. వాటిని గురించి ప్రస్తుతం పరిశీలించుతున్నామనీ, మూడు నెలల్లోనే ఒక నిర్ణయం తీసుకోబడుతుందనీ తెలిపారు.

నర్సారావుపేట రామకృష్ణ ఓరియంటల్ మిడిల్ స్కూల్ ప్రారంభోత్సవం ఆగస్టు 23వ తేదీన జరిగింది.

పంజాబీసుబా సమస్య;

విదేశీ మధ్యవర్తికో ఐరాసకో నివేదించాలనే సూచన

పూర్తిగా అర్థరహితము కమ్యూనిస్టు పార్టీ నాయకుడు డా. అహమ్మద్ ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

పంజాబీసుబా సమస్యను ఒక విదేశీ మధ్యవర్తికో, లేక ఐరాసకో పంపించాలని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ చేసిన సూచనను కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు డాక్టర్ జడ్. ఎ. అహమ్మద్ నేడు ఖండించారు.

మాస్టర్ తారాసింగ్ సూచనపై వ్యాఖ్యానించవలసిందిగా విలేకరులు కోరగా డా. అహమ్మద్ ఇలా అన్నారు:

"మాస్టర్ తారాసింగ్ యిటీవలచేస్తున్న ప్రకటనలవల్ల పంజాబీ సుబా అంటే సిక్కు మతస్థుల రాజ్యమని ఆయన భావిస్తున్నట్లూ, భాషా ప్రాతిపదిక రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరగాలనే ప్రజాతంత్ర సూత్రానికీ, ఆయన భావానికీ ఏమీ సామ్యంలేదనీ స్పష్టమవుతున్నది.

అకాలీ నాయకుడు పూర్తి మత దృష్టితో ఈ సమస్యను చూస్తున్నారు. ఇది విచ్ఛిన్నకరమైనది. పంజాబీ భాష మాట్లాడేవారి ఐక్యతను ఇది పూర్తిగా నిర్మూలిస్తుంది.

ఐరాసకో, ఒక విదేశ మధ్యవర్తికో ఈ సమస్యను పంపించాలనే ఆయన ప్రతిపాదనఅర్థరహితమైనది. పూర్తిగా అంతరంగికమైన విషయంలో విదేశీయుల జోక్యంకోసం ఆయన ప్రాకులాడుతున్నారు"

"సర్ ఈవన్ జెంకిన్స్ మధ్యవర్తిగా వుండవచ్చునని శ్రీ తారాసింగ్ అనటం అత్యంత ఆశ్చర్యకరమయిన విషయం. జెంకిన్స్ గవర్నరుగా వున్నప్పుడే పంజాబు విభజన సందర్భంలో రాష్ట్రమంతటా ద్వేషాగ్నులు రగుల్కొని అమాయకులయిన హిందువులూ, సిక్కులూ, ముస్లిములూ లక్షలాదిగా హత్య చేయబడ్డారు. తాము భారతదేశం వదలి వెళ్ళేటందు సిక్కులకు ఏమీ చేయలేకపోయామని బ్రిటిషువారు చింతచెందినట్లు మాస్టర్ తారాసింగ్ చెప్పడం ఆశ్చర్యకరంగా వుంది. వివిధ మతస్థులను ఒకరిపై ఒకరిని పురికొల్పే పాత ముస్లింలీగ్ మనస్తత్వాన్నే వ్యక్తంచేస్తుంది. ఇది జాతీయ జీవనవిధానానికేవ్యతిరేకమైనధోరణి."

ఈ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ వైఖరిని వివరిస్తూ డా. అహమ్మద్ ఇలా అన్నారు:

"భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరగాలనేది ప్రజాతంత్ర ఐక్యతకు తోడ్పడే సూచన. ఈ సూత్రాన్ని అమలు జరపాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది. ఒకే భాష మాట్లాడే ప్రజల సద్భావ సమైక్యతల ప్రాతిపదికపై ఆలోచిస్తున్న కమ్యూనిస్టు పార్టీ మతతత్వ విచ్ఛిన్నకరశక్తులప్రాబల్యానికి దారితీసే రాష్ట్రాల పునర్విభజనను ఎన్నటికీ అంగీకరించదు."

మైసూరు రాష్ట్రంలో కార్మికనాయకుల నిరాహారదీక్ష

ప్రభుత్వం కోర్కెలను ఆమోదించని కారణంగా

బెంగుళూరు, ఆగస్టు 4

కర్ణాటక ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ యం. యస్. కృష్ణన్, జిల్లా ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ యం. యస్. రామారావు నేటిసాయంత్రం శాసనసభభవనానికి ఒక ఫర్లాంగు దూరంలో నిరాహారదీక్షను ప్రారంభించారు. ఆగస్టు 24న కర్ణాటక ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రతినిధివర్గం ముఖ్యమంత్రికి, కార్మిక మంత్రికి అందజేసిన కోర్కెలపత్రంపై ప్రభుత్వం చర్యలను తీసుకోనందుకు నిరసనగా వారా నిరశనదీక్షకు ఉపక్రమించారు.

ప్రభుత్వం కోర్కెలపత్రంపై చర్యలను తీసుకోనిపక్షంలో రాష్ట్రంలోని వివిధభాగాలలో కార్మిక నాయకులు నిరాహారదీక్ష ప్రారంభించగలరని ప్రతినిధివర్గం ముందే ప్రభుత్వాన్ని హెచ్చరించింది. కాని ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది.

కొల్లెగాల్‌లో మైసూరుజిల్లా సిల్కు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ యస్. సోమసుందరంశర్మ, మైసూరు నగరంలో మున్సిపలు కౌన్సిలరు శ్రీ ఎం. చిక్కతిమ్మయ్య, కార్మిక నాయకులు శ్రీ కె. తిమ్మగౌడ, శ్రీ సి. కుంజుమోహన్ ఉపవాసదీక్ష ప్రారంభించారు.

కార్మికుల ప్రధానమైన కోర్కెలివి. ట్రిబ్యునళ్ళముందు పెండింగులో వున్న అన్ని వివాదాలను సంప్రతింపులద్వారా పరిష్కరించాలి. అనేక పారిశ్రామిక సంస్థలలో అత్యధికసంఖ్యాక కార్మికులు కర్ణాటక ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు అనుబంధించబడిన యూనియన్లలో చేరివున్నారు. అట్టి యూనియన్లను మేనేజిమెంట్లు వెంటనే గుర్తించాలి.

మాస్కోలోని ఫ్రెంచి ప్రదర్శనశాలలో ప్రధాని కృశ్చేవ్

మాస్కో, సెప్టెంబరు 4

ఇక్కడ ప్రారంభమైన ఫ్రెంచి ప్రదర్శనశాలలో నేడు సోవియట్ ప్రధాని కృశ్చేవ్ చాలా ఉల్లాసంగా నలువైపులా తిరిగిచూచి, ఫ్రెంచిప్రజల పట్ల, అధ్యక్షుడు డీగోల్ పట్ల స్నేహసూచకంగా టోస్టు పుచ్చుకొన్నారు. ఆ తర్వాత మాట్లాడుతూ "రాజకీయ పరిస్థితి చాలా ఉద్రిక్తంగా వుంది" అన్నారు.

కాని తిరిగిఅంతలోనే "వాణిజ్యంలో ఇచ్చిపుచ్చుకోవడాలు దీనికేమీ ప్రతిబింబవు; ఇది చాలా శుభసూచన" అని చెప్పారు.

ఫ్రెంచి ప్రజలతో స్నేహాన్ని ప్రకటిస్తూ పుచ్చుకొన్న టోస్టు సందర్భంలో మాట్లాడుతూ ఇలా అన్నారు: "మనం హిట్లరుకు వ్యతిరేకంగా కలిసి పోరాడాం, ఇప్పుడు యుద్ధాన్ని ఆపడానికి మన కృషిని సమన్వయపరచుకోవాలి."

ఇతర సోవియట్‌అగ్రనాయకులతో కలిసి ప్రదర్శనశాల అంతటా కలియచూచినతర్వాత ప్రత్యేకంగా నిర్మించిన ఆవరణలో ఫ్రెంచి షాంపేన్ సేవించారు.

ఫ్రెంచిరాయబారి మారిస్ డిజీన్, తదితర ఫ్రెంచి అధికారులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారుగాని అంతర్జాతీయ పరిస్థితిపై ఇంకేమీవ్యాఖ్యానించలేదు.

ఒక ఇటాలియన్ విలేకరితో మాట్లాడుతూ, ఇటలీ ప్రధాని ఆమింటోరే ఫాన్‌ఫానీనుండి తన కింకా సమాధానమేమీ రాలేదన్నారు.

"అది యీరోజే వచ్చివుండవచ్చు. కాని నేను నా కార్యాలయానికి వెళ్ళేవరకు వేచి వుండాలి" అనికూడా చెప్పారు.

(సోవియట్ ప్రధానినుండి ఫాన్‌ఫానీకి శనివారంనాడు ఒక లేఖ వచ్చిందని రోం నగరంలో అధికార వర్గాల వారు చెప్పారు.)

వచ్చే కొలదిరోజులలో తాను ప్రధాని నెహ్రూతో గడపనున్నాననీ, ఆ తర్వాత ఒక కొత్త జలవిద్యుత్ కర్మాగారానికి ప్రారంభోత్సవం జరపడానికి స్టాలిన్‌గ్రాడ్ వెళతాననీ ప్రధాని కృశ్చేవ్ చెప్పారు.

ఫ్రెంచి చిత్రకళకుకూడా టోస్టు పుచ్చుకొన్నారు. కానితానుపుచ్చుకునే టోస్టు యీ ప్రదర్శనశాలలో ప్రదర్శితమైన కళలకావనీ, ఫ్రెంచి ప్రజలు అర్థంచేసుకొనే కళకేనని వివరించారు.

ప్రదర్శనశాల ప్రాంగణంలో అడుగిడినప్పుడు ప్రధాని కృశ్చేవ్ అక్కడ లిఖించిన "స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం" అనే ఫ్రెంచి విప్లవ నినాదాన్ని చూపించారు. "మీరు దీన్ని మరచిపోయారు. కాని మేము దానినే తీసుకున్నాం; అదే ఇప్పుడు మా పతాక" అని ప్రధాని కృశ్చేవ్ వ్యాఖ్యానించారు.

రెండేండ్లనాడు యీ చోటులోనే ఏర్పాటుచేసిన అమెరికా ప్రదర్శనశాలను కించపరచే ఉద్దేశం తనకు లేదుగాని వారుమాత్రం సరైనపని చేయలేదన్నారు.

"అమెరికా ప్రదర్శనశాలకంటే ఫ్రెంచిప్రదర్శనశాలే బాగుంది. బ్రిటిష్ వారిదీ బాగుంది, జపాను వారిదీ బాగుంది; ఫ్రెంచివారిదీ బాగుంది."

శిఖరాగ్ర సమావేశ నిర్ణయం

(1వ పేజీ 6వ కాలం తరువాయి)

తుంది.

నిశే జనాంతికసమావేశంలో నాలుగు గంటలసేపు చర్చజరిగినా, తుదిప్రకటన విషయమై అంగీకారంకుదరలేదన్నారు.

"మైత్రీవృక్షం"

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 4

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం జ్ఞాపక చిహ్నంగా భారత ప్రధాని నెహ్రూ ఈవేళ బెల్‌గ్రేడ్‌లో "మైత్రీవృక్షం" మొక్కను నాటారు. బెల్‌గ్రేడ్‌లో కొత్తగా నిర్మించిన 30 యకరాల "ప్రపంచజాతుల పార్కు"లో ఈ మొక్కను నాటారు.

ఆతరువాత "జ్ఞాపకాల పుస్తకం"లో "ప్రపంచ ప్రజలమధ్య స్నేహానికి చిహ్నంగా చెట్టుని ఎంచుకోవడం నాకు చాల సంతోషకరం" అని శ్రీ నెహ్రూ రాశారు.

వివిధ ప్రతినిధుల మధ్య ఇష్టాగోష్ఠులు

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 4

కాంగో ప్రతినిధులుగా వచ్చిన ప్రధాని అదౌలా, ఉపప్రధాని గిజెంగా, విదేశాంగ మంత్రి జస్టిన్ బొంబోకోలతో యుగోస్లావియా అధ్యక్షుడు టిటో నేడు సంభాషణలు జరిపారు.

ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గీబా, ఐక్య అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ నాజర్ ఈవేళ కూడా సంభాషణలుజరిపారు. వీరిద్దరూ ప్రత్యేకంగా సంభాషణలు జరపడం ఇది రెండవరోజు.

మొరాకోరాజు హాసన్ కూడా నేడు నాజర్‌ని కలుసుకొని మాట్లాడారు.

సుకర్నో, మాలి అధ్యక్షుడు మోదిబో కైటాతోనూ, టిటో సూడాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ అబ్బౌద్‌తోనూ సంభాషణలు జరిపారు.

వచ్చేనెలలో పరాంబికులం ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం

కోయంబత్తూరు, సెప్టెంబరు 4

రు. 35 కోట్ల ఖర్చుగల పరాంబికులం - అలియార్ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు ప్రధాని నెహ్రూ అక్టోబరు 7న ప్రారంభోత్సవం చేస్తారు.

కావలి తాలూకాలో పశువుల వ్యాధులు; 25 పశువుల మృతి

జక్కేపల్లి గూడూరు, సెప్టెంబరు 4

నెల్లూరుజిల్లా కావలి తాలూకాలో వ్యాధులవల్ల పశు మరణాలు సంభవిస్తున్నాయి.

ఈక్రింది విధంగా ఆయా గ్రామాల్లో పశువులు మరణించాయి.

అరుంధతీయపాలెంలో 5 గేదెలు, కమ్మపాలెంలో (మొదవాళ్ళవల్ల) 7 గేదెలు, అనంతభొట్లవారి ఖండ్రికలో (మొదవాళ్ళు) 7 గేదెలు, చింతల గిరివారి ఖండ్రికలో 4 గేదెలు, సోమేశ్వరపురంలో ఒక కోడెదూడ, ఒక దున్నపోతు చనిపోయినవి.

రైతులు భయపడుతున్నారు. వెంటనే ఈ వ్యాధులకు తగిన చికిత్స ప్రారంభం కాకపోయినా చుట్టుపట్లకు విస్తరించే ప్రమాదముంది (వి.వి.)

కాంగ్రెసు పార్టీకి జీపులు సరఫరా

రక్షణ ఉపమంత్రిచే ఆరోపణ లనిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

ఒరిస్సాలోయిటీవల జరిగిన ఎన్నికల సందర్భంలో రక్షణశాఖ కాంగ్రెసు పార్టీకి జీపులను అమ్మినదన్న ఆరోపణ ఏమాత్రం నిజం కాదని నేడు లోక్‌సభలో రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య తెలియజేశారు.

ఏ ప్రయివేటు కంపెనీ నుండీ రక్షణ మంత్రిత్వశాఖ సరాసరి జీపులను కొనలేదని ఆయనన్నారు.

"వివిధ భారతి" కార్యక్రమాలకు ప్రత్యేకట్రాన్స్మిటర్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

"వివిధ భారతి" కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రసారం చేసేందుకుగాను అత్యధిక శక్తిగల మీడియం వేవ్ రేడియో ప్రసారక యంత్రాన్ని నెలకొల్పేందుకు ఆగ్రా సమీపంలో ఒక స్థలం ఎన్నిక చేయబడిందని నేడు బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి డాక్టరు బి. వి. కేస్కర్ రాజ్యసభలో శ్రీ యమ్. పి. భార్గవ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఆగ్రా వద్ద ట్రాన్స్మిటర్‌ను నెలకొల్పాలన్న విషయం సాంకేతిక కారణాలతో నిర్ణయించబడిందన్నారు. అంతకుముందు ఆ ట్రాన్స్మిటర్‌ను ఢిల్లీలోనే నెలకొల్పాలని భావించబడిందన్నారు.

తాంబూలములకు
యాలక్కాయ, లవంగము యిప్పుడు. అక్కరలేదు.
రూచి

సుగంధద్రవ్య సముదాయము. వక్క కర్పూరం. కుంకుమపువ్వు చేర్చబడినది. అన్ని కిళ్లీకొట్లలో వాడబడుచున్నది. కిరాణ కొట్లలోదొరకును.
1/4 పౌ. రు. 3-25. పోస్టేజి అదనం.
నానా కాస్మటిక్స్, విజయవాడ-2.

'అల్లూరి సీతారామరాజు చరిత్ర'
ఆంధ్ర వీరుని అద్భుత జీవితము — సచిత్రము
శ్రీ యర్రమిల్లి నరసింహరావుగారు వ్రాసినది
వెల రు. 2-75 న. పై.
పోస్టేజి రు. 0-91 న. పై.
ప్రతులకు:
సమాచార పౌరసంబంధములశాఖ, హైద్రాబాదు

కళ్ళు తిరిగే కొండ శిఖరాలమీద ఒళ్ళుతెలియని ఉద్రేకాలు, భయంకరమైన కత్తి యుద్ధాలు, అపూర్వమైన సాహస కృత్యాలు, కమ్మని పాటలు, కమనీయమైన దృశ్యాలు.
అన్ని హంగులతో
విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది
తప్పక చూడండి!
విశ్వశాంతి వారి
విప్లవస్త్రీ

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి, విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర అచ్చు ప్రెస్సు, విజయవాడ.2